RNI No. APTEL/2008/23088




# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TV

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :137 బుధవారం , సెప్టెంబర్ 03, 2025, పేజీలు -20 వెల :5/-

## సిబిఐ విచారణపై బిజెపి ఏంచేస్తుందో చూద్దాం

విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ

రాస్తాం మీడియాతో చిట్‌చాట్‌లో

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



( తెలంగాణ పత్రిక ప్రతినిధి) : కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై సిబిఐ విచారణ జరిపించాల్సిందిగా కేంద్ర హెూంమంత్రిత్వ శాఖకు లేఖ రాయనున్నట్లు సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఉప రాష్ట్రపతి పదవికి 'ఇండి' అభ్యర్థిగా పోటీ చేస్తున్న జస్టిస్ సు దర్శన్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం త న మంత్రివర్గ సహచరులకు, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు పరిచయం చేశారు. సమావేశానంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేఖరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. సి బిఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాశారా? అని ప్రశ్నించగా, రాత్రి రెండింటి వరకూ అసెంబ్లీలో ఉన్నామని, సిబిఐకి లేఖ రాయడానికి సమయం ఎక్కడిదని ఆయన ఎదురు ప్రశ్నించారు. అయినా అది తమ అధికారులు చూసుకుంటారని అన్నారు. సిబిఐ విచారణ జ రిపేందుకు రాష్ట్రానికి రాకుండా గత బిఆర్ఎస్ ప్రభు త్వం నిషేధం విధించింది కదా?,దానిని ఎత్తివేస్తారా? అని ప్రశ్నించగా, నిషేధం అంటూ ఏమీ ఉండదన్నారు. - మిగతా2లో

## ఉత్తరాదిలో వర్ష బీభత్సం వివరాలు 2లో

## ఢిల్లీని ముంచెత్తిన యమునా వరదలు

## కవితది వారి కుటుంబ సమస్య

### కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదు

- ఆస్తుల పంపకంలో వచ్చిన తగాదాలు
- ఆమె సస్పెన్షన్‌పై మేం స్పించబోం
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరుల విమర్శలు

( తెలంగాణ పత్రిక ప్రతినిధి) : భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయని గతంలోనే తాను చెప్పినట్లు- గుర్తు చేశారు. ఆ తగాదాలే సస్పెన్షన్‌కు దారి తీసి ఉండొచ్చన్నారు. కొందరు కవిత వెనుక ఉన్నామన్నారు. మరికొందరు హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నామని చెబుతున్నారు. కానీ, మేం ప్రజల వెంట ఉన్నాం. మిగతా ఎవరి వెనకాల లేము. మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. ప్రజలు మా వెంట ఉన్నారు. ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. వినీతిపరులందరినీ దూరం పెడతాం. → 2లో



## బిసి బిల్లుకు అడుగడుగునా బిజెపి అడ్డంకులు

- రాహుల్ ప్రధాని కావాలన్నది వైఎస్ కోరిక
- వైఎస్ వర్ధంతి సందర్భంగా పిసిపి నివాళి

( తెలంగాణ పత్రిక ప్రతినిధి) : గవర్నర్‌ను కలిసేందుకు బిఆర్ఎస్ నేతలు వచ్చారు కానీ.. బిజెపి ముఖం చాటేసిందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై సోమవారం గవర్నర్ వద్దకు అఖిలపక్షం వెళ్లిందని అన్నారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ లో మహేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బిసి ఓట్లతో గెలిచిన నాయకులు ఎందుకు స్పందించట్లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 3 చట్టాలు తెచ్చినా బిజెపి అడ్డుపడుతోందని మండిపడ్డారు. బిసి నాయకులమని, బిసి బిడ్డలం అని చెప్పుకునే అర్హత ఎక్కడిదని నిలదీశారు.మాజీ సిఎం కెసిఆర్ కుటుంబం రాష్ట్ర ప్రజల సొత్తు దోచుకుంటుందని, ప్రజా క్షేత్రంలో బిఆర్ఎస్ కు శిక్షపడిందని విమర్శలు గుప్పించారు. - మిగతా2లో

## బిఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం

**పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్**

**హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్**

**అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన**

( తెలంగాణ పత్రిక ప్రతినిధి) :బిఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్నారు. - మిగతా2లో

## పార్టీకి ,ఎమ్మెల్సీ పదవికి రాజీనామా ?

- అనుచరులతో చర్చిస్తున్న కవిత
- నేడు మీడియా ముందుకు వచ్చే అవకాశం



( తెలంగాణ పత్రిక ప్రతినిధి) : బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవితను సస్పెంచ్ చేయడంతో ఆమె ఎమ్మెల్సీ పదవితో పాటు, పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసే యోచనలో మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని భావిస్తున్నట్లు- సమాచారం అందుతోంది. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని భావిస్తున్నారని అనుయాయులు అంటున్నారు. త్వరలో కవిత కొత్త పార్టీని ప్రకటిస్తారని కూడా ఆమె అనుచరులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మీడియా ముందుకు వస్తారని.. మీడియా ముఖంగానే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని ఆమె అనుచరులు చెబుతున్నారు. - మిగతా2లో

## కాళేశ్వరం కూలింది బిఆర్ఎస్ కుప్పకూలింది



బిజెపి ఎంపి లక్ష్మణ్

మూడు పిల్లర్లు కూలితే..ఇప్పుడు పార్టీ మూడు ముక్కలు

సిబిఐకి ఆధారాలు ఇచ్చి రేవంత్ నిజాయితీ చాటాలి

కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం అనకొండలు బయటపడ్డాయి 2

( తెలంగాణ పత్రిక ప్రతినిధి) : మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఅరెస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా ని చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు చేయాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పు కొచ్చారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేశారో..తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు సీబీఐకి ఆ ఆధారాలు ఇచ్చి విచారణకు సహకరించాలని ఎంపీ లక్ష్మణ్ సూచించారు.

## కాళేశ్వరం నివేదికపై సిబిఐ విచారణకు హైకోర్టు బ్రేక్

-తెలంగాణ ప్రభుత్వం సిఫారసు-




## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

**- కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు**

**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది.**



## బీజేపీ, బీఆర్ఎస్ తోడు దొంగల పార్టీలు

**మంత్రి వివేక ఘాటు విమర్శలు**

( తెలంగాణ పత్రిక ప్రతినిధి) : బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు తోడు దొంగలు అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. రైతులకు సరిపడ యూరియా అందించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ - మిగతా2లో

## జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు అత్యావశ్యకం

( తెలంగాణ పత్రిక ప్రతినిధి) : ఈ ఉపరాష్ట్రపతి ఎన్నికలు.. దేశ ప్రయాణం ఏ దిశలో సాగాలో నిర్దేశించే ఎన్నికలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. రాజ్యాంగ నిపుణుడైన సుదర్శన్ రెడ్డి గెలుపు అవసరమన్నారు. కొందరి ఆధిపత్యం అడ్డుకోవాలంటే ఆయన గెలవాలని కోదండ అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కోదండరామ్ మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరరక్షణ దేశ ప్రయోజనాలను జస్టిస్ సుదర్శన్ రెడ్డి కాపాడతారు.ఆయనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నట్లు కోదండరామ్ అన్నారు. ఆధిపత్యం, అధికారం కోసం మాత్రమే ఆలోచిస్తున్న కొందరికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. → 2లో






## మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌ల భేటీ

వీడియో షారే చేసిన కాలిఫోర్నియా గవర్నర్




## ఆఫ్ఘనిస్తాన్‌లో మరో భరీ భూకంపం

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## సిబిఐ విచారణపై బిజెపి ఏంచేస్తుందో చూద్దాం

-మొదటిపేజీ తరువాయి

అంశాల వారీగా లేఖ రాస్తే అందుకు కేంద్రం సమ్మతిస్తుందన్నారు. బిజెపిని ఫిక్స్ చేయడానికే సిబిఐ విచార ణ నిర్ణయం తీసుకున్నారా? అని ప్రశ్నించగా, అ దే లా? అని ఆయన ఎదురు ప్రశ్నించారు. సకాలంలో సి బిఐ విచారణ చేపట్టి చర్యలకు ఉపక్రమించకపోతే, బి జెపి, బిఆర్ఎస్ కలిసే ఉన్నాయన్న సంకేతాలు పంపేందుకేనా?, బాల్‌ను వాళ్ళ కోర్టులోకి నెట్టేసారా? అని ప్ర శ్నించినా, ఆయన 'వాళ్ళు' ఎవరూ? అంటూ సమాధానం చెప్పకుండా దాట వేశారు. సిబిఐ విచారణ పూ ర్తి చేసేందుకు ఎంత గడువు కోరుతారని ప్రశ్నించగా, గడువు గురించి తాము ఎలా చెప్పగలమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికపై ఆదివారం అసెంబ్లీలో రాత్రి బాగా పొద్దుపోయేంత వరకూ చర్చ జరగడం, సిబిఐ విచారణకు అప్పగించాలని నిర్ణయించిన సం గతి తెలిసిందే. దీనిపై నేడో, రేపో గెజిట్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు సమాచారం.

## జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు అత్యావశ్యకం

-మొదటిపేజీ తరువాయి:

ప్రజాస్వామ్య వ్యవస్థలను రక్షించడం కోసం పార్టీలకు అతీతకంగా ముందుకొచ్చి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. న్యాయ కోవిదులు, యూనివర్సిటీల మాజీ వీసీలు, రాజ్యాంగబద్ధ సంస్థల మాజీ ఛైర్మన్‌లు, సీనియర్ జర్నలిస్టులు, రచయితలు, సామాజిక కార్యకర్తలు, సినీ ప్రముఖులు, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తులు సుదర్శన్ రెడ్డికి మద్దతుగా సంతకాల చేశారని చెప్పారు. అర్బన్ నక్సలైట్ అంశంపై కోదండరామ్ మాట్లాడుతూ.. అర్బన్ నక్సలైట్ అంటే అర్థం ఏంటో నాకు ఇప్పటికీ అర్థం కాలేదు. అర్బన్ ఏరియాలో పని చేసినంత మాత్రాన నక్సలైట్ ముద్ర వేయడం ఏంటి?ప్రజాస్వమ్య పరిరక్షణ కోసం పనిచేస్తే ఆ ముద్ర వేసేస్తారా?సామాజిక అభివృద్ధి, వికాసం పట్ల ఈ ముద్ర వేసేవారికి వ్యతిరేకత ఉందని అనుకోవాలి. అణచివేసే ప్రయత్నం చేస్తున్నారంటేనే.. ప్రజాస్వామ్యం పట్ల వ్యతిరేకత ఉందని అర్థం అన్నారు.

## కాళేశ్వరం నివేదికపై సిబిఐ విచారణకు హైకోర్టు బ్రేక్

-మొదటిపేజీ తరువాయి:

కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిఫారసు చేసింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నట్లు- ఎన్‌డీఎస్ఏ గుర్తించిందని.. ప్రణాళిక, డిజైన్, నాణ్యత, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. అందుకే ఈ అంశంపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ- కూడా విచారణ జరిపి లోపాలను గుర్తించిందని తెలిపింది. ఎన్‌డీఎస్ఏ నివేదికపై అసెంబ్లీలో చర్చించామని లేఖలో ప్రభుత్వం ప్రస్తావించింది. మరోవైపు రాష్ట్రానికి సీబీఐ రాకుండా గతంలో ఉన్న ఆదేశాలను సడలిస్తూ జీవో విడుదల చేసింది. సీబీఐ విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తామని ప్రభుత్వం పేర్కొంది.

## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

-మొదటిపేజీ తరువాయి: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది. రేవంత్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్ట్.. రేవంత్ రెడ్డికి హాజరు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణ వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సృజన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు పీపీని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది.

## మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌ల భేటీ

-మొదటిపేజీ తరువాయి: భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్-అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ చైనాలో పర్యటించడం.. ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్‌లతో భేటీ కావడం ఆసక్తి రేకెత్తించాయి. ఈ ముగ్గురు అధినేతలు కలిసి ఉన్న వీడియోను కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ ఎక్స్‌లో పోస్టు చేసి.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు కౌంటర్ ఇచ్చారు. ఎస్‌సీవో సదస్సు నేపథ్యంలో మోదీ, జిన్‌పింగ్, పుతిన్ లు కలుసుకున్నారు. ఈక్రమంలో రష్యా అధినేత, భారత ప్రధాని చేతులు పట్టు-కొని నడుస్తూ.. జిన్‌పింగ్ వద్దకు వెళ్తున్న వీడియోను న్యూసమ్ పోస్టు చేశారు. దీనికి 'భయపడకండి.. ట్రంప్ తన గార్డ్‌లను షికాగోకు పంపుతున్నారు' అని రాసుకొచ్చారు. షికాగోలో నేరాలు, అక్రమ వలసలను అరికట్టడంలో ట్రంప్ ప్రణాళికలపై ప్రతిష్టంభన నెలకొంది. ఈక్రమంలో ట్రంప్‌ను విమర్శిస్తూ.. న్యూసమ్ ఈ పోస్టు చేసినట్లు- తెలుస్తోంది. దేశంలో శాంతిభద్రతల విషయంలో ఇటీ-వల ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అందులోభాగంగా షికాగో, న్యూయార్క్‌లలో నేషనల్ గార్డ్స్‌ను మోహరించే యోచనలో ఉన్నట్లు- తెలిపారు. ఆయన ప్రకటనపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. కాగా.. అక్రమ వలసదారుల ఏరివేతే లక్ష్యంగా ఇటీ-వల లాస్‌ఏంజెలెస్‌లో ఫెడరల్ అధికారులు చేపట్టిన తనిఖీలు ఉద్రిక్తతలకు దారితీసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ట్రంప్ అక్కడికి నేషనల్ గార్డ్స్ బృందాలను తరలించారు. నాడు న్యూసమ్ దీన్ని తీవ్రంగా ఖండించారు. ఇటీవల దేశ రాజధాని వాషింగ్టన్‌లో కూడా నేషనల్ గార్డ్ బలగాలను మోహరిస్తున్నట్లు- ట్రంప్ ప్రకటించారు.

# కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదు

-మొదటిపేజీ తరువాయి: కేసీఆర్ కుటుంబం కూడా అవినీతిలో కూరుకుపోయింది. అవినీతి సంపదలో వాటాల విషయంలో తగాదా వచ్చినట్లుంది. వారి తగాదాలతో మాకు సంబంధం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.అలాగే కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదని, అవినీతిపరులకు ఇందులో స్థానం లేదన్నారు. ఇదిలావుంటే కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లో స్పందించారు. కల్వకుంట్ల కవితది కుటుంబ సమస్య, డబ్బులు సమస్య అని ఆయన అవర్ణించారు. కవిత సస్పెన్షన్ విషయం కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని అంశమని స్పష్టం చేశారు. పంపకాలలో తేడా వచ్చినందుకే కవిత మాట్లాడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై పూర్తి విషయాలు బయట పెట్టాలంటూ కవితను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక రేవంత్ రెడ్డి ఎందుకు ఉంటారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ బాగోతాన్ని బయటపెట్టిందే సీఎం రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎంపీ అనిల్ గుర్తు చేశారు. ఇక ఇదే అంశంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కవిత చెప్పిన విషయాలను సాక్ష్యంగా తీసుకోవాలని ఆయన అభిప్రాయ పడ్డారు. 10 ఏళ్ల అవినీతి విషయాలను రాతపూర్వకంగా సీబీఐకి ఇవ్వాలని ఈ సందర్భంగా కవితకు ఆయన సూచించారు. తన కుటుంబంలో ఎవరెంత అవినీతి చేశారో కూడా బయట వచ్చి చెప్పాలంటూ కవితను ఆయన డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలోకి కవితను తీసుకునేదే లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# బిసి బిల్లుకు అడుగడుగునా బిజెపి అడ్డంకులు

-మొదటిపేజీ తరువాయి: ఘోష్ కమిషన్ నివేదికపై తదుపరి చర్యల నిర్ణయం బిజెపిపై ఉందని, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎమ్మెల్సీ కవిత భాగస్వామిగా ఉన్నారని తెలియ జేశారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవాలని కెసిఆర్ ను కవిత ఎప్పుడైనా అడిగారా? అని, కవితకు ఈ రోజు కనబడుతున్న అవినీతి ఆ రోజు ఎందుకు కనబడలేదని మహేష్ గౌడ్ అని ప్రశ్నించారు. పంపకాల్లో తేడా జరిగి ఉండవచ్చని.. అవినీతి జరిగింది వాస్తవమని, వాటాల్లో తేడా తప్ప.. ప్రజా సొమ్ము దుర్వినియోగం జరిగిందనేది వాస్తవం అని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరకాల కోరిక అని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. వైఎస్ఆర్ తన కోరిక తీరకుండానే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తప్పకుండా ప్రధాని అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. నేడు వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి మహేష్ కుమార్ గౌడ్ సహా మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ సీనియర్ నేతలు నివాళులు అర్పించారు.టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... 'రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని వైఎస్ రాజశేఖరరెడ్డి చిరకాల కోరిక. ఆ కోరిక తీరకుండానే ఆయన వెళ్లిపోయారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రతి పౌరుడు రాజశేఖరరెడ్డిని చిరస్మరణీయంగా గుర్తుంచుకుంటారు. రైతే ధ్యేయంగా పాలన చేసినటు-వంటి గొప్ప వ్యక్తిఆ ఆయన. కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ప్రతి కార్యకర్త వైఎస్ఆర్‌ను గుర్తుంచుకుంటారు' అని చెప్పారు. కేవీపీ రామచంద్రరావు, దానం నాగేందర్ మహానేత వైఎస్ఆర్ సేవలను గుర్తుచేసుకున్నారు. వైస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. వైఎస్ఆర్ సతీమణి విజయమ్మ, కుమారుడు వైఎస్ జగన్, కోడలు వైఎస్ భారతిలు నివాళులు అర్పించారు. మత పెద్దలు నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వర్ధంతి సందర్భంగా వైసీపీ నేతలు మహానేతను స్మరించుకున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి: కొంతకాలంగా భారత రాష్ట్ర సమితితో విభేదిస్తున్న కవిత.. ఎక్కువగా తెలంగాణ జాగృతి తరఫున నిర్వహించే కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని.. తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఇటీవల ఆరోపించారు. గతంలో పరోక్ష విమర్శలు చేసిన కవిత.. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎం? లేకపోతే ఎం? అని కవిత వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ విధానంతో ఆమె విభేదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కవితను పార్టీ సస్పెండ్ చేసింది. ఇకపోతే కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు, సంతోష్‌లపై విరుచుకుపడ్డారు. కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేయిస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు. నాపై వారిద్దరూ ఎన్ని కుట్రలు చేసినా భరించాను. కేసీఆర్‌పై ఈ వయసులో సీబీఐ విచారణ ఏంటి? ఆయన ఏనాడూ ఆస్తులు సంపాదించలేదు. నా వివాహం చేసేందుకు సైతం ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ అంటే బాధ కలుగుతోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆమె వ్యాఖ్యలపై కెసిఆర్ చర్చించాక ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె సొంత కుంపటి పెట్టుకోవడం ఖాయమని తెలుస్తోంది. ఇకపోతే నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటానని కూడా వ్యాఖ్యానించడంతో ఆమె అన్నింటికీ సిద్ధమయ్యారని తెలుస్తోంది.

# పార్టీకి ,ఎమ్మెల్సీ పదవికి రాజీనామా ?

-మొదటిపేజీ తరువాయి: ఇటీవలి కాలంలో కవిత ప్రవర్తనా తీరు పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉందంటూ బీఆర్ఎస్ అధిష్టానం ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. ఈ మేరకు బీఆర్ఎస్ అధిష్టానం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే, తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో కవిత.. తన ముఖ్య అనుచరులతో సమాలోచనలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. ఎమ్మెల్సీ పదవిపై బీఆర్ఎస్ ఫిర్యాదు చేయక ముందే ఆ పదవికి కూడా రాజీనామా చేయాలని కవిత భావిస్తున్నారు. ఈ విధంగా బీఆర్ఎస్ పార్టీతో పూర్తిగా తెగదెంపులు చేసుకోవాలనే యోచనలో కవిత ఉన్నారని ఆమె అనుచరులు చెబుతున్నారు. లిక్కర్ స్కామ్ కేసులో జైలు నుంచి బయటకు వచ్చినప్పటి నుంచి పార్టీ లైన్ దాటి అడుగులు వేస్తూ వస్తున్న కల్వకుంట్ల కవిత.. త్వరలోనే కొత్త పార్టీ పెట్టాలని నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. ఇప్పటికే జాగృతిని బలోపేతం చేస్తూ వచ్చిన కవిత.. అదే పేరుతో గానీ.. మరో పేరుతో గానీ కొత్త పార్టీ పెట్టాలని భావిస్తున్నారట. కొత్త పార్టీ ఏర్పాటుకు సంబంధించి సన్నాహాలు కూడా ప్రారంభించారని సమాచారం. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ ప్రకటన రావడంతో.. కొత్త పార్టీ వ్యవహారంలో కవిత మరింత స్పీడ్ పెంచ నున్నట్లు తెలుస్తోంది. బుధవారం మీడియా సమావేశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# కాళేశ్వరం కూలింది...బిఆర్ఎస్ కుప్పకూలింది

-మొదటిపేజీ తరువాయి: కాగ్ కూడా అవినీతి జరిగింది, లోపాలు ఉన్నాయాని చెప్పిందని స్పష్టం చేశారు. ఘోష్ కమిషన్ నివేదికలో క్రిమినల్ రిఫరెన్స్ లేకుండా నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ల పాత్ర ఏంటో స్పష్టంగా చెప్పలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీష్ రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారు అని చెప్పారని గుర్తు చేశారు. హరీష్ రావు, సంతోష్ అవినీతి ఆనకొండలు అని చెప్పిందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటుకు యువత, ఉద్యోగులు, ప్రజలు పోరాటం చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుంది. భారత రాష్ట్ర సమితి రూ. వందలకోట్లకు పడగలెత్తింది. ఇటీవల కాళేశ్వరం కూలితే.. తాజాగా భారత రాష్ట్ర సమితి కూలిపోయింది. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీశ్‌రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారని, వారిద్దరూ అవినీతి అనకొండలు అని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ను బలిపశువును చేశారని అన్నారు. అంటే హరీశ్‌రావు, సంతోష్ అవినీతిలో కేసీఆర్‌కు పాత్ర ఉందనే అర్థం. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి.. అవినీతిపరులకు శిక్ష పడాలి. అవినీతిలో అధికారులు, కాంట్రాక్టర్లు ఎవరున్నా వారిని శిక్షించాలని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ఇరువురు తెలంగాణ ఆస్తులు కొల్లగొట్టారని విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటుకు అనేక మంది యువత, ఉద్యోగులు, ప్రజలు తెలంగాణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుని, కోట్లకు పడగలు ఎత్తిందని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి, అవినీతిపరులకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను బలిపశువును చేసారని కవిత అంటు-న్నారు, అంటే హరీష్ రావు, సంతోష్ రావుల అవినీతి కేసీఆర్‌కు తెలుసా అని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అవినీతిలో అధికారులు, కాంట్రాక్టులు ఎవరున్నా వారిని శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# బీజేపీ, బీఆర్ఎస్ తోడు దొంగల పార్టీలు

-మొదటిపేజీ తరువాయి: బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు తోడు దొంగలు అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. రైతులకు సరిపడ యూరియా అందించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. యూరియా కోసం బీజేపీ, బీఆర్ఎస్ ధర్నాలు చేయాల్సింది గల్లీల్లో కాదని ఢిల్లీలో అని చురకలంటించారు. మంగళవారం మందమర్రి మండలం రామ క్రిష్ణపూర్ లో 230 లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలను మంత్రి వివేక్ పంపిణీ చేశారు. తర్వాత ఫిషరీస్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి 12 వేల కోట్ల రూపాయల ఖర్చు చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ పది ఏండ్ల కాలంలో తెలంగాణలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ సంపదను దోచుకోవడం, ప్రాజెక్టుల పేరుతో కమిషన్లు దండుకోవడం ఒక్కటే బీఆర్ఎస్ లక్ష్యంగా ఉండేదన్నారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో చెన్నూరులో రైతుల పంటలు మునిగిపోతే గత బీఆర్ఎస్ నాయకులు ఏనాడు పట్టించుకోలే విమర్శించారు. కేవలం కమిషన్ల కోసమే కేసీఆర్ తుమ్మిడిహట్టి నుంచి కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను తరలించారని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని.. అర్హులందరికీ డబుల్ బెడ్రూం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 లక్షల మందికి ఇండ్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## గణేష్ నిమర్జనం ఉత్సవాలు లో ఏ లాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా చూడాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి ,సెప్టెంబర్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఎలాంటి అంచనీయ సంఘటన జరగకుండా గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తో కలిసి గణేష్ నిమజ్జనం నిర్వహించనున్న టేక్రియాల్ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణమును అనుకొని ఉన్న టేక్రియల్ చెరువులో గణేష్ నిమజ్జనం సందర్భంగా దాదాపు 700 లకు పైగా గణేషులను నిమజ్జనం చేసే అవకాశం ఉన్నదని ఆ రద్దిని దృష్టిలో పెట్టుకొని గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఆపస్థితి కలగకుండా టేక్రియాల్ చెరువు వద్ద ముందస్తు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు.



చెరువులోకి ఎవరు పడితే వారు వెళ్లకుండా బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని, గణేష్ లను నీళ్లలో వేయడానికి పెద్ద క్రేను, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, వాటర్ ప్రూఫ్ షామియానా ఏర్పాటుచేసి రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, ఫిషరీస్ ఫైర్ తదితర శాఖలచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని గణేష్ లకు తగలకుండా విద్యుత్ వైర్లను పైకి పెంచాలని, విద్యుత్ లైట్ లను ఏర్పాటు చేయాలన్నారు. చెరుకు వచ్చే రహదారికి మరమ్మత్తు చేసి సిద్ధం చేయాలని, ఈనెల 4, 5, 6 తేదీలలో అధిక సంఖ్యలో వినాయకులు వస్తాయి కాబట్టి గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి వరుస క్రమంలో నాయకులను నీళ్లలో వేసేలా పర్యవేక్షించాలని సూచించారు. కామారెడ్డి ఆర్డీవో, తాసిల్దార్, పోలీస్ మరియు ఇతర శాఖల అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, కామారెడ్డి ఆర్డిఓ వీణ, తాసిల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఫిషరీస్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం టేక్రియాల్ లో వినాయకులు వచ్చే రహదారిని పరిశీలించారు.

# దోమకొండలో బి ఆర్ఎస్ నాయకుల ధర్నా

కామారెడ్డి ,సెప్టెంబర్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా మరియు రస్తా రోకో కార్యక్రమం చేపట్టారు. ఇట్టి సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు గంద్ర మధుసూదన్ రావు ,మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ కుంచాల శేఖర్ దోమకొండ మండలం ముత్యంపేట వ్యవసాయ సహకార సంఘం ఛైర్మెన్ కొడిప్యాక తిరుపతి గౌడ్ మాట్లాడుతూ ఇది కెసిఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు



తరలించి,కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నది. సిబిఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమే నిన్నటిదాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడుతెలంగాణా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐ కి అప్పజెప్పడం వెంటనే ఉపసంహరించుకోవాలిలేదంటేమున్ముందు ధర్నా కార్యక్రమాలు ఇంకా ఉధృతం చేస్తామని....బెదిరింపులు కేసులు మా పార్టీకి కొత్త కాదని అన్నారు. ఒక వైపు రైతులు పంటలకు యూరియా లేక అల్లాడిపోతుంటే వారి గురించి పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో దోమకొండ మండల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల వినాయకుని శోభయాత్ర

**– అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

ముధోల్,02సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠ శాలలో ఏడు రోజులపాటు విద్యా ర్థులు, ఆచార్య లు భక్తిశ్రద్ధలతో మట్టి గణపతి కి ప్రత్యేక పూజలను నిర్వహించి మొక్కులను తీర్చు కున్నారు. పాఠశాల విద్యార్థులు స్వయంగా మట్టితో వినాయకుని ప్రత్యేకంగా తయారు చేశారు.మంగళవారం శోభయాత్రకు ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ లో వినాయ కుని ప్రతిష్టించి గ్రామంలోని ఆయా విధుల గుండా విద్యార్థులచే సాం స్కృతిక కార్యక్రమాలతో పాటు భక్తి భజనలతో ఊరేగింపును నిర్వహిం చారు. శోభయాత్రలో ముధోల్ ఉత్స వ



కమిటీ సభ్యులు పాల్గొని భక్తి పాటలతో ఉత్సవాలను జరుపు కున్నారు. అనంతరం పాఠశాల



ప్రధానాచార్యులు సారధిరాజు మాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణకు మట్టి వినాయకులు మేలని తెలియజేశారు. అనంతరం స్థానిక చెరువుల్లో వినాయకుని నిమజ్జనం చేశారు.దీంతో శిశు మందిర్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో పలువురిని ఆకట్టుకున్నాయి.

## నామమాత్రంగా మొరం పోసి చేతులు దులుపుకున్నా కాంట్రాక్టర్

కామారెడ్డి , సెప్టెంబర్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లా తిమ్మక్ పల్లి రోడ్డు కోతకు గురై కొట్టుకపోయింది కాగా గ్రామస్తుల రాకపోకల కోసం అత్యవసరంగా కలెక్టర్ రోడ్డు పనులు చేపట్టాలని అధికారాలను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓ కాంట్రాక్టర్ నామమాత్రంగా మొరం పోశారు. అయితే దానిని సక్రమంగా చదును చేయకుండానే వదిలేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంట్రాక్టర్ నాణ్యతలేని మొరం



తీసుకువచ్చి పోసి పూర్తిగా చదును చేయకుండానే చేతులు దులుపుకోవడంతో కుప్పలు కుప్పలుగా ఉన్న మొరంలో నుంచి ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు వెళ్తుండటంతో దిగబడుతున్నాయి. దీంతో వారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గత రెండు రోజులుగా మళ్లీ కురుస్తున్న చిన్నపాటి వర్షాలకు మొరం మొత్తం బురదమయంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరికొన్ని ట్రిప్పుల నాణ్యమైన మొరాన్ని తీసుకొచ్చి ఇక్కడ పోసి చదును చేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ ద్రోహానికి గట్టి హెచ్చరిక - పటాన్‌చెరులో బిఆర్ఎస్ ఆగ్రహ నిరసన







పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక

బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు పటాన్‌చెరు నియోజకవర్గంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహ రాజకీయాలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టు అయిన కాలేశ్వరం దేశంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా నిలిచిందని, లక్షల ఎకరాల భూమికి నీరందించి రైతుల పంటలకు ప్రాణవాయువులా మారిందని గుర్తుచేశారు. అలాంటి ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ సీబీఐ విచారణకు అప్పగించడం రైతు శ్రేయస్సుపట్ల ద్వేషానికి నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణను వెనక్కి నెట్టే కాంగ్రెస్ కుట్రలు విజయవంతం కావని, రాష్ట్ర ప్రజలు మళ్లీ మళ్లీ కేసీఆర్ పట్లే నమ్మకం ఉంచారని స్పష్టం చేశారు. రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, దళిత బంధు, ఆసరా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ వంటి పథకాలు కేసీఆర్ యొక్క దూరదృష్టి నాయకత్వానికి నిదర్శనమని తెలిపారు. ఈ పథకాల వల్లే తెలంగాణ దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని, కాంగ్రెస్ మాత్రం ఇవన్నీ మూసివేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెలంగాణ కోసం అన్నీ అంకితం చేసి పనిచేస్తున్న కేసీఆర్‌ను దెబ్బతీయడం కాంగ్రెస్–బీజేపీల లక్ష్యమని, ప్రజలు దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని హెచ్చరించారు. కాంగ్రెస్ కుట్రలతో భయపడకుండా తెలంగాణ రైతు–ప్రజల కోసం కేసీఆర్ ఎల్లప్పుడూ పోరాటం చేస్తారని, ఆయనకు బలంగా అండగా నిలవాలని ఆదర్శ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బాల్ రెడ్డి, ఐలాపూర్ మాణిక్ యాదవ్, పృధ్విరాజు, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ కౌన్సిలర్ గోపాల్, శ్రీశైలం, చెన్నా రెడ్డి, శ్యామ్, ప్రింటర్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశం గౌడ్, మీరాజ్ ఖాన్, సురేందర్ గౌడ్, శివరాజు, కొత్తపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకీడు నూతన రేషన్ కార్డుల పంపిణీ



సెప్టెంబర్ 02(తెలంగాణ పత్రిక)

పాలకీడు మండలం గుండెబోయినగూడెం గ్రామంలోని భారీ నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముళ్ళ నాగేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ రాష్ట్రం లబ్ధిదారులందరికీరేషన్ కార్డులు ఇచ్చినందుకు ఎంతో గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు ఇందులో భాగంగా ముఖ్య నాయకులు యాతంశ్రీను ముండ్ల ప్రవీణ్ డీలర్ వాసు భూతరాజు వెంకటేష్ గోపువెంకటేష్ నాయుడు దాసరి బ్రహ్మం పసుపులేటి రవి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ స్ట్రీట్ వినాయకుడికి ఘనంగా జీబీఆర్ పూజలు

కూకట్‌పల్లి సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక)



కూకట్‌పల్లి సర్కిల్ వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ స్ట్రీట్ లో కొలువుదీరిన వినాయకుడికి మంగళవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు(జీబీఆర్) వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, సభ్యులు గుర్రం గాయత్రీప్రసాద్ ప్రభృతులతో కలిసి భాస్కరరావు మాట్లాడుతూ, కాలనీవాసులు కలిసిమెలిసి ఆనందోత్సాహాల మధ్య ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం స్ఫూర్తిదాయకమని ఉత్సవ నిర్వాహకులను అభినందించారు. గణేశుడిని దర్శించుకున్న భక్తులకు, కాలనీవాసులకు పూజారి కిరణ్ శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రామారావు, సుధాకర్, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు, గణేష్ యూత్ కమిటీ సభ్యులు అశ్విత్, నందు, రిత్విక్, అనిల్, భార్గవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి యువదళం గణేశుడికి భక్తిశ్రద్ధలతో పూజలు



కూకట్‌పల్లి సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక)

ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో అల్లూరి యువదళం ఆధ్వర్యంలో ఏర్పాటైన వినాయకుడికి భక్తులు, కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు, పార్టీ రాష్ట్ర నాయకులు వీరమల్ల కేశవరావు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మణిభూషణ్ చారి ప్రభృతులు వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి రామరాజు మాట్లాడుతూ, అల్లూరి యువదళం ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా ఘనంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజల మధ్య స్నేహభావాన్ని ఐక్యతను మరింత పెంచేందుకు గణేష్ ఉత్సవాలు ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి యువదళం సభ్యులు, కాలనీవాసులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళులర్పించిన దోమకొండ కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డి ,సెప్టెంబర్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దోమకొండ మండల కేంద్రంలో లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సందర్భంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనంతరెడ్డి డి సి సి జనరల్ సెక్రెటరీ తాటిపల్లి శ్రీకాంత్ మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్ టౌన్ ప్రెసిడెంట్ మధు ఏం సి డైరెక్టర్ గోపాల్ రెడ్డి శంకర్ రెడ్డి నర్సారెడ్డి నల్లపూ శ్రీనివాస్ రమేష్ రాములు ఖలీ0 షమీ కృష్ణారెడ్డి అంజన్ మల్లేశం బాలరాజ్ నర్సింలు స్వామి అబ్రబోయిన రాజేందర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# యూరియా కోసం రైతుల ఎదురుచూపు



**చిట్యాల,తెలంగాణ పత్రిక:**

మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం కు 250 యూరియా బస్తాలు మంగళవారం ఉదయం రాగ రైతులు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు గోదాం వద్దకు రావడంతో యూరియా బస్తాలు వెంటనే అయిపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరాశతో వెనుదిరిగారు. పలువురు రైతులు మాట్లాడుతూ నాట్లు వేసి 30 రోజులు అవుతున్న పొలానికి యూరియా దొరక్క నానా అవస్థలు పడుతున్నామని వేసిన వరి నాట్లు వేసినట్లే ఉన్నాయని మరికొందరి వరి చెన్లు పొట్ట దశలో ఉన్నాయని సమయానికి యూరియా చల్లుతేనే పంట దిగుబడి వస్తుందని ఇప్పటికైనా అధికారులు, రైతులకు సరిపడే యూరియా అందించాలని కోరారు.

## ప్రాథమిక పాఠశాలకు కొత్త భవనం నిర్మించాలి

**వాంకిడి, సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక):-**



వాంకిడి మండలం లోని బోర్ద గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుందని జిల్లా కె.వి.పి.ఎస్ ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్ అన్నారు. పాఠశాలలో 25 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.పాఠశాల భవనం కూలిపోయే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా జిల్లా అధికారులు స్పందించి నూతన పాఠశాల భవనం వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వన్ టైమ్ సెటిల్మెంట్ ఎస్ బి ఐ భీమారం శాఖ ఆధ్వర్యంలో

**భీమారం సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక::**

భీమారం మండల కేంద్రం లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా – భీమారం శాఖలో గతంలో రుణాలు తీసుకోని చెల్లించనీ మొండి బకాయి దారులు ఈ నెల 13 – శనివారం రోజున జరగనున్న నేషనల్ లోక్ అదాలత్ ను వినియోగించుకోని రుణవిముక్తులు కావాలనీ భీమారం శాఖ కార్యనిర్వహణ అధికారి జి.సుబ్బారెడ్డి తెలిపారు, నేషనల్ లోక్ అదాలత్ లో మొండి బకాయిలు సెటిల్ చేసుకోవాలనే ఖాతాదారులు ఈ నెల 12 వ తేది లోపు బ్యాంకు లో సంప్రదించాలనీ తెలిపారు. ఈ వన్ టైం సెటిల్మెంట్ నేషనల్ లోక్ అదాలత్ లో అర్హులైన మొండిబకాయి దారులు పూర్తి వివరాల కోరకు నేరుగా బ్యాంకులో సంప్రదించాలనీ మరియు పంట ఋణాలు పోందిన రైతు ఖాతాదారులు సక్రమంగా చెల్లించి రినివల్ చేసుకోవాలనీ వారు తెలిపారు. సంవత్సరం లోపు క్రాప్ లోన్ రినివల్ చేసుకునే రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వడ్డీ రాయితీకి అర్హులు అనీ వారు తెలిపారు. రైతు ఖాతాదారులు బ్యాంకు ల ద్వారా అందించే రుణాల ను సద్వినియోగం చేసుకోని వారి కుటుంబ ఆర్థిక అభివృద్ధి కి తోడ్పడాలనీ పిలుపునిచ్చారు.

# బీసీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**జన్నారం భోజనపు సురేందర్ సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక)**



బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్,మేకల మాణిక్యం అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిల్లు ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ప్రధాన రహదారిపై టపాసులు కాలుస్తూ సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం జరిగిందన్నారు. బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వేము మోహన్ మృతికి సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రాగమయి దంపతులు

**కల్లూరు, సెప్టెంబర్ 02 (తెలంగాణ పత్రిక)**



కల్లూరు మండలం లింగాల గ్రామానికి చెందిన మన ప్రగతి న్యూస్ సత్తుపల్లి రిపోర్టర్, మట్టా కుటుంబానికి ఆత్మీయులు వేము మోహన్ బాబు ఆకస్మిక మృతి పట్ల ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మోహన్ మరణానికి చింతిస్తూ ఎమ్మెల్యే దంపతులు సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో ఉన్న ఎమ్మెల్యే దంపతులు మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కుటుంబ సభ్యులతో చరవాణి లో మాట్లాడారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాగా వేము మోహన్ బాబు రిపోర్టర్ గా సత్తుపల్లి నియోజకవర్గ మన్ననలను పొందారు. ఆయనకు ప్రముఖులు, రాజకీయ పారిశ్రామిక వేత్తలు,అధికారులు నివాళులు అర్పించారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు ఆయన మరణ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కామారెడ్డిలో ఘనంగా వైయస్స్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**కామారెడ్డి, సెప్టెంబర్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కైలాస్ శ్రీనివాసరావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా విద్యార్థులకు ఎన్నో ఉన్నత చదువులను అందించిన గొప్ప నాయకుడు అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ హాస్పిటల్ పేద ప్రజలు చికిత్స చేయించుకునేలా రూపొందించడం జరిగినది అలాగే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కామారెడ్డి నియోజకవర్గ రైతుల కష్టాలను తీర్చాలని ప్రయత్నం చేసినాడు రైతు రుణమాఫీ కూడా చేయడం జరిగింది అదేవిధంగా పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఎన్నో సౌకర్యాలు కల్పించిన గొప్ప నాయకుడు ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, కారంగుల అశోక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్ కన్నయ్య రవీందర్ గౌడ్ గణేష్ తేజపు ప్రసాద్ ప్రసన్న భుఖ్య రాజు జమీల్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు సిరాజుద్దీన్, నర్సింగు,రవి ఎజాజ్ తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురం డివిజన్ సాయి జ్యోతి నగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల ప్రారంభం

**పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక**





గతంలో ఇచ్చిన హామీ ప్రకారం రామచంద్రాపురం డివిజన్ సాయి జ్యోతి నగర్ కాలనీ రోడ్ నంబర్ 7, 8లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. సుమారు రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ పనులకు జలమండలి మేనేజర్ లోకేష్, సిబ్బంది నాయక్, కాలనీ అధ్యక్షులు అశ్విన్ గౌడ్, వెంకట్ రెడ్డి మరియు కాలనీవాసుల సమక్షంలో జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పుష్పనగేష్ మాట్లాడుతూ కాలనీలో ఇంకా మిగిలిన డ్రైనేజీ పనులను దశల వారీగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే డ్రైనేజీ పనులు పూర్తయ్యాక సీసీ రోడ్ కూడా మంజూరు చేయించి వేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తయ్య గౌడ్, రాజనర్సింహ, బలరాం, ప్రసాద్, శేఖర్ రెడ్డి, మురళి రెడ్డి, శ్రీనివాస్, మోహన్, ఆర్వీ రాజు, బేగరి పెంటయ్య, జహంగీర్, నీలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీరంగూడలో 25 అడుగుల గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీరంగూడ ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్

**పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక**



సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట వద్ద శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన 25 అడుగుల భారీ గణనాథుడికి ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ బైంసా సుధాకర్ యాదవ్ స్వయంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా భారీ గణనాథుడిని ప్రతిష్టిస్తూ పూజలు, సేవలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది 25 అడుగుల గణనాథుడిని ప్రతిష్ఠించడం విశేషమని పేర్కొన్నారు. గురువారం దండు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనుండగా, పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదం స్వీకరించనున్నారు. అదే విధంగా సెప్టెంబర్ 6న గణనాథుడి మహా శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. అదే రోజు గణనాథుడి చేతిలోని భారీ లడ్డు వేలంపాట, అలాగే స్వామివారి చెంత ఉంచిన ఐదు వెండి నాణాల వేలంపాట జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి, మల్లేష్, శ్రీనివాస్ యాదవ్,భిక్షపతి, అర్చకులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**-భూ దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయ్యాలి**

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 02 ( తెలంగాణ పత్రిక)**



భూ భారతి క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సాధా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి హైకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను సిద్ధం చేసి పెట్టుకొవాలని , ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ కింద భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వివిధ రకాల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం చేయాలని, అసైన్మెంట్ భూములకు పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులలో అర్హుల జాబితా సిద్ధం చేయాలన్నారు. తహసిల్దార్ బషిరుద్దిన్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

**వాంకిడి, సెప్టెంబర్ 02 ( తెలంగాణ పత్రిక ) :-**



రాష్ట్రం లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా సమర్పించి నందుకు సోమవారం కొమరం భీమ్ జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షుల క్యాంప్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్య క్రమానికి జిల్లా ముఖ్య అతిథిగా హాజరైన టి.పి.పి సి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మరియు ఆసిఫాబాద్ మాజీ ఎంఎల్ఏ ఆత్రం సక్కు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రం లో జనాభా ప్రతిపాదిక ప్రకారం రాజకీయంగా ఉద్యోగ, విద్య విషయాలలో రిజర్వేషన్లు ఉండాలని ఎన్నో సంవత్సరాల నుంచి కలలు కన్నా బిసి వర్గాలకు కాంగ్రెస్ పార్టీ కుల గణన చేసి,రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం బీసీ కులాల ప్రజలు న్యాయం జరిగేలా ఉన్నందున హర్షించదగ్గ విషయమని,బిసి బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టి, ఆమోదించడం మరియు ఈనాడు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కేటాయించాలని అసెంబ్లీలో తీర్మానం చేయటం ఎంతో ఎంతో చారిత్రాత్మకమైన నిర్ణయమని పేర్కొన్నారు. వాంకిడి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ, ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు చరణ్ వివిధ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మరియు అభిమానులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన వారిని అభినందించిన మాంటిసోరి హై స్కూల్ యాజమాన్యం

**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 0 2 (తెలంగాణ పత్రిక)**

మందమర్రి పట్టణంలో ఆదివారం రోజు కమ్యూనిటీ హాల్లో జరిగినటువంటి రాష్ట్రస్థాయి మాస్టర్ ఆర్ట్స్ కుంపు అండ్ కరాటే పోటీలలో మాంటిసోరి హైస్కూల్లో 3వ క్లాస్ విద్యాభ్యాసం పొందుతున్న పెండ్యాల శ్రీకృతి, 4వ క్లాస్ అద్విక్, విద్యతోపాటు ఉత్తమ క్రీడాకారులుగా మొదటి స్థానంలో గెలుపొందడం జరిగింది. గోల్డ్ మెడల్ సాధించినటువంటి వారిని స్కూలు యాజమాన్యం పోలు శ్రీనివాస్, ముఖ్యఅతిథిగా సోతుకు సుదర్శన్, మాస్టర్ కృష్ణ, విద్యార్థుల సమక్షంలో ఇరువురిని అభినందించారు. సుదర్శన్ మాట్లాడుతూ. విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో ముందుకు సాగి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చి తాము విద్యను నేర్చుకునే పాఠశాల పేరును నిలబెడుతూ. ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత, టీచర్లు పాల్గొన్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మానేరులో గల్లంతైన వ్యక్తి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం

-ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 5 లక్షల చెక్కు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-వరదలో మృతి చెందిన పశువుల యజమానులకు లక్ష 50 వేల పరిహారం చెక్కుల పంపిణీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 02





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసింది. అలాగే వరదలో చనిపోయిన పశువుల యజమానులకు పరిహారం చెక్కులను పంపిణీ చేసింది. ..ఆర్థిక సహాయం అందించి.. భరోసా కల్పించి.. గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద పంపుకాడి నాగయ్య మానేరు దాటుతూ గల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఇప్పటికే వెతుకుతున్నారు. ఈ సందర్భంగా పంపుకాడి నాగయ్య భార్య లక్ష్మీకి ఐదు లక్షల రూపాయల విలువైన చెక్కును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం అందజేశారు. పశువుల యజమానులకు... గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన గడ్డమీది మణెమ్మకు చెందిన రెండు పశువులు, ప్రవీణ్ గౌడ్ కు చెందిన ఒక పశువు వరదలో గల్లంతు అయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం చెక్కులు గడ్డమీది మణెమ్మకు లక్ష రూపాయల ప్రవీణ్ గౌడ్ కు 50 వేల విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు జిల్లా పశువుల సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తాసిల్దార్ మారుతి రెడ్డి ఎంపీడీవో రాజేందర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సులభ పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలి







-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలి

-విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి

-నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయం ఆకస్మిక తనిఖీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ - 02

విద్యార్థులకు సులభమైన పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలని, అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని అన్ని తరగతి గదులు, వంటగదిని స్వయంగా తిరిగి పరిశీలించారు...పాఠాలు బోధిస్తూ...ప్రశ్నలు అడిగి.. సమాధానాలు రాబట్టి.. 7,8,9,10 తరగతులలోని విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్, హిందీ పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు హిందీ టెక్స్ట్ బుక్ లోని పాఠ్యాంశాన్ని చదవలేకపోవడం గమనించి టీచర్ పై అసహనం వ్యక్తం చేశారు ..భవనం పైకప్పు లీకేజీ కాకుండా మరమ్మత్తు చేయించాలి.. విద్యాలయం గదుల్లోకి దోమలు, పురుగులు, పాములు రాకుండా కిటికీలను రిపేర్, మెష్ లు ఏర్పాటు చేయించాలని, వాటర్ లీకేజీలు, బిల్డింగ్ మీద నీరు నిల్వకాకుండా రూఫ్ లీకేజీ కాకుండా మరమ్మత్తు (వాటర్ ప్రూఫ్ఫింగ్) చేయించాలని అధికారులకు సూచించారు. విద్యాలయం, సిబ్బంది క్వార్టర్స్ ఆవరణలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సెక్రటరీ ని ఆదేశించారు. ..15 రోజుల్లో మళ్లీ వస్తా.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. అన్ని పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా మెరుగైన రీతిలో బోధించాలని ఆదేశించారు. మరో 15 రోజుల్లో విద్యాలయానికి మళ్లీ వస్తానని, తనిఖీ చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు తాసిల్దార్ మారుతి రెడ్డి ఎంపీడీవో రాజేందర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పశువులను నీటి ప్రవాహ ప్రదేశాలకు తీసుకువెళ్లవద్దు

-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారుల మరమ్మతుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

-రైతులు, ప్రజలు, మత్స్యకారులు జాగ్రతగా ఉండాలి

-మండలంలోని భారీ వర్షాలు, వరద ప్రవాహంతో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ లైన్ ల పరిశీలన

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 02





భారీ వర్షాల నేపథ్యంలో మానేరు ప్రవహించే గ్రామాల రైతులు, పశువుల యజమానులు మూగజీవాలను నీరు పారే ప్రాంతాలకు తీసుకువెళ్ళవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇటీవల భారీ వర్షాలు, వరదల ప్రవాహంతో గంభీరావుపేట మండలంలో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ పరికరాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. నర్మాల నుంచి లింగన్నపేట వెళ్లే రహదారి మొత్తం వరదలకు పాడైంది. రహదారులు, మిషన్ భగీరథ పైప్ లైన్లు, విద్యుత్ పరికరాలకు వెంటనే మరమ్మతు చేయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పనులు వేగంగా పూర్తి చేసి నీటి, విద్యుత్ లైన్ లను పునరుద్ధరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వర్షాలు తగ్గే వరకూ పశువుల కాపరులు నీటి ప్రవాహం ప్రదేశాలకు జీవాలను తీసుకువెళ్ళవద్దని సూచించారు. రైతులు, ప్రజలు, మత్స్యకారులు వరద ప్రవాహాల వద్దకు వెళ్లకూడదని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ గంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ మారుతి రెడ్డి ఎంపీడీఓ రాజేందర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసం మండలాధికారి రాజన్న సిరిసిల్ల చే జారీ చేయనైనది.

# వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 2

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వై ఎస్ ఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి, మౌనం పాటించి నివాళులర్పించారు.జోహార్ వై ఎస్ ఆర్ వై ఎస్ ఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.ఫీజు రీఎంబర్స్మెంట్ ప్రవేశపెట్టి నిరుపేదలకు ఉన్నత, సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకు వచ్చారు.ఆరోగ్యశ్రీ పథకంతో నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి ఆస్పత్రుల్లో లక్షలాది మందికి ఉచిత వైద్యం అందించి, నిరుపేదల గుండెల్లో నిలిచిపోయారు.సామాజికంగా వెనకబడిన ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించారు.108, 104 పథకాలతో లక్షలాది మందికి ప్రాణదానం చేశారు.జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడంలో వై ఎస్ ఆర్ కృషి ఎనలేనిది.వై ఎస్ ఆర్ పంచే కట్టు లోనే రైతు మూర్తీభవించాడు. సకాలంలో పంట రుణాలు చెల్లించిన వారికి 5000 ప్రోత్సాహం అందించారు.కల్లం కాడ మద్దతు ధర అందించారు.రైతులకు భారం లేకుండా వై ఎస్ సేవలు చరిత్రలో నిలిచిపోయాయి.భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు ఉచిత విద్యా, ఉచిత వైద్యం అమలు చేసిన ఘనత వై ఎస్ ఆర్ ది.రేషన్ కార్డుల జారీ నిరంతరం కొనసాగించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత రేషన్ కార్డులు జారీ నిలిపివేస్తే, కాంగ్రెస్ పాలనలో నిరంతరం రేషన్ కార్డులు జారీ చేస్తున్నారు.అర్హతకు అనుగుణంగా రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు ఇల్లు మంజూరు చేశారు.తెలంగాణ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపునకు వై ఎస్ ఆర్ దూరదృష్టికి నిదర్శనం.హైదరాబాద్ కు మకుటం గా ఔటర్ రింగ్ రోడ్డు,మెట్రో రైల్ కు రూపకల్పన చేశారు.హైదరాబాద్ లో ఐ ఐ టీ ఏర్పాటు చేశారు. సాఫ్ట్ వేర్ రంగం అభివృద్ధికి మూలం రాజశేఖర్ రెడ్డి ఆలోచన విధానం చేవెళ్ల ప్రాణహిత ఎల్లంపల్లి ప్రాజెక్ట్, వరద కాలువ, మిడ్ మానేరు రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. జగిత్యాల లో పల్లె బాట చేపట్టి, 25 కోట్లు కేటాయించారు.జగిత్యాల అభివృద్ధికి రాజశేఖర్ రెడ్డి సహకారం అందించారు.ఇల్లు లేని నిరుపేదలకు నూకపల్లి లో భూ సేకరణ చేపట్టి, 4000 ఇళ్లు మంజూరు చేసిన ఘనత వై ఎస్ ఆర్ ది.ఉద్యోగాల భర్తీ తో పాటు నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించారు.జగిత్యాల దాహార్తి తీర్చేందుకు 25 కోట్లు మంజూరు చేశారు.కేవలం 200 లకే నల్లా కనెక్షన్ అందించారు.రాజశేఖర్ రెడ్డి మృతి భారత దేశానికి తీరని లోటు తనకు వ్యక్తిగతంగా పూడ్చలేని లోటు అని అన్నారు. కాంగ్రెస్ నాయకులతో పాటు దేశం మొత్తం రాజ శేఖర్ రెడ్డి ఆలోచన విధానాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలు తెలుసుకుంటు పరిష్కరించారు.ప్రాణహిత చేవెళ్ల పూర్తి చేసి ఉంటే, కాళేశ్వరం సమస్య ఉత్పన్నం అయ్యేది కాదు.వైఎస్ఆర్ ప్రారంభించిన తుమ్మడి హేట్టి వద్ద 148 మీటర్ల ఎత్తుతో బ్యారేజ్ నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.తుమ్మడి హేట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేపట్టి, ఎల్లంపల్లి నీరు తరలించడమే ఆయనకు నిజమైన నివాళులు అన్నారు.రాజశేఖర్ ఆలోచన విధానానికి అనుగుణంగా తెలంగాణ ప్రజల, రైతుల సంక్షేమం కోసం చివరి వరకు కృషి చేస్తానని జీవన్ రెడ్డి అన్నారు.

# మొక్కలు మాతృమూర్తితో సమానం

-నీలం సంపత్ కుమార్

-పాశిగామ ప్రధానోపాధ్యాయులులి



వెల్గటూర్ సెప్టెంబర్ 02(తెలంగాణ పత్రిక)

వన మహోత్సవంలో భాగంగా ఈరోజు వెల్గటూర్ మండలం పాశిగామ ప్రాథమిక పాఠశాలలో ఏక్ పేడ్ మా కే నామ్ ( మాతృమూర్తి పేరిట ఒక మొక్క) నాటే కార్యక్రమం లో భాగంగా వివిధ రకాల పూలు మరియు పండ్ల మొక్కలను 50 మొక్కలు ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థుల చేతుల మీదుగా నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి ఒక్కొక్క మొక్క నాటుతూ, భవిష్యత్తులో వచ్చేటువంటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు బొప్పు తిరుపతి, గోపతి నరేష్, బార్పాటి జనార్ధన్, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

-ఎమ్మెల్యే మట్టా దంపతులు

సత్తుపల్లి, సెప్టెంబర్ 02 (తెలంగాణ పత్రిక)



అశ్వారావుపేట నియోజకవర్గం బెండాలపాడు లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభలో సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం లోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరు నేడు మధ్యాహం 12:00 గంటలకు సత్తుపల్లి ద్వారకాపూరి కాలనీ, ఎమ్యెల్యే క్యాంప్ కార్యాలయం కు చేరుకోవాలని కోరారు. వేంసూరు మండలం, పెనుబల్లి మండలం, కల్లూరు మండలం, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరు ఈ రోజు మధ్యాహం 12:30 గంటలకు పెనుబల్లి లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద కు హాజరు కావాలని కోరారు. అనంతరం ఆర్యవైశ్య కళ్యాణ మండపం నుండి బస్సులు, కార్లు, బైక్ లతో ఎమ్యెల్యే రాగమయి , మట్టా దయానంద్ తో కలిసి భారీ ర్యాలీ గా బయలు దేరి బెండాలపాడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సభను మన సత్తుపల్లి నియోజకవర్గం నుండి భారీగా పాల్గొని విజయవంతం చేద్దాం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమార్క,తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు, రాష్ట్ర, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నాయకులు, చైర్మన్ లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ అధికారులు పాల్గొంటారని వారు తెలిపారు.

## ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 02. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం గుండెంగ గ్రామంలో, మంగళవారం రోజున దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలదండ వేసి, నివాళులు అర్పించి, ఆయన 16వ వర్ధంతి వేడుకలను, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్మీర మాలు నాయక్ ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు భాస్కర్, కాసోజు సతీష్, బాదావత్ జోగ్య, తేజావత్ ఊమ్లా, బోడ అశోక్, అంగడి సతీష్, తేజావత్ సక్రు నాయక్, భూక్యా ఏపీ, బానోత్ రెడ్యానాయక్, బిక్షపతి, బిక్కు, మహిళలు పాల్గొన్నారు.

## మంత్రి కొండా ను కలిసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు

కల్లూరు, సెప్టెంబర్ 02 (తెలంగాణ పత్రిక)



హైదరాబాద్ - సెక్రటేరియేట్ లో తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖని వారి ఛాంబర్ లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్యెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల గురించి, నిధుల మంజూరు గురించి ప్రత్యేకంగా మాట్లాడారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మౌలిక సమస్యలు పరిష్కరించాలి

– జంపాల స్వరాజ్యం



మోతె , సెప్టెంబర్వ్2 తెలంగాణ పత్రిక :

గ్రామాలలో నెలకొన్న మౌలిక సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కమిటీ సభ్యురాలు జంపాల స్వరాజ్యం డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ప్రజా సమస్యలపై సిపిఎం పోరు బాటలో భాగంగా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. ప్రభుత్వం రెండు సంవత్సరాల అవుతున్న గ్రామ పంచాయతీకి ఎన్నికలు నిర్వహించక పోవడంతో ప్రజలు సమస్యలు చెబుదామనుకుంటే వినేవారు దిక్కులేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా దెబ్బతిన్న వరి పంటకు ఎకరాకు 20వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా వీధుల్లో నీళ్లు నిలువ ఉండడంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు అంటు రోగాలు , విష జ్వరాల బారిన పడుతున్నారని అంటువ్యాధులు , విష జ్వరాల బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడెందుకు ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ్య నిధులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకురాలు మల్లమ్మ , పుల్లమ్మ , ఎల్లమ్మ , కవిత , లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బస్తాల కోసం రైతుల ఇబ్బందులు



జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక)

జన్నారం మండలంలోని పలు గ్రామాల రైతులు యూరియా బస్తాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం మండలంలోని తపాలాపూర్ గ్రామానికి యూరియా లారీ లోడ్ వచ్చింది. అయితే ఏడు గంటలు అయినా తమకు ఒక్క బస్తా కూడా అందలేదని గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే పొన్కల్ పిఎసిఎస్ వద్ద యూరియా బస్తాల కోసం వెళ్తే రెండు ఎకరాలకు కలిపి ఒక్క బస్తా మాత్రమే ఇస్తున్నారని ఇది సరిపోదని వారు ఆవేదన చెందుతున్నారు. రెండు ఎకరాలకు రెండు యూరియా బస్తాలు ఇస్తే తప్ప దిగుబడి రాదని రైతు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండడం సరికాదని రైతు సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు కొండ గొర్ల లింగన్న అన్నారు.ప్రభుత్వాలు స్పందించి రైతులకు సరిపడా యూరియా బస్తాలు ఇవ్వాలని ఆయన కోరారు.

# సార్వజనిక్ గణేష్ వద్ద ఎస్పీ పూజలు

–ఎస్పీని సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు



ముధోల్:02సెప్టెంబర్ (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని రామ మందిర్ లో ప్రతి ష్ఠించిన సార్వజనిక్ గణేష్ వద్ద ఎస్పి జానకి షర్మిల మంగళవా రం పూజలను చేసి హారతి కా ర్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అ ధ్యక్షులు రోళ్ల రమేష్ ఆధ్వర్యం లో ఎస్పీని ఘనంగా శాలువా తో సన్మానించారు.ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శో భయాత్ర ప్రశాంతమైన వాతావ రణంలో జరుపుకునేల చూడా లన్నారు.గణేష్ నిమజ్జన ఉత్స వాలు భక్తిశ్రద్ధలతో జరుపుకో వాలని ఉత్సవ కమిటీసభ్యుల కుతెలియజేశారు.అనంతరం ఏఎస్పీ అవినాష్ కుమార్,సీఐ మల్లేష్, ఎస్సై పెర్సిస్ లను ఉ త్సవ కమిటీ సభ్యులు సన్మా నించారు.ఈ కార్యక్రమంలో ఉ త్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ధర్మపురి సుదర్శన్, అధ్యక్షులు రోళ్ల రమేష్, ఉపాధ్యక్షులు తా టివార్ రమేష్,జీవన్,బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోత న్న, గ్రామభివృద్ధి కమిటీ అధ్యక్షులు విట్టల్,కోశాధికారి వెంకటేష్, నాయకులు మోహ న్ యాదవ్ ,కిషన్ పటే ల్,పతంగి కిషన్ ,లవన్ తోపాటు తదితరులు పాల్గొ న్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా "రాధాక్రిష్ణ చారిటబుల్ ట్రస్టు"

–కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్

తెలంగాణ పత్రిక ( కల్వకుర్తి ప్రతినిధి)

కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ముందుగా మండలంలోని కొండ్రిగాని బోర్డ్ తండాలో ఇటీవల మృతి చెందిన సభావత్ భీమ్లి కుటుంబాన్ని పరామర్శించి ట్రస్టు ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించగా మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్ 10,500 రూపాయల ఆర్థిక సాయం అందించారు.అనంతరం సలార్పూర్ గ్రామంలో



సోమవారం మృతి చెందిన జంగయ్య కుటుంబాన్ని పరామర్శించి. అనంతరం జంగయ్య భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జంగయ్య కుటుంబానికి ట్రస్టు ద్వారా ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన నెనావత్ లక్కీ కుటుంబాన్ని పరామర్శించి ట్రస్టు ద్వారా 5 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి



పంతు, మాజీ ఎంపీటీసీ ప్రియా రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు ,మాజీ వార్డు సభ్యులు బాబా శ్రీను నాయకులు హరిచంద్ శ్రీను మున్యా బాలు పాండు తావు వెంకటయ్య చంద్రు బావోజి సేవ్య వెంకటేష్ శరత్ వినోద్ గణేష్ నరేష్ నాజం లక్య రమేష్ సిలారి శ్రీధర్ గోబ్రు మున్యా చందు నాయకులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

–మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి

మంగపేట,సెప్టెంబర్ 02(తెలంగాణ పత్రిక)

ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనమేరకు, మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి మాట్లాడుతూ.ఉమ్మడి రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 1978లో కాంగ్రెస్ పార్టీ పులివెందుల



నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడిగా గెలిచి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు.1980 నుంచి 1983 వరకు గ్రామీణాభివృద్ధి, ఎక్సైజ్, విద్య వంటి మంత్రి పదవులను నిర్వహించారు.2004లో ఆయన ప్రారంభించిన "పాదయాత్ర" ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక కీలక ఘట్టంగా నిలిచిపోయింది. ఈ పాదయాత్రతో వైఎస్సార్ అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలకు చేరువయ్యారు.2009 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించి, రెండవసారి ముఖ్యమంత్రి అయ్యారు. పావల వడ్డీ, ఔటర్ రింగ్ రోడ్,108,పెన్షన్ లు, రైతు రుణమాఫీ ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలతో ప్రజలకు దగ్గరై ఎన్నో సంక్షేమాలతో ప్రజల మనసును గెలుచుకున్న గొప్ప నాయకుడు,పేదల కోసం సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేశారు.సెప్టెంబర్ 2, 2009న, చిత్తూరు జిల్లాలో పర్యటిస్తుండగా ఆయన ప్రయాణించిన హెలికాప్టర్ నల్లమల అడవుల్లో కూలిపోవడంతో మరణించడం కాంగ్రెస్ పార్టీ కి ఉమ్మడి రాష్ట్రాల ప్రజలకు తీరని లోటు, ప్రజల గుండె చప్పుడైన ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు హాజరు అయ్యారు..

# గణేష్ శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలి

– జిల్లా ఎస్పీ జానకి షర్మిల

ముధోల్, 02సెప్టెంబర్(తెలం గాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో గణేష్ నిమజ్జన శోభయాత్రను ప్రశాంతంగా శాంతి యుతంగా జరుపుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. మంగళవా రం మండల కేంద్రమైన ముధోల్ లో జిఎం గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గణేష్ శోభయాత్ర కోసం 200 మంది పోలీసులచే పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.గణేష్ నిమజ్జనం శోభయాత్రలో పోలీస్ సిబ్బందికి పలు సలహాలు సూచన లను ఎస్పీ అందజేశారు. పోలీసులు శాంతి భద్రతలను కాపాడడం ప్రధాన కర్తవ్యమని, పోలీస్



సిబ్బంది తమ తమకు కేటాయించిన ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించా రు. గణేష్ శోభాయాత్రలో పాల్గొనే భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ రూ ట్ మ్యాప్ ప్రకారం శోభయాత్ర సాఫీగా కొనసాగే విధంగా చూడా లన్నారు. శోభాయాత్ర మార్గాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా బారికేడింగ్, ట్రాఫిక్ డైవర్షన్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నూ పోలీసు విభాగం తరపున బల మైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ముధోల్ గ్రామంలో ముఖ్య రహదారులపై ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేస్తూ, ప్రత్యేక పోలీసు బృందాలను నియమించిన ట్లు పేర్కొన్నారు.శాంతి భద్రతల భం గం కలిగించే ఎటువంటి సంఘట నలుజరగకుండా సమన్వయంతో, ఓపికతో పని చేయాలన్నారు.గణేష్ శోభా యాత్ర రూట్‌ను పరిశీలించి, అవసరమైన సూచనలు పోలీసులకు అందజేశారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,క్రైం సా ఏఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన , సీఐ, ఎస్సైలు పోలీసు సిబ్బం ది పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘం మంగపేట మండలం నూతన కమిటీ ఎన్నిక

–అధ్యక్షులు..ఎంపెల్లి వీరాస్వామి

–ప్రధాన కార్యదర్శి..బోడ రామచంద్రం

మంగపేట, సెప్టెంబర్ 02(తెలంగాణ పత్రిక)

అంబేద్కర్ సంఘం మంగపేట మండలం ప్రధాన కార్యదర్శి బాసారి కాని హరికృష్ణ అధ్యక్షుతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రనానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సన్న హాజరై మాట్లాడతూ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి. ఆర్. అంబేద్కర్ ఆశ్యాలను, సిధానతాలను ముందుగాకు తీసుకువెళలని అంబేద్కర్ సంఘాలను రాష్ట్రము లోని అన్ని గ్రామాలలో బలోపార్థం చేయాలనే ఉద్దేశం తో అంబేద్కర్ కమిటీలను నిర్మాణం చేయడం జరుగుంతుందని తెలియజేయండి



జరుగుతుంది. అందులో భాగంగానే మంగపేట మండలంలోన్ అంబేద్కర్ సంఘం మండలం కమిటీ మరియు సబ్ డివిజన్ కన్వీనర్ మరియు జిల్లా కన్వీనర్ లను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అతిథులుగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికారం ప్రతినిధి తూముల సాధానందం,రాష్ట్ర నాయకులు జంగిలి భాస్కర్, జిల్లా కన్వీనర్ కనకం దేవదాసు మరియు మంగపేట మండల అంబేద్కర్ సంఘం వ్యవస్థాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపెల్లి సమ్మయ్య, గంగర్ల రాజారత్నం, పళ్ళికొండ యాదగిరి, విగ్రహం ధాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు,ఎస్సీ ఎస్టీ మనిటర్ సభ్యులు జన్ను రవి, మురుకుట్ల నరేందర్, రాజునాయక్ మాజీ సభ్యులు రాజమళ్ళ సుకుమార్ ముత్యాలు, ఎదురుగట్ల రామస్వామి, బసరికాని నగార్జున,అంబేద్కర్ సంఘం సలహాధార్లు పూజారి సురేందర్, మైల జయరాం రెడ్డి, బండ జగన్ మోహనరెడ్డి, అయ్యోరి యా నయ్య ముత్తినేని ఆది, ఎదురుగట్ల రామస్వామి, నాగేశ్వరావు, పాయం రమేష్, కల్తీ మధు,కొమరం బాలయ్య,నైనారాపు కేశవులు భాస్కర్, రవి మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి ఎల్లన్న, గజర్లరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన సేవలు

– డీసీహెచ్ఎస్ సురేష్

ముథోల్,02 సెప్టెంబర్(తెలంగాణ పత్రిక):



ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగై న సేవలు అందించేందుకు కృ షి చేస్తామని సూపరింటెం డెంట్ఆఫ్ జిల్లా హెడ్క్వార్టర్ (డీసీహెచ్ఎస్) సురేష్ అన్నా రు. మంగళవారం ముథోల్ లో ని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించా రు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిష నర్ ఆదేశం మేరకు భారీ వర్షా ల నేపథ్యంలో ఆసుపత్రిలో జ రిగిన నష్టాన్ని ఉన్నతాధికా రులకు నివేదికలు పంపిస్తామ ని తెలిపారు. అలాగే పాత బిల్డింగ్ లో అవసరమైన మర మ్మతులకు పంచాయతీరాజ్ శాఖ ద్వారా అంచనా వేయించి మరమ్మత్తులు చేపించే విధం గా చూస్తామన్నారు. అలాగే జిల్లాలో 20 డెంగ్యూ కేసులు నమోదైనట్లు గుర్తించామని వివరించారు.వారికి పూర్తి స్థా యి చికిత్స అందించినట్లు తెలి పారు. దీంతో పాటు నూతనం గా నిర్మించే ప్రభుత్వ ఆసుపత్రి ని పరిశీలించి పనులపై జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించి త్వరలోనే పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకునేందు కు ప్రయత్నిస్తామని హామీ ఇ చ్చారు. ఈయన వెంట ముథో ల్ సూపరింటెండెంట్ డా. అని ల్ జాదవ్ తో ఆరోగ్య సిబ్బంది తో పాటు తదితరులు ఉన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## రైతులకు యూరియా అందించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో

**వెంకటాపురం( తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 2:**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భద్రాచలం (టు) భూపాలపట్నం ప్రధాన రహదారిపై బైఠాయించి గంటల తరబడి రాస్తారోక నిర్వహించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రోడ్లమీద నిలబెడుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లే పాత రోజులు తీసుకొస్తానని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పిన మాట వాస్తవమైంది ఎందుకంటే గత ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కూడా రైతు షాప్ కు వెళ్లి లైన్ లో నిలబడి యూరియా బస్తాల కొరకు వేచి ఉన్న దాఖలాలు లేవు కానీ ముందుచూపు లేని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత యూరియా బస్తాల కొరకు తెలంగాణ రాష్ట్రం అంతట ప్రైవేటు షాపుల్లో మరియు ప్రభుత్వ అనుసంధానమైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ముందు యూరియా బస్తాల కొరకు తెల్లవారుజామున మూడు గంటలకే వెళ్లి లైన్లో నిలబడి తిండి తిప్పలు లేకుండా రైతులు చెప్పులను లైన్లో పేట్టి పొద్దంతా ఎండలో నిలబడి ఉంటే తప్ప యూరియా బస్తా దక్కే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ 10 సంవత్సరాల పరిపాలన హయాంలో వ్యవసాయ సీజన్ కు మూడు నెలల ముందే రైతులకు కావలసినన్ని యూరియా మందు బస్తాలు రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకు నిల్వ ఉంచేది ముందు చూపు లేని రేవంత్ రెడ్డి పాలన వల్ల ఇవాళ రైతులు రోడ్లపై మందు బస్తాల కొరకు క్యూ





లైన్ లో నిలబెడితే గాని మనిషికి రెండు బస్తాలు వచ్చే పరిస్థితి లేదు. ఆనాడు కెసిఆర్ గారి ప్రభుత్వంలో నిబంధనలు లేవు ఎన్ని బస్తాలంటే అన్ని బస్తాలు రైతులకు అందించిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని తెలియజేశారు. ఇంకో విషయం ఏమిటంటే తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిలాగా మారినటువంటి కాలేశ్వరం ప్రాజెక్టు గత ప్రభుత్వం కేసీఆర్ హయంలో నిర్మాణం చేపట్టి తెలంగాణ రాష్ట్ర మంతట కాలేశ్వరం నీళ్లతో మంచినీటి సౌకర్యం వ్యవసాయ భూములకు మూడు పంటలకి సాగునీటి సౌకర్యం తీర్చి పెట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తుంది. కాలేశ్వరం మొత్తం మీద ప్రాజెక్టు ఒక మూడు పిల్లర్లు చిన్నగా కొంచెం కుంగిపోవడంతో అదేదో అక్కడ పెద్దగా ఏదో జరిగిపోతుంది కూలిపోతుంది అని రాద్ధాంతం చేస్తుంది కూలిపోయే ప్రాజెక్టు అయితే గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం 10 లక్షల క్యూసెక్కుల నీరు వరదలను తట్టుకొని నిలబడి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సాగునీటి తాగునీటి కష్టాలను తీర్చిన ఏకైక ప్రాజెక్టు కాలేశ్వరం ప్రాజెక్టు అనే విషయం మర్చిపోకూడదు. ఇకనైనా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారిని బదనం చేయడం కొరకు కాలేశ్వరం ప్రాజెక్టులో నీళు నింపకుండా వృధాగా లక్షల క్యూసెక్కుల నీరుని ఏపీ ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో కుమ్మక్కై దిగువన ఉన్నటువంటి రాష్ట్రానికి నీటిని విడుదల చేస్తున్నారు. ఇటువంటి విషయాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ తర్వాత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే గుణపాఠం చెప్పి గద్దె దించే రోజులు ముందున్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పురి లక్ష్మీనారాయణ గారు, మలిదశ ఉద్యమ నాయకులు సిడెం రవికుమార్, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి డర్ర దామోదర్, మాజీ సర్పంచులు పూనెం శ్రీదేవి, పూజారి ఆదిలక్ష్మి, తురస సూరిబాబు, మాజీ ఎంపీటీసీ సాంబశివరావు, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చెరుకూరి సతీష్, గడ్డం వివేక్, బట్ట నాగేంద్రబాబు, రామెల్ల మోహన్ రావు, బేగా సాంబశివరావు, గుండారపు పోతురాజు, తోట ప్రశాంత్, సతీష్, మాజీ మహిళా అధ్యక్షురాలు జానకమ్మ, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిట్టిబాబు, కొప్పుల వినోద్, యూత్ అధ్యక్షులు నాని, నామణ సాయి, తుమ్మ రామకృష్ణ, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మార్చాలలో వైఎస్ఆర్ కు ఘన నివాళులు

**-జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామోద్దీన్..**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో వైఎస్ఆర్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నేతలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్ఆర్ సహా ఆయన జీవితకాలంలో అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను పట్ల గౌరవ భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి భారత రాజకీయాలలో స్ఫూర్తిదాయక వ్యక్తిత్వం అని అభివర్ణించారు.కాంగ్రెస్ నాయకులు వైఎస్ఆర్





ముఖ్యంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో చూపించిన కృషిని గుర్తుచేసి, ఆ ఆశయాలను నెరవేర్చడం అత్యంత ముఖ్యమైన బాధ్యతగా భావిస్తున్నారు. వైఎస్ఆర్ మాతృకలో ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం ద్వారా వైఎస్ఆర్ విజయవంతమైన పాలన గురించి కొత్త తరాలకు తెలియజేయడం, వారి స్ఫూర్తితో దేశ సేవలో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ మాతృకలు మరింత బలోపేతం కావాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీసీసీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామోద్దీన్, మాజీ జడ్పీటీసీ హరిదాసు,మాజీ ఎంపీటీసీ జలాల్,సీనియర్ నాయకులు తలసాని లక్ష్మారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు యడ్మ శేషిరెడ్డి, శ్రీధర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,శ్రీశైలం,దున్న భాస్కర్, పోతే రవి,యాదయ్య,జంగయ్య గౌడ్,రాంరెడ్డి,మేకల కురుమయ్య, జీడిగే రాంరెడ్డి,యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా మేకల స్వామి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**దేవరుప్పుల,సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక):**

మండలంలోని కడవెండిలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి, సామాజిక న్యాయానికి అంకితభావంతో పని చేసిన గొప్ప



నాయకుడని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఆయన తీసుకువచ్చిన అభివృద్ధి పథకాలు, ప్రజల పట్ల ఉన్న సహానుభూతి ఆయనను ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిపినవని వారు వివరించారు. ఈ సందర్భంగా ఆయన ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్, జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, బీసీ సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, ఓడపల్లి రవి, మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, బానోతు రామచంద్రు, ఉప్పల ఉప్పలయ్య, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు కొంగరి ఉమేష్, సంపత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాల మండల స్థాయి క్రీడలు ఈ నెల 9న ప్రారంభం

**-ఎస్.జి.ఎఫ్. మండల కమిటీ చైర్మన్, ఎంఈఓ శ్రీనివాస్**

**కొడిమ్యాల, సెప్టెంబర్ 02: తెలంగాణ పత్రిక.**

కొడిమ్యాల మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్.) 14, 17 సంవత్సరాల లోపు బాలబాలికల క్రీడా ఎంపిక పోటీలు సెప్టెంబర్ 9 నుంచి 11వ తేదీ వరకు జరగనున్నాయి.ఈ విషయాన్ని ఎస్.జి.ఎఫ్. మండల కమిటీ చైర్మన్, ఎంఈఓ అయిత శ్రీనివాస్ కన్వీనర్, పీడీ బూట్ల రాజామల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.?జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ పోటీలు నిర్వహించబడతాయి.అండర్-14, అండర్-17 బాలబాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్, మరియు అథ్లెటిక్స్ విభాగాల్లో ఎంపికలు ఉంటాయి. ముఖ్యమైన వివరాలు: వయస్సు నిబంధనలు: అండర్-14: 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్నవారు,1-1-2012 తర్వాత జన్మించి ఉండాలి.అండర్-17: 1-1-2009 తర్వాత జన్మించి ఉండాలి.



బరువు నిబంధనలు:

అండర్-14: బాలికలు 48 కిలోలు, బాలురు 51 కిలోలు మించకూడదు.అండర్-17:బాలబాలికలు 55 కిలోలు మించకూడదు.పోటీల తేదీలు సమయం:

సెప్టెంబర్ 9: ఉదయం 9:30 గంటల నుండి అండర్-14, 17 బాలబాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్ ఎంపికలు. సెప్టెంబర్ 10: అండర్-14, 17 బాలురకు కబడ్డీ,కోకో, వాలీబాల్ ఎంపికలు.సెప్టెంబర్ 11: అండర్-14, 17 బాలబాలికలకు అథ్లెటిక్స్ ఎంపికలు. ఈ క్రీడల్లో జిల్లా పరిషత్, మోడల్ స్కూల్, కేజీబీవీ, ప్రభుత్వ .ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చు.?ఎంపికల్లో పాల్గొనే విద్యార్థులు తమ పుట్టిన తేదీ మరియు చదువు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని అధికారులు తెలిపారు. మరిన్ని వివరాలకు ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజామల్లయ్యను 9441431287 నంబర్‌లో సంప్రదించవచ్చు.

## పద్మశా లి గణేష్ మండలి లో కుంకుమ పూజల కార్యక్రమం



**భీమారం సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక:**

భీమారం మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీలోని వినాయకుని వద్ద భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి , మహిళలు కుంకుమ పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాదారు ఎల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 2.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో బట్టు ఎల్లమ్మ మాదారు అనారోగ్యం వలన చనిపోయారు వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు సొంత నిధులు అందజేసిన రాష్ట్ర బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులు సి.ఎన్.రెడ్డి ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాస్ బండారి నరసింహారెడ్డి జినుకల దానయ్య చిట్టేడి దామోదర్ రెడ్డి పోలేపాక చెమ్మయ్య పోలేపాక చంద్రయ్య చిలకమర్రి కనకాచారి బండి రవి ఆవుల బిక్షపతి ఆవుల స్వామి ఆవుల సత్యనారాయణ ఓరుగంటి రామచంద్రం ఆవుల అంజయ్య జినుకల వెంకటేశం మర్రి నాగరాజు ఎలిమినేటి వెంకటేశం వేముల చిన్నట్టయ్య బోగారం యాదయ్య బోగారం లక్ష్మయ్య భోగారం దాసు జినుకల మహేష్ పాక నవీన్ కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

## నిజం షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల పెండింగ్ వేతనాలు ప్రభుత్వం చెల్లించాలి



**తెలంగాణ దినపత్రిక. సెప్టెంబర్ 2:**

బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల పెండింగ్ వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించి, ఎన్నికల సమయంలో ఫ్యాక్టరీని పూన ప్రారంభిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. నిజాం షుగర్ ఫ్యాక్టరీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్లూరి శ్రీనివాస్ అన్నారు.బోధన్ స్థానిక శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలకు స్పందించి కార్మికుల పెండింగ్ వేతనాల చెల్లింపునకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరినారు. లేని పక్షంలో బోధన్ నిజం సుగర్ ఫ్యాక్టరీ యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు. షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభం పై కార్మికులను, రైతులను మోసం చేస్తే సహించేదిలేదని ఫ్యాక్టరీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్లూరి శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్లూరి శ్రీనివాస్, బోధన్ యువత సభ్యులు గంధం రాజేష్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరివెసు సంతోష్ కురుమ, కార్మిక సంఘం నాయకులు రవిశంకర్ గౌడ్,,బీఎస్పీ బోధన్ అసెంబ్లీ ఇంచార్జ్ నీరడి రవి , బిజెపి నాయకులు కందికట్ల వాసు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు జూనైద్, బారసా నాయకులు ప్రవీణ్ జాదవ్, నాగరాజు జిల్లా కన్వీనర్ (AISB), బారసా నాయకులు మహ్మద్ షైక్, ఎం.డి. మోసిన్ జిల్లా కన్వీనర్ (AIFDS), మీసాల నాగేష్ బోధన్ డివిజన్ కన్వీనర్ (TGVP) తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 2:**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మాదారు ఎల్లమ్మ గారు అకస్మాత్తుగా మరణించడం జరిగింది . ఈ విషయం తెలుసుకున్న తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షులు, యాదవ సంఘం అధ్యక్షులు,కసిర బోయిన లింగయ్య యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి సొంత నిధులు5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలె పాక చెమ్మయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ కసిరా బోయిన నరసింహ యూత్ కాంగ్రెస్ లీడర్ మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
తెలుగు దిన పత్రిక

# కాంగ్రెస్ అంటేనే మోసపూరిత ప్రభుత్వం



కొడకండ్ల సెప్టెంబర్ 2 ( తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ అంటేనే మోసపూరిత ప్రభుత్వమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిబిఐ అక్రమ కేసును ఖండిస్తూ కొడకండ్ల చౌరస్తా ధర్నాలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అసమర్ధపాలనలో కాలళేశ్వరం పైన కుట్ర చేస్తోందన్నారు. కాళేశ్వరమంటే 3 బ్యారేజ్ లు, 15 రిజర్వాయర్లు, 21పంప్ హౌస్ లు ,203 కిలోమీటర్ల సొరంగం,1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్,141 టీఎంసీల నీటినిల్వ స్టోరేజ్ అని వివరించారు.ఇంత పెద్దప్రాజెక్టులో ఒక్క బ్యారేజీలోని 3పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్ట్ పోయినట్టా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో మిషన్ భగీరథ నీళ్ళు ఎక్కడివని అని నిలదీశారు.కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డనే కాదని అది అందులో ఒక భాగమన్నారు. కాళేశ్వరంపైన కాలయాపన చేసి మొత్తం గోదావరి జలాలను ఆంధ్రకి తీసుకెళ్లే కుట్ర జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాళేశ్వరాన్ని సిబిఐకి అప్పజెప్పడం అంటే ఈ ప్రాజెక్టును ఎండబెట్టడమేనని ఎద్దేవా చేశారు. కేంద్రంలో రాహుల్ గాంధీ సీబీఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే ఇక్కడేమో రేవంత్ రెడ్డి సిబిఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అనేది ఒక పెద్ద నాటకమని అన్నారు.కాళేశ్వరం మొత్తం 94 వేల కోట్ల ఖర్చు అయితే ఒక లక్ష కోట్లు అవినీతి అనడానికి సిగ్గుపడాలి న్నారు. మేడిగడ్డకు సుమారుగా 150 నుండి 200 కోట్ల రిపేరు ఖర్చు అవుతుంది అది కూడా మేడిగడ్డ నిర్మించిన కంపెనీనే భరిస్తుందని చెప్పినా ఎందుకు రిపేరు చేయటంలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. అసెంబ్లీలో మా బీఆర్ఎస్ పార్టీ నాయకులు అడిగిన ఏ ఒక్క ప్రశ్నకు అయినా సరిగ్గా సమాధానం చెప్పలేక సి.బి.ఐకి అప్పచెప్పారని ఎద్దేవా చేశారు. ఘోష్ కమిషన్ కూడా రిపేర్ చేయాలి అని చెప్పిందని అంటే దానర్థం ఒక్క బ్యారేజ్ రిపేరు చేస్తే మిగతా ప్రాజెక్టు అంత బాగుందనే కదా అర్థమని నిలదీశారు. తెలంగాణ తెచ్చుకుందే నీళ్ల కోసమని అలాంటిది ఇప్పుడు అదే నీళ్ళు ఆంధ్రాకి తరలిస్తూ మనం గోసపడే రోజులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.నాడు కేసిఆర్ రైతులకు యూరియా బస్తాలు ఇస్తే నేడు రేవంత్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు బస్తాలు మోసుకుపోతుండని ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సింధె రామోజీ,నాయకులు ధరావత్ అభిమాన్ గాంధీనాయక్, పేరం రాము, ధీకొండ వెంకటేశ్వరరావు, ఎండీ షన్న, దేశగాని సతీష్, భూక్యా సోమాని , స్థానిక నాయకులు ,కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు.

## తుమ్మల నరసయ్య సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ అందజేత



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 2:

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో బుట్టు ఎల్లమ్మ, ( మాదారి) మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల శ్రీనివాస్, బండారు నరసింహారెడ్డి, ఆవులసత్యనారాయణ వలిగొండ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, అరూరు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండారు మైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, ఆవుల అంజయ్య, కసర బోయిన నరసింహ, మర్రి నాగరాజు, వెలిమినేటి వెంకటేశం,వేముల నరసింహ, భోగారం ఎల్లయ్య, బోగారం లక్ష్మయ్య వేముల చిన్న ఎట్టయ్య తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## మండల ఫైనల్ ఓటర్ జాబితా విడుదల చేసిన ఎంపీడీవో



తుర్కపల్లి ,సెప్టెంబర్ 2( తెలంగాణ పత్రిక)

గ్రామపంచాయతీ ఎలక్షన్లో 2025 కు సంబంధించి తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీలోని 266 వార్డులకు ఎన్నికల నిర్వహణకై గ్రామపంచాయతీ ఫైనల్ ఓటర్ జాబితాను ఎంపీడీవో లెంకల గీతారెడ్డి మంగళవారం విడుదల చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నందు ఆమె మాట్లాడుతూ 266 పోలింగ్ స్టేషన్లో 27,977 ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 13,846,మహిళలు 14,131 మంది ఉన్నారని, తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీల్లో కూడా ఫైనల్ ఓటర్ లిస్ట్ విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దంతూరి వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ జె. వినోద్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అనంతరెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్, కార్యాలయ సిబ్బంది ఇమ్రాన్, ప్రసన్న పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హార్దిక సహాయం





వెంకటాపురం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 2 :

నిరుపేద కుటుంబాలను పరామర్శించి ఆరోగ్య ఖర్చుల నిమత్తం 6500 రూపాయలు. 50 కేజీల బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు వెంకటాపురం మండల జాతీయ బిసి సంక్షేమ సంగం కార్యదర్శి బట్ట నాగేందర్ అధ్యర్యంలో వీరభద్రవరం గ్రామం వెంకటాపురం మండలం ములుగు జిల్లా లో గత సంవత్సర కాలంగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతు. ఉండటానికి సరైన ఇల్లు కూడా లేక ఇబ్బంది పడుతున్న.కాసుల ఉదయ కి. మరియు పెద్దల లక్ష్మయ్య కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం కుటుంబ సభ్యులకు 6500 రూపాయలు. 50 కేజీల రైస్ బ్యాగ్. అందజేసి.నీరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు.సోలం సుధాకర్, మాసాని మంగమ్మ. కొక్కురి పుల్లమ్మ. మడకం నాగమ్మ. కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సోలం సతీష్, బంద రాములు, పొనగంటి కృష్ణారావు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు.ఎక్కిపోయిన సాయికిరణ్, దర్రాజు గురుమూర్తి. మంచెర్ల నరేష.బట్ట పురుషోత్తం. బంద శ్రీకాంత్. కొప్పుల ప్రసాద్. కుంట సందీప్. కుంట సంపత్. బట్ట రాంబాబు. కుంట నరసింహారావు. సోలం నాగేశ్వరరావు. మాసాని నాగేశ్వరరావు. కొక్కురి కిషోర్. మంచెర్ల వెంకటేశ్వరరావు.మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



ముధోల్, 02సెప్టెంబర్(తెలంగా ణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభి మానులు మంగళవారం 54 వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందు గా గణేష్ నిమజ్జన శోభ యాత్రను ప్రారంభించి పవర్ స్టార్ అభిమాని అంజిగౌడ్ ఆధ్వర్యంలో తెలుగు ప్రజ ల అభిమాన నటుడు, జన సేన అధినేత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 54వ జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా వినాయక నిమజ్జనంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఫ్లకార్డు లను పట్టుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం అభిమానులు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు బబ్లు గౌడ్, సాయిబాబా గౌడ్, సంజు, శ్రీనివాస్ గౌడ్, కిరణ్,చందు గౌడ్, తదితరులు ఉన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు






తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 02 :-

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పేద ప్రజల అభివృద్ధికై ఎల్లవేళలా కృషి చేస్తారని శ్రీ అంజనీపుత్ర సేవా సమితి జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ అనిల్ కుమార్ అన్నారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జనసేన పార్టీ నాయకులు మరియు శ్రీ అంజనీపుత్ర సేవా సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసి అక్కడే కేకును కట్ చేసి అభిమాన నాయకుడి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన చేస్తున్న సేవలను ప్రజల వద్దకు తీసుకు వెళ్తూ ప్రజాసేవలో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎప్పుడు ఉంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అంజనీపుత్ర సేవా సమితి అధ్యక్షులు అనిల్ కుమార్, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, పవన్ కళ్యాణ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జక్కుల కార్తీక్ అభిమానులు నాయకులు సందీప్, వినయ్, రవితేజ, సంతోష్, వివేక్, లోకేష్, రాము, రవి, ప్రవీణ్, అక్షయ్, కార్తీక్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యార్థులు బాగా చదువుకోవాలి

జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక)



ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యార్థులు బాగా చదువుకోవాలని జన్నారం మండలంలోని పాత పొన్కల్ గ్రామ ప్రముఖులు కోరారు. ఆ గ్రామానికి చెందిన శ్రీనిధి బాలికల జడ్పీ పాఠశాలలో చదివి టెన్త్ లో 558 మార్కుల తెచ్చుకొని బాసర ఐఐటీలో సీటును సాధించారు. దీంతో శ్రీనిధిని సిద్ధి వినాయక గణేష్ మండలి ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు పాత బాలరాజు, తాళ్లపెల్లి గంగాధర్, మర్రిపెల్లి శేఖర్, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ చేవెళ్లలో ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలపట్ల కృతజ్ఞతలు..మైనార్టీ కాంగ్రెస్ నేత ఎస్ కే జాన్ పాషా



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

దేశ చరిత్రలో గొప్ప నాయకుడుగా గుర్తింపు పొందుతున్న మహోన్నత నేత భావి భారత కాబోయే ప్రధాని లోక్సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారు ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయటం అభినందనీయమని డివిజన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత ఎస్ కే జాన్ పాషా మంగళవారం తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.తెలంగాణ రాష్ట్రంలోని చేవెళ్ల లో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహరి బహిరంగ సభలో లక్షలాదిమంది సాక్షిగా జాతీయ కాంగ్రెస్ పార్టీ నేతశ్రీ రాహుల్ గాంధీ మాట ఇచ్చిన ప్రకారంఈనాడు కాంగ్రెస్ పార్టీ వారిచ్చిన మాటకి కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇతర క్యాబినెట్ మంత్రుల నేతృత్వంలో నిండు అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసి బీసీలకు న్యాయం జరిగే విధంగా 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ రాజకీయాల్లోనూ అన్ని విధాల బీసీలకు న్యాయం జరిగే విధంగా తీర్మానం చేయటం ఇది ఒక సాహసపీతమైన నిర్ణయంగా పాషాభి వర్ణించారు.దశాబ్దాల చరిత్ర కలిగినటువంటి కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి బీసీలు అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకి నమ్ముకొని కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నారని ఆనాడు ఇందిరా గాంధీ జోహార్ లాల్ నెహ్రూ దివంగత రాజీవ్ గాంధీ పీవీ నరసింహారావు ఎందరో మహనీయులు బీసీలకు పెద్దపీట ఏసి ఆనాడు కాంగ్రెస్ పార్టీలో బీసీలను అన్ని రంగాలలో పదవులను అప్పగించి పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని సందర్భంగా గుర్తు చేశారు.అదే స్ఫూర్తితో ఈ దేశానికి కాబోయే భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ ఎన్నో త్యాగాలు చేసి ఆనాడు ప్రధానమంత్రి పదవి కూడా అవకాశానికి వచ్చినా కూడా తిరస్కరించి తన కష్టపడి సాధించుకున్నటువంటి ప్రధానమంత్రి పదవి కోసమే నిరంతరం కష్టపడుతూ ప్రజా సమస్యలతో పాటు ఎన్నో దేశ చరిత్రలో చేయనటువంటి పోరాటాలు పాదయాత్రలు చేసి ప్రజల మధ్యకి వెళ్లి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందుతున్న విషయాన్ని సందర్భంగా జాన్ పాషా తెలియజేశారు.రానున్న కాలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సర్పంచులు జడ్పిటిసిలు ఎంపీటీసీలు మున్సిపాలిటీలు కార్పొరేషన్ లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు ఇరివిగా అందుతున్నాయని అందుకు ప్రజలు ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయ డంకా మోగించి గెలిపించుకుంటారని చెప్పారు.ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి బీసీ డిక్లరేషన్ 42% రిజర్వేషన్ను గ్రామీణ ప్రాంతాల నుండి మండల ప్రాంతాల నుండి నియోజకవర్గ ప్రాంతాల నుండి జిల్లా కేంద్రాల వారికి కూడా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీని రానున్న కాలంలో తిరుగులేని శక్తిగా నిలవాలని వారు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల తో పాటు ఓసి లోని పేదవర్గాలకు అనేక పథకాలు అందిస్తున్నటువంటి ఘనత కాంగ్రెస్కే దక్కుతుందన్నారు.రానున్న కాలంలో రాష్ట్ర రెవిన్య గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషిచేసి ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పన కూడా తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని జాన్ పాషా తెలియజేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

**-బీసీ రిజర్వేషన్ 42% చరిత్రలో నిలిచిపోయే ఘట్టం**

**-ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**

యాదాద్రి జిల్లా తుర్కపల్లి,సెప్టెంబర్ 2( తెలంగాణ పత్రిక)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం పట్ల కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య ల ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం



రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం రాహుల్ గాంధీ మాట ఇచ్చారని, దానిని ముఖ్యమంత్రి ఆమోదించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. అనంతరం సంబరాలు నిర్వహించి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకని వెంకటేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు పనగట్ల సుదర్శన్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, సీనియర్ నాయకులు ఎలగల వెంకటేశ్వర్లు, గడ్డమీది నిఖిల్ గౌడ్ ,సోమల వెంకటేష్, మారగోని ప్రవీణ్, పవన్, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గఇంచార్జికాలేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు

ములుగు తెలంగాణపత్రిక సెప్టెంబర్ 2,(జిల్లా బ్యూరో)

మంగళవారం రోజున బిఆర్ఎస్ నాయకులతో కలిసి పోస్ట్ ఆఫీస్ నుంచి ర్యాలీగా వెళ్లి జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాలేశ్వరం విచారణ పేరుతో తెలంగాణ అస్తిత్వంపై చంద్రబాబు మోడీలతో కలిసి రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని అన్నారు.తెలంగాణ వరప్రదాయని కాలేశ్వరం ప్రాజెక్టుగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుట్రలు చేస్తున్నారని ఆమె అన్నారు. కాలేశ్వరం విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం,సిబిఐకిఅప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమే. కాలేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేయడం తెలంగాణ సమాజాన్ని మోసం చేసినట్లు లేనని ఆమె పేర్కొన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుతెలంగాణకు గుండెకాయని అలాంటి ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గతంలో ఎస్ ఎల్ బిసిటన్నెల్కుప్పకూలినప్పుడు సుంకిసాలులో సైడ్ వాల్ కూలితే, కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని బడే నాగజ్యోతి గుర్తు చేశారు. పదేండ్ల ప్రగతి ప్రస్థానంలో రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతులో నిలుస్తున్న కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని అణిచివేసే కుట్రలు తెలంగాణ









సమాజం తిప్పి కొట్టాలన్నారు.అదేవిధంగా ములుగు జిల్లాల్లో రైతులకు సకాలంలో యూరియా అందించాలని రైతులు ఇబ్బంది పడుతున్న కూడా నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి సీతక్క పట్టించుకోవడంలేదని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందనీ దీనికి ప్రధాన కారణం సమ్మర్ లో వచ్చే యూరియా రాష్ట్ర ప్రభుత్వం సప్లై చేసుకోకపోగా ఇప్పుడు ఇబ్బందులు ఏర్పడ్డాయని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు.రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని గ్రామాలలో నిలదీయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయరామ్ నాయక్, పోమా నాయక్, భూక్య మురళి, కోగిల మహేష్, ఆకుతోట చంద్రమౌళి, గొర్రె సమ్మయ్య, గరిగే రఘు, బైకాని సాగర్, గండి కుమార్, కవ్వంపల్లి బాబు, దాసరి రమేష్, మెరుగు సంతోష్, మసిపెద్ది సత్యనారాయణ రావు, భూక్య అమర్ సింగ్, మూదం సాగర్, వాంకుడోత్ రాందాసు, దూడబోయిన శ్రీనివాస్, ఇరుప విజయ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పితామహుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి

హుజురాబాద్ సెప్టెంబర్ 02 (తెలంగాణ పత్రిక):

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వైద్యుడిగా సేవలు ప్రారంభించి ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఒక రూపాయికే వైద్యం అందించి పేద ప్రజలకు వైద్యం అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి. 1978 లో రాజకీయాల్లో ప్రవేశించి ఎమ్మెల్యేగా, ఎంపీగా, ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారు. వైయస్సార్"పీపుల్స్ లీడర్"గా



పేరుగాంచారు. జనహక్కులకోసం అతను నియమించిన విధానం, ప్రజలకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉండటం ప్రజాదరణకు పునాది వేసింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలేరామారావు,మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గూడపు సారంగపాణి,కనుమల్ల సంపత్, ఎక్కేటి సంజీవరెడ్డి, కనుమల్ల రామకృష్ణ, వంగ రామకృష్ణ,పెద్ది శివకుమార్, గుడిశాల పరమేశ్వర్, బొమ్మ శ్రీనివాస్, మూడెత్తుల మల్లేష్,



మోతేమహేందర్, మీసా రాజయ్య, మరి వీరారెడ్డి, మేడద తిరుపతిరెడ్డి, మూరెడ్ల రమేష్, గడ్డి శ్రీనివాస్, ఆరే రమేష్ రెడ్డి,భోగం పృథ్వీరాజ్, మంకు ఐలయ్య, జక్కు కుమారస్వామి, మారేపల్లి వేణు, మారెపల్లి వంశీ, మురారి రాజు, తాడెం దిలీప్ పైడిపల్లి దేవేందర్ గాండ్ల వెంకటేశ్వర్లు, జలంధర్ రెడ్డి, భోగం చిరంజీవి, గొట్టే రాజశేఖర్, గూడపు ఓదెలు, ఉప్పుల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా బిఆర్ ఎస్ పార్టీ లో చేరిక



నల్లబెల్లి సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక :

నల్లబెల్లి మండలం లెంకలపల్లి గ్రామ అనుములపల్లెకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు బిఆర్ ఎస్ పార్టీలో చేరిక....కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు, కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ..ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు నిలదీయాలి..నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్న గెలిచిన ఎమ్మెల్యే...20 నెలలుగా నల్లబెల్లి మండలంలోని ఒక్క కొత్త రోడ్డు పనులు ప్రారంభం కాలేదు..గెలిచిన శాసనసభ్యుడు నేను తెచ్చిన రోడ్లను రద్దు చేస్తున్నాడు..రైతులకు సరైన సమయంలో సరిపడా యురియా అందించడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ..రైతులకు బాకీ



ఉన్న రైతు భరోసాను వెంటనే చెల్లించాలి, అసంపూర్తిగా చేసిన రుణమాఫీని తక్షణమే పూర్తి చేయాలి..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ,మాజీ ఎంపీపీలు, క్లస్టర్ బాధ్యులు ,మండల పార్టీ నాయకులు ,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ,గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివంగత నేత. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16.వ.వర్ధంతి



బోధన్ మండలం. సెప్టెంబర్ 2. తెలంగాణ పత్రిక

ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు బోధన్ పట్టణంలోని ఆచనపల్లి బైపాస్ వద్ద బోధన్. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి హాజరై రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కావున. దివంగత నేత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి వైయస్సార్ అని అన్నారు ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ మరియు అన్ని వర్గాల విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడం అభినందనీయం అని అన్నారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వెంట ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హుందన్ బోధన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు పిసిసి డెలిగేట్ గంగ శంకర్ బోధన్ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు సాంబిరెడ్డి. మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మజ శరత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతిరెడ్డి రాజిరెడ్డి ఆచన్ పల్లి ప్రముఖులు విష్ణువర్ధన్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి రామకృష్ణ చింటూ శ్రీనివాస్ రెడ్డి కొండారెడ్డి లక్ష్మారెడ్డి ఇంద్రకరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



తెలంగాణ పత్రిక /సెప్టెంబర్ 2/ అడవిదేవులపల్లి :

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అడవిదేవులపల్లి లో ఘనంగా జరిగాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ ఆధ్వర్యంలో అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రగణంలో కేక్ కట్ చేసి బాణా సంచారణ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ,పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నటువంటి కార్యకర్తకు ప్రమాదవశాత్తు జరగరానిది జరిగితే హాస్పిటల్ నిమిత్తం 50 వేల రూపాయలు మరణం చెందితే 5 లక్షల రూపాయలు వారి కుటుంబానికి అందే విధంగా జనసైనికులకు క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్,కనకయ్య,జానీ పాషా,భార్గవ్,అనీల్,మసూద్ పాషా,బండి ఆది,కరుణాకర్,రాజేష్, బ్రహ్మయ్య,బాలకృష్ణ,శివ,లక్ష్మణ్,శ్రీ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు




కూకట్‌పల్లి సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక):

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మంగళవారం అభిమానులు కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 114 డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కూకట్ పల్లి నియోజకవర్గం కాపు సంఘం సీనియర్ నాయకులు ఎం.భరత్ కుమార్ మాట్లాడుతూ, సినీ అగ్రనటులు పవన్ కళ్యాణ్ అద్భుతమైన నటనతో తెలుగు ప్రజలు, ప్రేక్షకుల అభిమానం చూరగొంటున్నారన్నారు. జనసేన పార్టీ అధినేతగా ఉభయ తెలుగు రాష్ట్రాలకు సేవలందిస్తూనే డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడుసుమల్లి వెంకటేశ్వరరావు, పెద్దసంఖ్యలో పవన్ కళ్యాణ్ అభిమానులు, కాపు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా



కొడకండ్ల సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక):
కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలను మండలంలోని లక్ష్మక్కపల్లి, పెద్దబాయి తండ గ్రామాలకు చెందిన 10మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఎఫ్ఎస్ సీఎస్ డైరెక్టర్ , మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ ఎస్ లో చేరగా ఆయన వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దబాయి తండ గ్రామం కాంగ్రెస్ నుండి పూల్ సింగ్, వాంకుడోత్ స్వామి ,సీనియర్ నాయకులు సురేష్ , టీన , రవి ,సేవియ,ఉపేందర్, రవీంద్ర, రెడ్యా , హాలియాలు బీఆర్ ఎస్ లో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సింధె రామోజీ,నాయకులు ధరావత్ అభిమాన్ గాంధీనాయక్, పేరం రాము, ధీకొండ వెంకటేశ్వరరావు, ఎండీ షన్న, దేశగాని సతీష్, భూక్యా సోమాని , స్థానిక నాయకులు ,కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం
## ఫైర్ ఆఫీసర్ వినోద్ కుమార్



పినపాక,, సెప్టెంబర్ 02(తెలంగాణ పత్రిక):
అగ్ని ప్రమాదాలపై, వాటి నివారణ చర్యల పైన ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఫైర్ ఆఫీసర్ వినోద్ కుమార్ తెలియజేశారు. మంగళవారం పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద అవగాహన ఏర్పాటు చేశారు. వర్తక సంఘం అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో వ్యాపారస్తులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగే తీరును ప్రత్యక్షంగా వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, ఏడూళ్ళ బయ్యారం వర్తక సంఘం సభ్యులు భాస్కర్ రెడ్డి ,రవి, లక్ష్మణ్ , గీదా సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం

**-అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

పరకాల నియోజకవర్గం సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక :



మనుగొండ గ్రామానికి చెందిన ఎంబాడి మల్లేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి సతీమణి అల్లం స్వప్న దేవి అల్లం రెజీనా - మర్రెడ్డి దంపతులు వారి కుటుంబాన్ని పరామర్శించి, 5000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది..... ఈ కార్యక్రమంలో ఎంబాడి పరమేష్, గాడుదుల బొంద్యాలు, పేర్ల ఐలయ్య, కాగిత అశోక్ తుప్పరి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు....

## పొంగులేటీ కార్యాలయం లో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2,ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో:)



డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు ysr గారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించినారు. ఈ కార్యక్రమంలో నాయకులుమద్ది మల్లారెడ్డి దొడ్డ నాగేష్, కొప్పెర ఉపేందర్, ఉమ్మినేని కృష్ణ, ఇమామ్, వంటికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, దేవరపల్లి అనంత రెడ్డి, ఏనిగల్ల నాగేశ్వరావు, మొగిలిచర్ల సైదులు, చల్లరామక్రిష్ణరెడ్డి, తోట ప్రసాద్, కరాటేరాము, తాళ్లూరి రాము, చింతమల్ల గురుమూర్తి, amc డైరక్టర్ భద్రకాళీ,obc ఉపాధ్యక్షులు హారికా నాయుడు, అన్నపూర్ణ, intuc నాయకులు విప్లవకుమార్, జంగిపల్లి ప్రసాద్, నగేశ్ నాయుడు , భాష తదితరులు పాల్గొన్నారు.

# కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన మాజీ సీఎం కేసీఆర్ పై అక్రమ కేసులు

**- ఇది ముమ్మాటికి కక్షపూరిత కేసులు**
**- కాంగ్రెస్ వైఖరి పై బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు తిరుగుబాటు**
**- లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించిన**
**- బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, కొట్టి వెంకటేశ్వరరావు**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తామరక రామారావు ఆదేశాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు మరియు కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ ఎస్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు పిలుపుమేరకు బిఆర్ఎస్ లక్ష్మీదేవి పల్లి మండలం అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ రైతుల పాలిట కల్పతరువు కొన్ని లక్షల ఎకరాలకు మీరు అందిస్తున్న కాలేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్ పై అక్రమ కేసులు పెట్టి కక్షపూరితంగా ఆ కేసులను సిబిఐ ఎంక్వైరీ కి ఇవ్వడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైఖరిపై తిరుగుబాటుగా ఈరోజు లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో లక్ష్మీదేవి పల్లి బిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపి ధర్నా చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కోరం చంద్రశేఖర్ తాడూరు రజాక్ మాజీ వార్డు సభ్యులు శ్రీకాంత్ నాయక్ చిర్రా వెంకన్న పొదిలి వెంకటాచలం గోన సురేష్ మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా మండల ప్రచార కార్యదర్శి బట్టు కనకరాజు, బిఆర్ఎస్ మండల నాయకులు కొంపల్లి వెంకన్న,పూర్ణాచారి, లావుడియా వెంకటేష్,బోడ మంగ్య, బట్టు రవి,బట్టు హుస్సేన్, బుక్య హుస్సేన్, బుక్య కృష్ణమూర్తి,తరాల మల్లేష్, తరాల దాము, తరాల మహేష్, జక్కుల శ్రీనివాస్, మేకల కోటేశ్వరరావు, నాగేందర్, మాలోత్ రాంజీ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో 8వ తరగతి సీటు సాధించిన సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థి

**- విద్యార్థిని అభినందించిన ఎంపీడీవో తాళ్లూరి రవి**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూలూరుపాడు మండలం కేంద్రంలోని పాపకొల్లు రోడ్డు నందు కలిగిన సాయి ఎక్సలెంట్ స్కూల్ లో మొగిలి గీతిక విద్యార్థిని 8వ తరగతికి నవోదయ సీటు సాధించడం జరిగినది. ఈ సందర్భంగా జూలూరుపాడు ఎంపీడీవో తాళ్లూరి రవి విద్యార్థిని మొగిలి గీతికను శాలువా కప్పి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయి ఎక్సలెంట్ స్కూల్లో నవోదయ సీటు జిల్లా స్థాయిలో సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావడం గర్వకారణం అన్నారు. నవోదయ సీటు కోసం విద్యార్థి పట్ల శ్రద్ధ కలిగి కృషిచేసిన స్కూల్ మేనేజ్మెంట్ కు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినికి నవోదయ సీటు సాధించడానికి ప్రోత్సహించిన విద్యార్థిని తండ్రి మొగిలి కృష్ణను ఆయన అభినందించారు. మునుముందు ఇంకా కాంపిటేటివ్ పరీక్షల్లో సాయి ఎక్సలెంట్ స్కూలు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సాయి ఎక్సెంట్ పాఠశాల డైరెక్టర్ ఆరెబోయిన హుస్సేన్ మాట్లాడుతూ నవోదయలో మొగిలి గీతిక సీటు సాధించడం చాలా ఆనందంగా ఉందని, ఈ విద్యా సంవత్సరంలో 5వ తరగతి నుంచి 6వ తరగతికి నవోదయలో ఆరుగురు విద్యార్థులు మా యొక్క పాఠశాల నుంచి సీట్లు సాధించడం జరిగిందన్నారు. పల్లె పల్లెకు పట్టణ స్థాయి విద్యను అందించడమే మా యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ఎక్సలెంట్ స్కూల్ డైరెక్టర్లు జక్కుల శివకుమారి, ఆరెబోయిన నాగలక్ష్మి, ఉపాధ్యాయులు నరసింహారావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక ఎదగడమే లక్ష్యం

**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్.**

హుజురాబాద్ సెప్టెంబర్ 02 (తెలంగాణ పత్రిక)





మహిళలు ఆర్థికంగా అభివృద్దే చెందాలని, రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే సుద్దుదేశంతో మహిళలు ఆర్థిక లావాదేవీలను పెంచుకుంటూ, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని పెంచడానికి మహిళా సంఘాలు ముందుండి నడుస్తున్నాయని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా పట్టణ సమాఖ్య మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, ఏడిఎంసి మల్లీశ్వరి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని, పట్టణ జనాభాలో మహిళలు మహిళ సంఘాలలో ఉన్నారని, వారు సొంత కాళ్లపై నిలవడానికి, వారు ఆర్థికంగా ఎదగడానికి సొంతంగా తీసుకున్న లోన్ లతో కొత్త వ్యాపారం చేసి, ఆర్థికంగా ఎదుగుతున్నారని, మహిళలు తయారు చేస్తున్న వస్తువులకు ఎలాంటి పబ్లిసిటీ లేకపోవడం వల్ల వెనుకబడుతున్నారని, ఇప్పుడు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులు, వారు వాడే వస్తువులను స్వయంగా అడిగి తెలుసుకున్నామని ఆయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలుగా ఉన్న ప్రతి ఒక్కరు దానిని పబ్లిష్ చేయాలని అయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలు తీసుకున్న లోన్ ను సద్వినియోగం చేసుకొని, కొత్త వ్యాపారాన్ని ప్రారంభించి, ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు 2024-25 ఆర్థిక లావాదేవీలను చదివి వినిపించారు. ముందుగా జీవితాన గెలుపొందిన ప్రార్థన గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజి రెడ్డి, పట్టణ సమాఖ్య కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీతా, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# తల్లాడ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి16 వర్థంతి వేడుకలు

తల్లాడ, (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 2



తల్లాడ మండలం లో కొత్తగూడెం రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రివర్యులు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీగా తల్లాడ పట్టణంలోని స్థానిక రింగ్ రోడ్డు ప్రాంతంలో ఉన్నటువంటి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్దకు చేరుకొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ని గుర్తు చేసుకుంటూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గురించి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జనం మదిలో మహానేత సంక్షేమ పథకాలతో లక్షల కుటుంబాల్లో వెలుగులు నింపిన దాతృత్వ నాయకుడు బీడు భూముల్లో ఆనందపు సిరులు నింపేందుకు జలయజ్ఞం చేపట్టిన రైతు బాంధవుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ప్రతి పథకం ప్రజల కోసం ప్రతి నిర్ణయం ప్రజా సంక్షేమం పరిపాలనను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షం సంక్షేమ పథకాలతో స్వర్ణ యుగం చేసి తెలుగు రాజకీయాలలో చెరగని ముద్ర వేసి జన హృదయాలను గెలిచిన జననేత ద గ్రేట్ లీడర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పావలా వడ్డీ రుణాలు, పేద ప్రజల కోసం 108, 104 వంటి వైద్య సేవలను అందించిన నాయకుడని ఓటమి ఎరగని నేత జన హృదయ నేత నింగికి ఎగిసిన ధ్రువతారగా ఆయన ప్రజా సేవ దీప్తి ఎప్పటికీ మసకరాదు అని పేదల తలరాతన మార్చిన విధాత, చరిత్రలో విన్న రామరాజ్యాన్ని కళ్ళ ముందు చూపించిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను ప్రజలకు వివరించి రాజశేఖర్ రెడ్డి గురించి మహా గొప్పగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# కాలేశ్వరంపై కమిషన్ వేయడాన్ని నిరసిస్తూ నిరసన ర్యాలీ..

తల్లాడ, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2 :



బీ ఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాలేశ్వరం పై కమిషన్ వేయడాన్ని నిరసిస్తూ తల్లాడ లో భారీగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై ఆయన మండిపడ్డారు కాలేశ్వరం ప్రాజెక్ట్ కేస్ ఎసిబికి అప్పగించడం సరికాదని మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని మాట్లాడారు ఏసీబీ కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కు అయి బంగారం లాంటి కాళేశ్వరం ప్రాజెక్టునీ అడ్డుకుంటున్నారు ఎంత విమర్శించిన రేవంత్ సర్కారుకు దిక్కైన కాలేశ్వరం అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి,మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, దుగ్గిదేవర వెంకట లాల్ వివిధ గ్రామాల బీ ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఏన్కూర్‌లో వై యస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు

ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 02:

మహానేత,దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆయన 2004 నుండి 2009 వరకు 14వ ముఖ్యమంత్రిగా పనిచేశారు. కడప నుండి నాలుగు పర్యాయాలు లోక్‌సభకు ఎన్నికయ్యారు ( 1989 , 1991, 1996 మరియు 1998) మరియు పులివెందుల నుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఆరు పర్యాయాలు ఎన్నికయ్యారు ( 1978 , 1983 , 1985 , 1999 , 2004 మరియు 2009 ) . తన కెరీర్‌లో , ఆయన పోటీ చేసిన ప్రతి ఎన్నికల్లో, అసెంబ్లీ లేదా లోక్‌సభకు గెలిచారు .మంగళవారం మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను నిర్వహించి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని వారు పేర్కొన్నారు. పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్, వైద్యం కోసం పేదలు ఇబ్బంది పడకుండా ఆరోగ్య శ్రీ పథకం, రేషన్ బియ్యం కిలో రెండు రూపాయలకే ఇచ్చి పేదల కడుపు నింపారు 108 వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు సేవలు అందించారని పలువురు కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల ఓడ్డు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా లాలు, మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేముల కృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు భూక్య చందులాల్, మజీద్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రభావతీ రెడ్డి, జెర్రిపోతుల సుందరం, మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, లెనిన్, నాగరాజు, వాసిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకుడా చైర్మన్, బల్దియా కమిషనర్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన కలెక్టర్

వరంగల్ జిల్లా సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక

జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్లో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూసేకరణ పురోగతి, గుండు చెరువు, ఖిలా వరంగల్, నిర్వాసితులకు పరిహారం, చెల్లింపు, పర్యాటక ప్రదేశంగా ఉరుసుగుట్ట అభివృద్ధి,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో గ్రీనరీ, చెరువులకు ఎఫ్టిఎల్ ల ఏర్పాటు తదితర అంశాల పురోగతిని సమీక్షించి సమర్థ నిర్వహణకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డితో కలిసి గతంలో పలుమార్లు సందర్శించి ఏకవీరదేవి దేవాలయాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుటకు చేయాల్సిన పనులపై అధికారులకు పలు సూచనలు



చేయడం జరిగిందన్నారు.ఏకవీర దేవి దేవాలయం చుట్టూ ఫెన్సింగ్ పూర్తయిందని, ప్రధాన ద్వారం, రహదారి ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలుపగా ఇంకను మిగిలి ఉన్న విద్యుత్, మంచినీటి, సూచిక బోర్డులు, గ్రామంలోని విగ్రహాలను సేకరించడం వంటి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రపంచ పర్యాటక దినోత్సవం అయినా సెప్టెంబర్ 27 నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ ఈ రాంప్రసాద్, ఈఈ కిరణ్ కుమార్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, ఎస్ ఇ ఎన్పిడిసిఎల్ గౌతమ్ రెడ్డి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, కుడా పిఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం



కలెక్టర్ డాక్టర్ సత్య శారద కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఉర్స్ గుట్ట వద్దగల రంగ సముద్రం చెరువును పరిశీలించి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయుటకు తగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కుడా అధికారులను ఆదేశించారు. నగర ప్రజలు సాయంత్రం వేళల్లో సేద తీర్చుటకు గాను రంగసముద్రం చెరువు నకు రోడ్డు వెంబడి ఆసుకొని రోడ్డువైపు వాకింగ్ ట్రాక్, సీటింగ్, తదితర ఏర్పాటు చేస్తూ రంగసముద్రం చెరువు నుండి రంగాలీల మైదానం వరకు అనుసంధానం చేస్తూ రంగాలీల మైదానంలో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

-ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ సర్కార్
-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

హుజురాబాద్ సెప్టెంబర్ 02 (తెలంగాణ పత్రిక)

దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ, రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, ఈ దేశాన్ని నియంతృత్వం వైపు మోడీ సర్కార్ తీసుకెళ్తుందని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. స్థానిక ఒక ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో పి వడ్లూరి కిషోర్ అధ్యక్షతన సిపిఎం అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా "భారత రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే గొంతులను నొక్కుతూ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ,సంపన్న వర్గాల కొమ్ముకాస్తూ, దేశ సంపదను అదానీ అంబానీ లాంటి బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారన్నారు. ఎలాంటి సంప్రదింపు లేకుండా ప్రత్యేక సమగ్ర సవరణ తెచ్చారని, ఇది ఏకపక్ష నిర్ణయం అన్నారు. పౌరసత్వానికి సంబంధించిన దరఖాస్తులు, డాక్యుమెంటరీ ఆధారాలు అవసరం అవుతాయని పేదవారు ఎక్కడినుండి తీసుకొస్తారు అని ప్రశ్నించారు. బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లు తొలగించారన్నారు. ఎలక్షన్ కమిషన్ బిజెపి పార్టీకి ఏజెంట్ గా పని చేస్తుందన్నారు. రాజ్యాంగ పరిధిని దాటి జోక్యం చేసుకుంటుంది అన్నారు. ఈడి, సిబిఐ, ఐటి, ఎలక్షన్ కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రశ్నించే



మేధావులపై, ప్రతిపక్ష పార్టీల నాయకులపై అడ్డగోలుగా కేసులు నమోదు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. రచయితలు, మేధావులపై అక్రమ కేసులు బనాయిస్తూ సంవత్సరాల తరబడి జైల్లో నిర్బంధిస్తున్నారన్నారు. సామాన్యులకు రాజ్యాంగ పలాలు దక్కడం లేదని, అన్నారు. ఒక శాతం మంది చేతిలోనే 50 శాతం సంపద పోగుపడిందన్నారు. దేశంలో దారిద్ర రేఖకు దిగువ 45 కోట్ల మంది ఉన్నారని అన్నారు. బిజెపి పాలనలో ఆర్థిక,రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అసమానతలు పెరిగిపోయాయి అన్నారు. రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వాళ్లే ఇప్పుడు రాజ్యమేలుతున్నారని విమర్శించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడం ద్వారా ప్రజల మధ్య విభజన తీసుకువచ్చి తమ స్వార్థ రాజకీయాలకు వాడుకుంటున్నారన్నారు. బిజెపి హాయంలో దళితులపై దాడులు పెరిగిపోయాయి అన్నారు, క్రిస్టియన్ల పై మైనార్టీలపై పెద్ద ఎత్తున దాడి జరుగుతుందన్నారు. రైతు, కార్మిక, వ్యవసాయ కూలీలు, మరియు పేద మధ్య ప్రజలపై పన్నుల భారం మోపుతుందన్నారు. ఒకపక్క దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తగ్గాయని దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక కొత్తగా పరిశ్రమలు సృష్టించకపోగా ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నిర్వీర్యం చేస్తూ కారు చౌకగా పెట్టుబడిదారులకు, బడా పారిశ్రామిక వేత్తలకు దోచిపెడుతుందన్నారు. మతం వ్యక్తిగత విశ్వాసం అయినప్పటికీ దానిని రాజకీయాలకు పులిమి బీజేపీ లబ్ధి పొందుతుందని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతాంగ పోరాటంతో దిగివచ్చిన మోడీ ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు దొడ్డిదారిన అవే చట్టాలను అమలు చేసేందుకు పూనుకుంటుందని అన్నారు.స్వాతంత్రానికి పూర్వం సాధించుకున్న కొన్ని కార్మిక చట్టాలు స్వాతంత్రం వచ్చాక కార్మికుల పోరాటాలతో సాధించుకున్న చట్టాలను నాలుగు లేబర్ కూల్ గా తీసుకొస్తూ, పని గంటలు పెంచుతూ, ఉద్యోగ భద్రత లేకుండా చేస్తూ, కార్మికులను మరింత బానిసత్వంలోకి నెట్టే విధంగా, పెట్టుబడిదారులకు అనుకూలంగా, వారి లాభార్జన ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పెట్టుబడి దారీ ప్రయోజనాలు ముందుకు సాగాలంటే హక్కులు చట్టాలు, పోరాటాలు సమ్మెలు ఆటంకంగా ఉండకూడదని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు ఇతర చట్టాలు, సవరణలు తీసుకువచ్చిందన్నారు. మోడీ ప్రభుత్వం ఎమర్జెన్సీ కాలాన్ని మరిపిస్తుందన్నారు. ఈనాటి అప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా బిజెపి నియంతృత నయా ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. దేశ సమైక్యత కోసం లౌకిక శక్తులు ఐక్యం కావాలని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకుంటూనే, రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రను కాపాడాలన్నారు. ఈ సెమినార్ లో పార్టీ మండల కమిటీ సభ్యులు సభ్యులు జక్కుల రమేష్ యాదవ్,బాసిర సంపత్ రావు, దండిగారి సతీష్, కన్నం సదానందం, ముద్దమల్ల కుమార్, గేరా రాజకుమారి, క్రాంతి, రాజు, కిరణ్, ఐలయ్య, తిరుపతయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

-అధ్యక్షులుగా వాసిరెడ్డి వెంకటేశ్వరరావు ఏకగ్రీవం



ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 02:



భారత రాష్ట్ర సమితి నూతన మండల కమిటీ ఎన్నికలు సోమవారం మండలంలోని కమ్మవారి కల్యాణ మండపం నందు మాజీ జడ్పిటిసి సభ్యురాలు బాదావత్ బుజ్జి అధ్యక్షతన నిర్వహించారు.ఏన్కూరు మండల మాజీ ఎంపీటీసి సభ్యుడు వాసిరెడ్డి వెంకటేశ్వరరావును మండల అధ్యక్షునిగా, ఉపాధ్యక్షునిగా అజ్మీరా నరసింహారావు (రైలు), గౌరవ సలహాదారునిగా బాదావత్ బాలాజీలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీని మండల స్థాయిలో మరింత బలోపేతం చేయడంతోపాటు, ప్రజల ఆకాంక్షలను తీర్చేందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన బోరు మోటర్ ను బహుకరించిన

-తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త.
-తాజా మాజీ సర్పంచ్ పత్రాలు శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది



శివంపేట/తెలంగాణ పత్రిక 02

శివంపేట మండల కేంద్రంలోని ఐదు రోజుల నుండి 2,7.8.9.వార్డుల ప్రజల కు నీటి సమస్య ఉందందున వార్డు ప్రజల కోరిక మేరకు జట్ పంపు కొత్త బోరు మోటర్ ను, ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త తన సొంత నిధుల నుండి 15000 వేల రూపాయలు విలువచేసే నూతన బోరు మోటర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్ గ్రామ శాఖ ముద్దగాళ్ల లక్ష్మి నరసయ్య వార్డు సభ్యులు బిజిలిపురం కృష్ణ,వంజరి కొండల్, మరియు సీనియర్ నాయకుడు,బాసంపల్లి రామాగౌడ్ దడువై అశోక్,దొడ్ల అశోక్,కమలయ్య గారి యాదగిరి, గౌడిగూడెపు నర్సింలు, కొత్తపేట రాములు,బండ అంజయ్య,క్యాసని,వెంకటేష్,కమలయ్య గారి నర్సింలు,శేషని లచ్చయ్య, వజ్జ వెంకటేష్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ మోహన్ బాబు మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



కల్లూరు మండలం, లింగాల గ్రామ వాస్తవ్యులు, మాజీ ఎంపీటీసీ వేము కృష్ణ సోదరుడు, ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ మోహన్ బాబు మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. మంచి భవిష్యత్తు ఉన్నప్పటికీ మోహన్ బాబు చిన్న వయస్సులోనే మృతి చెందటం బాధాకరమని పేర్కొన్నారు. తన వ్యక్తిగత జీవితంలోనూ మృదు స్వభావంతో అందరితో నవ్వుతూ పలకరిస్తూ, కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయని వ్యక్తిత్వం మోహన్ బాబుదని నామ గుర్తుచేశారు. శోకతప్తులైన వారి కుటుంబానికి దేవుడు ధైర్యం, శక్తి ప్రసాదించాలని కోరుతూ నామ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

వాంకిడి సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక):-





గంజాయి పండించి అక్రమంగా అమ్ముతున్న వ్యక్తిని సోమవారం వాంకిడి పోలీసులు పట్టుకున్నారు. వాంకిడి ఎస్సై దుర్గం మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం... వాంకిడి మండలం బనార్ కోసార గ్రామానికి చెందిన జట్టి అనిరుద్ గంజాయి సాగు చేసి విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు తన పంట పొలంలో తనిఖీలు చేయగా, ఎనిమిది గంజాయి మొక్కలు 440 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది. గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## భక్తులకు అన్నదానం చేసిన బీఆర్ఎస్ నేత

# గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు



కూకట్‌పల్లి సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక)

వివేకానందనగర్ 122 డివిజన్ పరిధిలోని కమలప్రసన్ననగర్ కాలనీలో కొలువుదీరిన మహా గణపతిని డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ ఎం.రంగారావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు ప్రభృతులు మంగళవారం దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుని పూజల అనంతరం అన్న ప్రసాద కార్యక్రమంలో గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు మాట్లాడుతూ, విఘ్నాలు తొలగించి తొలి పూజలు అందుకునే గణపతి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణేశుడి చల్లటి దీవెనలతో సకాలంలో వర్షాలు కురిసి తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావుతోపాటు పెద్దసంఖ్యలో కమలప్రసన్ననగర్ కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆఫ్ఘనిస్తాన్‌లో మరో భారీ భూకంపం..



-మొదటిపేజీ తరువాయి

ఆఫ్ఘనిస్తాన్‌లో మరో భారీ భూకంపం సంభవించింది. తూర్పు ఆఫ్ఘాన్ లో మంగళవారం సాయంత్రం భూ ప్రకంపనలు సంభించాయి. రిక్టర్ స్కేలుపై 5.2 తీవ్రతతో భూమి కంపించిందని యుఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. యుఎస్‌జిఎస్ ప్రకారం, నంగర్‌హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ నగరానికి ఈశాన్యంగా 34 కిలోమీటర్లు (21 మైళ్ళు) దూరంలో భూకంప కేంద్రం ఉంది. కాగా, ఆదివారం అర్ధరాత్రి పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలోని మారుమూల పర్వత ప్రాంతాలలో 6.0 తీవ్రతతో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో దాదాపు 1,400 మందికి పైగా ప్రాణాలను కోల్పోయారు. వేలాది మంది గాయపడ్డారు. ఈ ప్రాంతానికి సమీపంలోనే తాజాగా మరో భూకంపం సంభవించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇక, తాలిబన్ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ మంగళవారం మాట్లాడుతూ.. కునార్ ప్రావిన్స్‌లో మాత్రమే 1,411 మంది మరణించారని.. 3,124 మంది గాయపడ్డారని నిర్ధారించారు. నంగర్హార్‌లో మరో 12 మంది మరణించారని.. వందలాది మంది గాయపడ్డారని తెలిపారు. కునార్‌లో 5,400కు పైగా ఇళ్లు నేలమట్టం కాగా.. ప్రాణాలతో బయటపడిన వారి కోసం రెస్క్యూ బృందాలు సోమవారం రాత్రంతా, మంగళవారం వరకు సహాయక చర్యలు కొనసాగించాయని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా తెలిపారు.

# ఉత్తరాదిలో వర్ష బీభత్సం

-మొదటిపేజీ తరువాయి

ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు ప్రమాదకర స్థాయిలో ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. యమునా ఉధృతితో ఢిల్లీ నగరం నీట మునిగింది. ఇప్పటికే ఇళ్లలోకి నీరు చేరుతోంది. దిల్లీలోని యమునా నదిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నదీ ప్రవాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో కొండచరియలు విరిగిపడి ఏడుగురు మృతిచెందారు. రాష్ట్రంలో పలుచోట్ల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సిమ్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి తండ్రీ, కుమార్తె సహా ఐదుగురు మరణించారు. ఉత్తరాఖండ్‌లోని సోన్‌ప్రయాగ్ గౌరీకుండ్ మధ్య ఉన్న కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతిచెందారు. ఆరుగురు గాయపడ్డారు. దీంతో ఈ నెల 3 వరకు కేదార్‌నాథ్ యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఉత్తరకాశీ జిల్లాలోని కమ్లా నదితో పాటు, దేహ్రాదూన్‌లోని శాలినీ నది, తెహ్రీ జిల్లాలోని అగ్లర్ నది, రుద్రప్రయాగ్‌లోని అలకనందా, మందాకిని నదులు ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. పంజాబ్, హరియాణా, చండీగఢ్‌ల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. లూథియానాలో అత్యధికంగా 216.70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-వర్షాల నేపథ్యంలో అధికారాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి

నార్సింగి సెప్టెంబర్ 02 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు నేపథ్యంలో మంగళవారం మండల ప్రత్యేక అధికారి నీలిమ ఆధ్వర్యంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి నీలిమ మాట్లాడుతూ కురిసిన భారీ వర్షాల వల్ల కలిగిన నష్టాలపై శాఖల వారీగా నివేదికను తయారు చేయాలని, నివేదికను కలెక్టరేట్ కు అందిస్తామని అన్నారు.భారీ వర్షాలతో జరిగిన నష్టాలను దృష్టిలో ఉంచుకొని,భారీగా వర్షాలు కురుస్తాయన్న



వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని, తద్వారా ఆస్తి,ప్రాణ నష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడవచ్చని సూచించారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు,విద్యుత్,ఆరోగ్య, ఇరిగేషన్ శాఖ వారు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.మండల విద్యాధికారి,అంగన్వాడీ టీచర్లు ఇతర శాఖల వారు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.రోగాలు ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని,శిథిల గృహాలలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని,ఎప్పటికప్పుడు కూలిన ఇళ్ళు ఇతర నష్టాల పై నివేదికను అందివ్వాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గ్రేస్ బాయి,ఎంపీడీవో ఆనంద్,వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్,ఇరిగేషన్ ఏఈ సాయి కిరణ్,విద్యాధికారి గంగా బాయి, పంచాయతీ రాజ్ ఏఈ అభినవ్,ఆర్ డబ్ల్యు ఎస్ స్వప్న,అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మానేరు బ్రిడ్జిపై బిఆర్ఎస్ నాయకుల ధర్నా

తంగళ్ళపల్లి సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక):

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతి జరిగిందని ఆప్రాజెక్టుకు సంబంధించిన కేసును రాష్ట్ర ముఖ్యమంత్రి సీబీఐకి అప్పగించినందుకు నిరసనగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం బిఆర్ఎస్ నాయకులు మానేరు వంతెన పై ధర్నా రాస్తారోకోను నిర్వహించారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు గజబింకార్, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా అతి తక్కువ కాలంలో ఎన్నో రిజర్వాయర్లు, ఎన్నో సొరంగ మార్గాలు, ఎన్నో బ్యారేజీలను కలుపుతూ తెలంగాణ రైతాంగానికి సాగు నీటిని అందించాలని అత్యంత ప్రతిష్టాత్మకంగా కేసీఆర్



హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని అన్నారు. మేడిగడ్డ వద్ద రెండు పిల్లర్లు కుంగినందుకు వాటిని ఈ రాష్ట్ర ప్రభుత్వం మరమ్మతు చేయకుండా కెసిఆర్ పై సిబిఐ కేసు వేయడం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. తెలంగాణను సస్యశ్యామలం చేయాలని ఉద్దేశంతోనే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అవినీతి జరగలేదని తెలిపారు. ఆనాడు తెలంగాణ ఉద్యమం నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదంతోనే మొదలైందని గుర్తు చేశారు. కెసిఆర్ ను ఇబ్బంది పెట్టాలని ఆలోచన తప్ప ఇచ్చిన హామీలను ఎలా నెరవేర్చాలని చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో కుమ్మక్కై కెసిఆర్ పై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సుకై నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి వైయస్సార్

-రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సుకై నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి వైయస్సార్, అని,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి, సందర్భంగా,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచలో వర్ధంతి కార్యక్రమాలులి నిర్వహించారు. మంగళవారం పాల్వంచ,బస్ స్టాండ్ సెంటర్ లోని వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ బ్యాంకుల అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతుల కష్టాలను చూసి,ఒకే దఫా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయించిన మహోన్నత వ్యక్తి వైయస్సార్, అని కొనియాడారు. వైద్య చికిత్స కోసం రెండు లక్షల ఆరోగ్యశ్రీ పథకం, పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజుల రీయంబర్స్మెంట్ వంటి పథకాలు



చేపట్టిన మహనీయుడు వైయస్ అని అన్నారు. వైయస్ ఆశయాల కనుగుణంగా, ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పేద ప్రజల సమస్యలపై స్పందించాలని,కొత్వాల, కోరారు. ఈ కార్యక్రమాల్లో,మాజీ జడ్పీటీసీ,సభ్యులు బరపటి వాసుదేవరావు, యర్రంశెట్టి ముత్తయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పెద్దమ్మగుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఐ ఎన్ టి యు సి, జిల్లా అధ్యక్షులు ఎస్ ఏ, జలీల్, ఆర్టిఏ, మెంబర్ బాదార్ల జోషి కుమార్, ఎల్ డి ఎం, కోఆర్డినేటర్ బద్ది కిషోర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, కాల్వ భాస్కరరావు, కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, ఏడిఈ, వెంకటేశ్వర రావు, ఎస్.కె, చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, సందు ప్రభాకర్, గంగిరెడ్డి భువన సుందరరెడ్డి, కలగట్ల నాగిరెడ్డి, సామా వెంకటరెడ్డి, ఇట్టబోయిన రాజశేఖర్, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, తుమ్మల శివారెడ్డి, షేక్ బాషా, పాకలపాటి రోశయ్య చౌదరి, వాసుమల్ల సుందరరావు, మస్నా శ్రీనివాస్, కటుకూరి శేఖర్, గంధం నరసింహారావు, యర్రంశెట్టి మధు, భూక్యా గిరి ప్రసాద్, బండి నాగరాజు, సాంబయ్య, కొత్తపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో

-కెసిఆర్ ని బద్నామ్ చేసేందుకు కాళేశ్వరం పైన వేసిన పియు గోష్ కమిషన్ పైన భగ్గుమన్న బిఆర్ఎస్ నాయకులు.

-హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించారు.

-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు హుజురాబాద్ జమ్మికుంట, వీణవంక, కమలాపూర్, ఇల్లంతకుంట, మండలాల్లో నిరసనలు జరిగాయి.

-కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా కక్ష సాధింపు రాజకీయాలు అని బిఆర్ఎస్ ఆరోపించింది.

-కాళేశ్వరం ప్రాజెక్టును బీడు భూమిలో నీళ్లు పారేలా చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని ప్రశంసించారు.

-"సీఎం డౌన్ డౌన్"వాడెవడు వీడెవ్వడు కేసీఆర్ కి అడ్డెవడు".

-నిరసనలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

హుజురాబాద్ సెప్టెంబర్ 02 (తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తోందని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు.



ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని కథలు సృష్టించి, కమిషన్ల పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని అన్నారు.కాళేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు నీరందించిన ఘనత కేసీఆర్ ది అని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది పియు ఘోష్ కమిషన్ కాదు. పీసీసీ కమిషన్ అని ఎద్దేవా చేశారు.వ్యవసాయాన్ని దండగ అన్న స్థితి నుంచి పండగగా మార్చింది కేసీఆర్ పాలన" అని బిఆర్ఎస్ నేతలు తెలిపారు.కెసిఆర్ మీద ఎన్ని ఎంక్వైరీలు పెట్టినా చివరికి న్యాయమే గెలుస్తుంది అని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కనీసం యూరియా కూడా అందించలేని పరిస్థితి తీసుకొచ్చిందని విమర్శించారు.ఒక్క యూరియా బస్తా కోసం రైతులు రోజుల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. రైతులకు వెంటనే సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్





చేశారు. అలాగే రైతు భరోసా, బోనస్, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ డిమాండ్లతో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా చేసి, వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పి ఏ సి ఎస్ చైర్మన్ లు మాజీ మున్సిపల్ చైర్మన్ లు మాజీ ఎంపీపీ మాజీ జడ్పీటీసీ లు మాజీ సర్పంచ్ లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పాశ్చాత్య సంస్కృతిని విడనాడాలి

**-సాంస్కృతిక ఉద్యమాల ద్వారానే మార్పు సాధ్యం**
**-ఐక్య ప్రజానాట్యమండలి (యూపీ ఎన్.ఎం)**
**వరంగల్ ఉమ్మడి జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మైదంశెట్టి రమేష్,కన్నం వెంకన్న**

నర్సంపేట సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక :



పాశ్చాత్య విష సంస్కృతిని విడనాడాలని ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు మైదంశెట్టి రమేష్ ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న నిర్మాణ బాధ్యులు వనం సుధాకర్ పిలుపునిచ్చారు .ఈరోజు వరంగల్ అండర్ బ్రిడ్జి లోని ఓంకార్ భవన్ లో చిర్ర రాజేష్ కన్నా అధ్యక్షతన జరిగిన ఐక్య ప్రజానాట్యమండలి ఉమ్మడి జిల్లా విస్తృత సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు ప్రజా కళలు అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .వీడిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు .సమాజంలో జరుగుతున్న దౌర్జన్యాలపై యూ పీ ఎన్ ఎం ప్రజా కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి అగ్ర భాగాన నిలవాలన్నారు .సాంస్కృతిక ఉద్యమాల ద్వారానే సమాజ మార్పు సంభవిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు . అనంతరం ఉమ్మడి జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది .అధ్యక్షులు గా కొత్తకొండ రాజమౌళి ,ప్రధాన కార్యదర్శిగా చిర్రా రాజేష్ కన్నా ,ఉపాధ్యక్షులుగా మంద రవి ,సహాయ కార్యదర్శిగా దాసారపు అనిల్ ,గూడ సురేష్ ,జగపతి ,కోశాధికారిగా హంసా రెడ్డి ,కమిటీ సభ్యులుగా నీల రవీందర్ అప్పదాసు అశోక్ గుర్రం రవి ,సుహాసిని , జను యుగేందర్ ,సునీల్ తదితరులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పెద్దారపు రమేష్ మాలోతు సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పై కాంగ్రెస్ అపోహలు - బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)




కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ వ్యాప్తి చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి మూడు రోజుల పాటు ప్రాజెక్ట్ మొత్తాన్ని పర్యటించారు. జూలై 28 నుంచి 30 వరకు మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల, శ్రీపాద ఎల్లంపల్లి, మిడ్ మానేరు, మల్లన్నసాగర్, బస్వాపూర్ వరకు అన్ని నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. "కాకతీయులు గొలుసుకట్టు చెరువులు నిర్మిస్తే, కేసీఆర్ గారు గొలుసుకట్టు రిజర్వాయర్లు నిర్మించారు. కాళేశ్వరం వల్ల ఇప్పటివరకు 17 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రాజెక్ట్ కూలిపోయి ఉంటే ఇంత సాగు ఎలా సాధ్యమైంది?" అని ఆయన ప్రశ్నించారు. మేడిగడ్డ వద్ద స్వల్పంగా కుంగిన రెండు పిల్లర్లను కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, కానీ ఆపై ఉన్న అన్నారం, సుందిల్ల బ్యారేజీలు బలంగా కొనసాగుతున్నాయని వివరించారు. కాళేశ్వరం 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌస్‌లు, 203 కి.మీ సొరంగాలు, 240 టీఎంసీ నీటి వినియోగ సామర్థ్యం కలిగిన బృహత్తర ప్రాజెక్ట్ అని గుర్తు చేశారు. "60 ఏళ్లలో కాంగ్రెస్ చేయలేనిది, కేసీఆర్ ఆరు ఏళ్లలో పూర్తి చేశారు. కూలిపోయింది ప్రాజెక్ట్ కాదు, కాంగ్రెస్ మెదళ్ళు" అని రాకేష్ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం తెలంగాణ దాహార్తిని తీర్చిన జీవనాడి అని, దానిని విమర్శించే ముందు మొత్తం ప్రాజెక్ట్‌ను పరిశీలించాల్సిందేనని ఆయన వ్యాఖ్యానించారు.

# మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక :



గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నర్సంపేట పట్టణానికి చెందిన పలు వార్డుల్లో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసి మహానదాన కార్యక్రమంలో పాల్గొని గణనాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాసి రవి, పంబి వంశీకృష్ణ, గంధం నరేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవి కుమార్, చిప్ప నాగ, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, చెన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, తదితరులు పాల్గొన్నారు..

# కెసిఆర్ జోలికి వస్తె ఊరుకునే ప్రసక్తే లేదు

**-మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు**
**-కెసిఆర్ పై సిబిఐ విచారణ జరపాలన్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము**
**-కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయడమే పనిగా పెట్టుకుంది**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక)





అశ్వరావుపేట : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణ జరపాలన్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్రం మొత్తం నిరసన కార్యక్రమాలు చేపట్టారు.భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు సూచనలతో అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎం ఎల్ ఏ మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళ వారం అశ్వారావుపేటలోని రింగు సెంటర్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి డా.బీర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల దండలు వేసి నివాళు లర్పించి ఖమ్మం - రాజమండ్రి హైవేపై కూర్చొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఏమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ 14సం. కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 10సం.తెలంగాణ ప్రజలను కడుపున పెట్టుకొని పరిపాలన చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ రాష్ట్రంగా కెసిఆర్ తీర్చిదిద్దారని.మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చెయ్యలేక పరిపాలన చేతకాక ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో ప్రజలను డైవర్ట్ చేయడంకోసం అపరభగీరథుడు కెసిఆర్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని. రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయడమే పనిగా కాంగ్రెస్ నాయకులు పెట్టుకున్నారని.తెలంగాణ రాష్ట్ర హెలికాప్టర్ ను సంబంధం లేని వ్యక్తి కోసం పక్క రాష్ట్రాలకు పంపే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ మొహం పెట్టుకొని ఆరోపణలు చేస్తున్నారో ఆలోచించుకోవాలని.మేము కమిషన్ లు ఇవ్వలేము సారు అంటూ సెక్రటేరియట్ లో ధర్నాలు జరిగిన సంఘటనలు ఎవరి ప్రభుత్వంలో జరిగాయి అనేది కూడా ఆలోచించుకోవాలని.ప్రాజెక్ట్ ల వల్ల ఎంతో మందికి మంచి జరిగిందని.మా నియోజకవర్గానికి వస్తె పెద్దవాగు ప్రాజెక్ట్ పనులు చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలనే సోయి లేదనీ... అశ్వారావుపేట నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మంజూరైన పనులు పూర్తి చెయ్యడం చేత కాదు కానీ పనులు చేసిన నాయకుడిపై లేనిపోని ఆరోపణలు చేయడం ఒక్కటే వచ్చని.ఒక పక్క రాహుల్ గాంధీ సిబిఐ అనేది బీజేపీ పార్టీకి తొత్తులా వ్యవహరిస్తుందని అంటుంటే అదే పార్టీ ముఖ్యమంత్రి మాత్రం సీబీఐ మీద ప్రేమ వెదజల్లుతున్నాడని.సిబిఐ అంటే కాంగ్రెస్,బిజెపి ఇన్వెస్టిగేషన్ అని. ఎన్నికలు వస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి బిజెపి సహాయంతో కావాలని కెసిఆర్ ని బద్నాం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని.కాంగ్రెస్ మరియు బీజేపీ వాళ్ళవి అన్ని డ్రామాలేనని. బి ఆర్ ఎస్ పార్టీకి కొట్లాట కొత్తేమీ కాదని కెసిఆర్ జోలికొస్తే సహించేది లేదంటూ కాంగ్రెస్ నాయకులను ముఖ్యమంత్ర్ రేవంత్ రెడ్డి ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రావు జోగేశ్వరరావు,సున్నం నాగమణి, వగ్గెల పూజ, డా.భూక్యా ప్రసాద్,యుఎస్ ప్రకాష్ రావు,మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిలు వెంకన్న బాబు,దొడ్డ రమేష్,జూపల్లి రమణ రావు,అంకత ఉమా మహేశ్వరరావు, దారా యుగంధర్,మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,సంక ప్రసాద్,సంపూర్ణ, నరసింహం, కాసాని చంద్రమోహన్, తాడేపల్లి రవి,ఫణీంద్ర,గూడవర్తి వెంకటేశ్వరరావు, గోవిందు, మోటార్ మోహన్,బిర్రం వెంకటేశ్వరరావు,అబ్దుల్ జిన్నా,జలగం వాసు,రావుల శ్రీను,యార్లగడ్డ శ్రీను, గాజుబోయిన ఏసు బాబు, బలుసు గోపి, వెంపాటి భారత్,పాకనాటి శ్రీను, వర ప్రసాద్,వీర రాజు, బుడే,చీకటి రామయ్య,తాళం సూరి, జక్కుల రాంబాబు,బుజ్జి బాబు,నవీన్,వంశీ, పాశం ప్రసాద్, రెడ్డిమల్ల నాగయ్య, రమేష్, అశ్విన్,శేషాద్రి,వెంకమ్మ, తాండ్ర యుగంధర్, పొట్ట సత్యం, మద్దెల పుల్లారావు, సురేష్, తదితర నాయకులు ఉన్నారు.

## గ్రామ పంచాయితీలో వేతనాలు సకాలంలో చెల్లించాలని మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా

సంగారెడ్డి సెప్టెంబర్ 02 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.,...



సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండలం గ్రామపంచాయతీలలో పని చేసేటటువంటి సిబ్బందికి సకాలంలో జీతాలు ఇవ్వడం లేదని ఎంపీడీవో షరీఫ్ కు జిల్లా సిఐటియు అధ్యక్షులు మరియు పంచాయతీ కార్మిక జిల్లా అధ్యక్షులు సత్తయ్య నాయకులు కలసి వినతి పత్రం అందించారు. మండల పరిషత్ కార్యాలయంలో మెమోరండం ఇచ్చి జిల్లా అధ్యక్షులు సత్తయ్య మాట్లాడుతూ సకాలంలో వేతనాలు చెల్లిస్తే గ్రామపంచాయతీ సభ్యులు పనిచేసే వీలుంటుంది కాబట్టి సరైన వేతనాలు చెల్లించాలని సకాలంలో చెల్లిస్తే గ్రామం కూడా పరిశు భ్రంగా ఉంటుందని జీతాలు చెల్లించకపోతే పని చేయడానికి ఇష్టపడరని జిల్లా అధ్యక్షులు సత్య మండల నాయకులు నిరంజన్ విట్టల్ రాములు మానేయ జాన్ హనుమంతు దత్తు పాల్గొన్నారు మరియు నాగమ్మ మాణిక్యం సంగమేష్ పాల్గొనడం జరిగినది.

## బరిగెలగూడెం లో డ్రైనేజీ కోసం కాణివాసుల ఆందోళన

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2:



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బరిగెల గూడెం కాలనీలోని ఆరవ వార్డులో డ్రైనేజీ లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని నిరసన వ్యక్తం చేశారు. వర్షం కురిసినప్పుడల్లా డ్రైనేజీ నీరు ఇండ్లలోకి వచ్చి దుర్వాసన వేదజల్లుతు కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన సమస్యను పరిష్కరించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాలనీలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో మహేందర్ లక్ష్మి ఇందిరా స్నేహ లత తోపాటు కాలనీ వాసులు ఉన్నారు.

# ఐబి యూత్ గణేష్ మండలి వద్ద ఘనంగా కుంకుమ పూజలు



భీమారం సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక:

భీమారం మండల కేంద్రం ఆవడం ఎక్స్ రోడ్డు వద్ద గల గణేష్ మండలిలో మంగళవారం రోజున మహిళలు పెద్ద ఎత్తున కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం పురోహితులు తిరునగరి ప్రవీణాచార్యులు దగ్గరుండి దాదాపు 100 మహిళలు ఈ కుంకుమ పూజల కార్యక్రమాన్ని నిర్వహించారు. సమృద్ధిగా పంటలు పండాలని ప్రజలు అందరూ సుఖశాంతులతో ఆరోగ్యంగా ఉండాలని కుంకుమ పూజలు చేసినట్టు మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా వైస్సార్ వర్ధంతి వేడుకలు



వెల్గటూర్ సెప్టెంబర్ 02(తెలంగాణ పత్రిక)



రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలమేరకు వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్ ఆధ్వర్యంలో దివంగత నేత డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. వైస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ రాందేని కోటయ్య, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, మండల బీసీసెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జెనరల్ సెక్రటరీ గంద్ర శ్రీకాంత్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, ఆలయ కమిటీ ధర్మకర్త బుద్దె రవి, నల్ల తిరుపతి, గుమ్ముల అజయ్, వనపర్తి గిరిధర్, అరెల్లి మల్లేష్, ఎనగందుల నరేష్, పంబాల రాజేందర్, బోర్ మహేష్, కొమురయ్య, శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## భీమదేవరపల్లి మండల్ వేలేరు

## YS వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా



తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్టర్ సెప్టెంబర్02 :

మాజీ సర్పంచ్ సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ అపార భగీరథుడు మహోన్నత నేత YS రాజశేఖర్ రెడ్డి అన్నారు అంబేద్కర్ విగ్రహం ముందు వారికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలి

**-భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు: నీలం చిన్న రాజులు.**

సదాశివనగర్, సెప్టెంబర్2(తెలంగాణ పత్రిక):



భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి యాభై వేయిల రూపాయల నష్టపరిహారాన్ని అందజేయాలని భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం సదాశివనగర్ మండలం ధర్మారావుపేట గ్రామంలో పర్యటించి భారీ వర్షాలు,వరదల కారణంగా దెబ్బతిన పంటలను,రహదారులను పరిశీలించారు.వరదల కారణంగా రైతులు అపారంగ నష్టపోయారని అన్నారు.రైతుల పంట పొలాల్లో ఇసుక దిబ్బలు,రాళ్లు రప్పలు చేరి నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి యాభై వేయిల రూపాయల నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రవేశ పెట్టకపోవడంతో రైతులు అపారంగా నష్టపోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి రవీందర్ రావు,మండల పార్టి అధ్యక్షులు రాంరెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు మహిపాల్ యాదవ్,జిల్లా నాయకులు గంగారెడ్డి,సాయిలు,మండల నాయకులు జైపాల్ రెడ్డి,కిషన్ అనిల్ రెడ్డి,సత్యంరెడ్డి,సుదర్శన్ రెడ్డి,గంగన్న,రమేష్ రెడ్డి,కటిక రమేష్,అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలు ప్రారంభించిన మండల విద్యాధికారి

భీమరం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2:



జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో మండల స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలను మండల విద్యాధికారి యాళ్ళ మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గుండోజి వెంకటరమణ తో కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడాకారులు మంచి క్రమశిక్షణతో క్రీడా స్ఫూర్తితో ఆటల లో పాల్గొని జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో మండలానికి మంచి పేరు వచ్చేలా ప్రతిభ చూపించాలని ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే పోటీలను స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్ సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. రేపు బుధవారం బాలికలకు సంబంధించిన క్రీడ పోటీలు జరగనున్నాయి. ఈ క్రీడా పోటీలు పాఠశాలల క్రీడా సమైక్య కార్యదర్శి పెసరి తిరుమలేశ్, కండ్లపల్లి కిషోర్, ముత్యాల ప్రశాంత్ లు నిర్వహించారు..

## అతిథి అధ్యాపక పోస్టుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

సదాశివనగర్,సెప్టెంబర్2(తెలంగాణ పత్రిక):



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో నందు ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శోభారాణి తెలిపారు.తెలుగు,స్టాటిస్టిక్స్,కామర్స్,కంప్యూటర్ సైన్స్,కెమిస్ట్రీ సబ్జెక్ట్స్ లో అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు.అర్హతలు,అనుభవం కల్గిన మహిళా అభ్యర్థులు సెప్టెంబర్ 4 వ తేదీ రోజు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు కళాశాలలో 10:00 గంటలకు వచ్చి డెమో,ఇంటర్వ్యూకి హాజరు కావాలని సూచించారు.

## జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 2(తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ను జిల్లా ప్రెస్ క్లబ్ 33 మంది సభ్యులతోఏర్పాటు చేసిన స్టాఫ్ రిపోర్టర్ల బృందం కొత్తగూడెం తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కు చెందిన జిల్లా స్టాఫ్ రిపోర్టర్ల తో కూడిన బ్రోచర్‌ను రేగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగా వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తూ సమాజం పట్ల అంకితభావం కలిగిన మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్, కార్యదర్శి ముత్యాల రాజేష్, సభ్యులు గోపి, గొనెల సతీష్ కుమార్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో కొలువైన మహా నాయకులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి

**- చెరుకు ముత్యం రెడ్డి**

నార్సింగి సెప్టెంబర్ 02 తెలంగాణ పత్రిక :

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మాజీ సీఎం స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి,మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి 6వ వర్ధంతి నిర్వహించారు.అనంతరం ఇరువురి చిత్రపటాలకు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని వారు పేర్కొన్నారు. పేద విద్యార్థుల కోసం ఫీజు



రీయింబర్స్మెంట్, వైద్యం కోసం పేదలు ఇబ్బంది పడకుండా ఆరోగ్య శ్రీ పథకం,108 వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు సేవలు అందించారని పలువురు కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నారు.అనంతరం మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి మంత్రిగా నాలుగు పర్యాయాలు శాసనసభ్యుడిగా రెండు పర్యాయాలు శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్గా టీటీడీ బోర్డు మెంబర్ వెలుగు వెలిగిన ముత్యం రెడ్డిని,ముక్కుసూటి తనం అవినీతికి ఆమడ దూరం నమ్ముకున్న ప్రజలకు సేవచేయడం నిస్వార్థపరుడుని తాను తుది శ్వాసవిడిచే వరకు ప్రజాసేవకే అంకితమవుతానని ఎప్పుడూ చెప్పే ముత్యంరెడ్డి,తాను చెప్పినట్లుగానే ప్రజా జీవితంలోనే ఉంటూ తుది శ్వాస విడిచాడునీ ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్,మండల ఫిషర్మెన్ చైర్మన్ సుధాకర్,మాజీ టెలికం బోర్డు మెంబర్ రాజేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జానీ,మోతి లాలు,తాళ్ళ కృష్ణ గౌడ్,తదితరాలు పాల్గొన్నారు.

# ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ పైన ఒకరోజు వర్క్ షాప్

సెప్టెంబర్2(తెలంగాణ పత్రిక):





మేరా యువభారత్ (మై భారత్) పెద్దపల్లి, మరియు యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక ఆధ్వర్యంలో ఈరోజు ధర్మారం మండల్ వ్యవసాయ మార్కెట్ లో ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ పైన ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమము మొదటగా స్వామి వివేకానంద చిత్రపటానికి అతిధుల చేత పూలమాలవేసి ప్రారంభించడమైనది. కార్యక్రమానికి మొదటగా మై భారత్ పెద్దపల్లి డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం వెంకట్ రాంబాబు కార్యక్రమం ఉద్దేశాన్ని మరియు మై భారత్ నిర్వహించే వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జనరల్ మేనేజర్ డిస్టిక్ ఇండస్ట్రియల్ పెద్దపల్లి కీర్తి కాంత్ గారు మాట్లాడుతూ బ్యాంకు అకౌంట్లకు సంబంధించి అదే మాదిరిగా బ్యాంకుల ద్వారా పొందే అటువంటి వివిధ రకాలైనటువంటి లోన్స్ కు సంబంధించి లోన్స్ పొందే అటువంటి విధానం గూర్చి తెలియజేయడం జరిగింది . విచ్చేసిన, ఈ డి సి మేనేజర్ హరీష్ పెద్దపల్లి గారు మాట్లాడుతూ పరిశ్రమల శాఖ ద్వారా వివిధ రకాలైనటువంటి వ్యాపారాలు పరిశ్రమలు స్థాపించుకునే విధానం గూర్చి తద్వారా పొందే అటువంటి ఆర్థిక సహాయం గూర్చి వివరించడం జరిగింది. అదే మాదిరిగా జి.రవి అసిస్టెంట్ మేనేజర్, ఈ డి సి పెద్దపల్లి గారు మాట్లాడుతూ ప్రకృతి ద్వారా వచ్చేటువంటి వివిధ ఉత్పత్తులను ఏ విధంగా మార్కెటింగ్ చేయాలి, ఎక్కడ చేయాలి, అనే అంశాల పైన వివరించడం జరిగింది. ఏ సంతోష్ కుమార్ ఎం సి ఆర్ హెచ్ఆర్డి రిసోర్స్ పర్సన్ మాట్లాడుతూ టైం మేనేజ్మెంట్ డిసిప్లేన్ అదే మాదిరిగా కొన్ని సైబర్ నేరాలకు సంబంధించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కొమురయ్య గారు యువజన సంఘాల నాయకులు కన్నం అంజయ్య గారు రాంబాబు గారు మేడవేణి శ్రీను గారు దిలీప్ మరియు యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక వ్యవస్థాపక అధ్యక్షులు రేషవేణి మహేష్ గారు కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 60 మంది యువతి యువకులకు అతిధుల చేత సర్టిఫికెట్స్ మరియు పథకాల బుక్స్ ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక యూత్ కార్యదర్శి సిద్ధార్థ రాహుల్ ప్రచార కార్యదర్శి ఎండి ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి

వాంకిడి ,సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలం లోని సోనపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ బుధవారం పర్యటించారు.గ్రామం లో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ను పరిశీలించి సలహా సూచనాలిచ్చారు.వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని ' ప్రభుత్వం హయాంలో తెలంగాణ రాష్ట్రములో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు జోరుగా నిర్మాణాలు కొనసాగుతున్నాయని ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను



త్వరిత గతిన పూర్తి చేయాలని నాలుగు విడతల్లో నగదు లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతాయని ప్రశాంత్ అన్నారు. కాంగ్రెస్ మాటలా ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని గౌరవనీయ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టు ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డులు ప్రతి గ్రామంలో పంపిణీ చేశారు అని ఆయన అన్నారు. పది సంవత్సరాల కాలంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మండలంలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూం మరియు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని బిఆర్ఎస్ పార్టీని విమర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి , కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యులు సుశీల్, సెల్వట్కర్ ఆనంద్ రావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పటేల్, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఘనంగా వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి

గొల్లపల్లి సెప్టెంబర్ 02 తెలంగాణ పత్రిక :

గొల్లపెల్లి మండల కేంద్రంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల మనసుల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయిన మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 16వ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైయస్సార్ చేసిన సేవలు మరువలేనివి,పేదలకి ఉచిత విద్యుత్,పంట నష్టం జరిగిన రైతులకి భరోసా,పేదలకి ఉచిత వైద్యసేవలు అందించడానికి ఆరోగ్యశ్రీ ప్రారంభించారు,వృద్ధాప్య పింఛన్లు,పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్



మెంట్,దళితులు,వెనకబడిన వర్గాల అభివృద్ధికి అనేక పథకాలను,పేదలకు గృహ నిర్మాణా పథకాలు,ఐటీ రంగం,పరిశ్రమలకు ప్రోత్సాహం,రోడ్లు,విద్యుత్,మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేసారు అని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్, మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ సరసాని తిరుపతి రెడ్డి శనిగారపు మల్లేశం, ఇర్నల రాజేశ్వర్ రావు, పురంశెట్టి వెంకటేశం మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్, కొండ వెంకటేష్ గౌడ్ ,అవునూరి శ్రీధర్ కస్తూరీ హరికిరన్ , డైరెక్టర్లు ఓరుగంటి తిరుపతి, కొక్కల జలంధర్ ,చాద సత్తయ్య, కట్ట లక్ష్మణ్ రావు , పట్టణ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురంశెట్టి గౌతం,బీసీ సెల్ మండల అధ్యక్షులు కాషా గంగాధర్ నాయకులు రాపల్లి గంగన్న, కందుకూరు శ్రీనివాస్, రాజారావు, గురిజాల బుచ్చిరెడ్డి, తిరుపతి రెడ్డి, కసారపు ప్రవీణ్ గౌడ్, కోండ్రా గంగారెడ్డి,పస్తం నారాయణ, సుద్దాల శేఖర్ బుర్ర భూమయ్య గౌడ్ ,తుల్ల జెల్ల అనిల్,రంగు శ్రీనివాస్ గౌడ్,తాడగొండ విజయ్, చెవులమద్ది గంగాధర్ నక్క విజయ, గడప రవి,కంది వెంకటేష్ ,రామడుగు తిరుపతి, అంజి,మరంపెల్లి అర్జున్,నక్కగంగరాజం, కందుకూరి శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్లాంట్ ఫర్ మదర్' కార్యక్రమం: మొక్కల పెంపకానికి ప్రోత్సాహం

కోడిమ్యాల సెప్టెంబర్ 02. తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల మండలం నెమలికొండ, గ్రామం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించే లక్ష్యంతో నెమలికొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 'ప్లాంట్ ఫర్ మదర్' కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ వినూత్న కార్యక్రమం కింద ప్రతి విద్యార్థి తమ తల్లి పేరు మీద ఒక మొక్కను నాటారు.?ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కల ఆవశ్యకత గురించి,వాటిని పెంచడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఇంట్లో పెంచుకోవాల్సిన పూల మొక్కలు, పండ్ల మొక్కల గురించి కూడా తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, టీఏ భువన్, పాఠశాల సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో చిన్న వయసు నుంచే పర్యావరణ స్పృహను పెంపొందించడం చాలా అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# బడుగు, బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సుకై నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి వైయస్సార్

-రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక ):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సుకై నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి వైయస్సార్, అని,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి, సందర్భంగా,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచలో వర్ధంతి కార్యక్రమాలులి నిర్వహించారు. మంగళవారం పాల్వంచ,బస్ స్టాండ్ సెంటర్ లోని వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ బ్యాంకుల అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతుల కష్టాలను చూసి,ఒకే దఫా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయించిన మహోన్నత వ్యక్తి వైయస్సార్, అని కొనియాడారు. వైద్య చికిత్స కోసం రెండు లక్షల ఆరోగ్యశ్రీ పథకం, పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజుల రీయంబర్స్మెంట్ వంటి పథకాలు చేపట్టిన మహనీయుడు వైయస్ అని అన్నారు. వైయస్ ఆశయాల కనుగుణంగా, ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పేద ప్రజల సమస్యలపై స్పందించాలని,కొత్వాల, కోరారు. ఈ కార్యక్రమాల్లో,మాజీ జడ్పీటీసీ,సభ్యులు బరపటి వాసుదేవరావు, యర్రంశెట్టి ముత్తయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పెద్దమ్మగుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఐ ఎన్ టి యు సి, జిల్లా అధ్యక్షులు ఎస్ ఏ, జలీల్, ఆర్టిఏ, మెంబెర్ బాదార్ల జోషి కుమార్, ఎల్ డి ఎం, కోఆర్డినేటర్ బద్ది కిషోర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, కాల్వ భాస్కరరావు, కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, ఏడిఈ, వెంకటేశ్వర రావు, ఎస్.కె, చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, సందు ప్రభాకర్, గంగిరెడ్డి భువన సుందరరెడ్డి, కలగట్ల నాగిరెడ్డి, సామా వెంకటరెడ్డి, ఇట్టబోయిన రాజశేఖర్, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, తుమ్మల శివారెడ్డి, షేక్ బాషా, పాకలపాటి రోశయ్య చౌదరి, వాసుమల్ల సుందరరావు, మస్నా శ్రీనివాస్, కటుకూరి శేఖర్, గంధం నరసింహరావు, యర్రంశెట్టి మధు, భూక్యా గిరి ప్రసాద్, బండి నాగరాజు, సాంబయ్య, కొత్తపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ముఖ్యమంత్రి పదవిలో ఉన్న కాలంలోనే ప్రజలకు అనుకూలమైన సంక్షేమ పథకాలు, రైతుల కోసం గ్రీన్ రివల్యూషన్ లాంటి ప్రణాళికలు, పేదలకు అండగా నిలిచిన అనేక సంక్షేమ పథకాల ద్వారా తెలుగు రాష్ట్ర ప్రజల హృదయాలలో శాశ్వత స్థానం సంపాదించుకున్న దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఖమ్మం జిల్లా ఆర్బీజి అధ్యక్షులు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి , ఎల్ఐసి ఎండిఆర్టి ఏజెంట్, కేర్ హెల్త్ సీనియర్ అడ్వైజర్, మరియు సమాజ సేవలో ముందుండే కరాటే వేణు కలిసి ఘనంగా నివాళులర్పించారు. వైయస్ ఎప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే నాయకుడు. ఆయన పాలనలో పేదల కలలు నిజమయ్యాయి. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పథకం, రైతు రుణమాఫీ, జలయజ్ఞం వంటి గొప్ప పథకాలతో ప్రజలందరికీ సమాన న్యాయం కల్పించారు. ఈ సందర్భంగా నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా నాయకుడిగా ఎప్పటికీ మాకు ఆదర్శం. ఆయన చూపించిన దారి, ఆయన త్యాగం, ప్రజల పట్ల ఉన్న కరుణ మమ్మల్ని ఎల్లప్పుడూ ప్రేరేపిస్తూనే ఉంటాయి. ఇలాంటి నాయకులు అరుదుగా పుడతారు. ఈరోజు ఆయన వర్ధంతి సందర్భంగా మేమంతా ఆయనకు నివాళులర్పించడం మా అదృష్టంగా భావిస్తున్నాం" అని పేర్కొన్నారు. అలాగే కరాటే వేణు మాట్లాడుతూ "ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మహానేత వైయస్ ఎన్నో తరాలకు స్ఫూర్తి ప్రదాత. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాం. ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించే సామర్థ్యం ఆయనలో ప్రత్యేకం. వైయస్ ఎప్పటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోతారు" అని తెలిపారు. ఈ నివాళి కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆర్బీజి సభ్యులు, ఎల్ఐసి సహచరులు, కరాటే సంఘానికి చెందిన పలువురు పాల్గొని వైయస్ చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవించారు. వైయస్ వారసత్వం కేవలం రాజకీయాలకు మాత్రమే పరిమితం కాదు. ప్రజల కోసం నిరంతరం శ్రమించాలి, పేదల కోసం ఎల్లప్పుడూ అండగా ఉండాలి అనే స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శనం చేస్తుంది.

# ఈనెల 26న జరిగే టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

-నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి. దేవేందర్

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక:



ఈనెల 26న జరిగే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి. దేవేందర్ అన్నారు. మంగళవారం శంషాబాద్ సిద్ధాంతి లోని బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్లో టిడబ్ల్యూజేఎఫ్ రాజేంద్రనగర్ డివిజన్ స్థాయి సమావేశం డివిజన్ అధ్యక్షులు అలమనేటి గోపాల్ అధ్యక్షతన జరిగింది. యూనియన్ డివిజన్ కార్యదర్శి ఇలిటం బుచ్చన్న గత సమావేశాల నుంచి నేటి వరకు జరిగిన కార్యక్రమాలపై కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. సభ్యుల అందరి అభిప్రాయాలు తీసుకుని జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెడరేషన్ సభ్యులందరూ హోదాలతో సంబంధం లేకుండా మహాసభలను విజయవంతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ మూడవ మహాసభలు మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్నాయని అన్నారు. జిల్లా కమిటీ సూచించిన విధంగా రాజేంద్రనగర్ డివిజన్ కమిటీ సభ్యులు ముందుకు కదలాలన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి జర్నలిస్టులకు ప్రభుత్వాలు చేసిన లబ్ధి ఏమీ లేదన్నారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ, ఉద్యోగ భద్రత వృత్తి గౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యదర్శి బుచ్చన్న మాట్లాడుతూ జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులను తూచా తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. డివిజన్ అధ్యక్షులు ఏ. గోపాల్ మాట్లాడుతూ చర్చించిన అంశాలను వెంటనే అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారు కె. యాదయ్య, కోశాధికారి భానుమూర్తి, , ఉపాధ్యక్షులు పి. నర్సింహ యాదవ్ , సహాయ కార్యదర్శులు యాదగిరి, మద్దూరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి రాచమల్ల జ్ఞానేశ్వర్, ఎం కిట్టు ప్రసాద్, పి. విక్రమ్ కుమార్ , విజయ్ కుమార్, పి. శ్రీకాంత్ గౌడ్ , సుధీర్ కుమార్, హరీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా ఇవ్వకుంటే....కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ఖాయం

-యూరియా కొరత లేదన్న అధికారుల మాటలు నీటిమూటలేనా

-మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు

ఇల్లంతకుంట సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక :



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని మహిళ సంఘం గోదాం వద్ద యూరియా కోసం క్యూ కట్టిన రైతులను కలిసి, సమస్యలు తెలుసుకున్నా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కొరత లేదన్న అధికారుల మాటలు నీటిమూటలేనా అని అన్నారు. పోలీస్ పహారాలో యూరియా పంపిణీ చేస్తూ రైతులకు పంగనామాలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. మార్పు పేరుతో రైతులను ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రైతులు కన్నీరు పెడితే కాంగ్రెస్ ప్రభుత్వ పతనం తప్పదు అని. యూరియా దొరక్క రైతులు వర ఆరోగోస పడుతున్న కూడా జిల్లా కలెక్టర్ ఇప్పటి వరకు సమీక్ష నిర్వహించడం లేదన్నారు. గంటలకొద్దీ లైన్ లో నిలబడ్డా కూడా ఒక్క బస్తా యూరియా దొరికే పరిస్థితి లేదు అన్నారు.రైతు ప్రభుత్వం అని చెప్పే సీఎం రేవంత్ రెడ్డి మాటలన్నీ గాల్లో దీపం లాంటివే నా అని అన్నారు. సీఎం ఢీల్లీ టూర్లు...మంత్రులు హెలికాప్టర్ లో గల్లీ టూర్లు వేస్తూ ఎంజాయ్ చేస్తున్నారే తప్ప రైతుల సమస్యలు పట్టించుకోకుండా ఉన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏ ఒక్క రోజు రైతులు యూరియా లైన్ కట్టిన దాఖలాలు లేవు అని అన్నారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయకుంటే వేలాది మంది రైతులతో కలిసి కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, ఉడతల వెంకన్న , గుడిసెల జితేందర్ గౌడ్, గుండ ముత్తన్న,బిల్లవేని పరుశురాం, కముటం రాములు, అరె కొమురయ్య, ఎండి సాదుల్, బొల్లం వెంకటేష్, వోల్లాల రవి గౌడ్, ఆకుల శ్రీనివాస్, సావనపల్లి అనిల్ కుమార్, ర్యాగటి రమేష్, ఎంద్ర చందన్, శ్రీధర్, బాబు, పందుకు భాస్కర్, చిలువేరు సంతోష్ రెడ్డి, కూనబోయిన రఘు, బుర్ర బాలకిషన్, వడియాల సురేందర్ రెడ్డి, బొప్ప శీను, కుమార్ యాదవ్, పసుల బాలరాజ్, ముస్కు నరేష్,దయ్యాల మహేష్ సమీర్, కార్తీక్, దమ్మని మధు, కదురు శేఖర్, రాజేశం,బండారి మహేష్, కొట్టే వెంకన్న, కుడుముల నాగరాజు,నాగరాజు, శ్రీనివాసరెడ్డి, తిరుపతి, బెంద్రం తిరుపతిరెడ్డి, గుంటి మధు తదితరులు పాల్గొన్నారు...

# ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాల



మోతె , సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక

మండల పరిధిలోని మామిళ్ళగూడెం ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ , పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోల రామనర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం 9 10 తరగతులకు ప్రత్యేక తరగతులు సాయంత్రం 4.20 నుండి5.20 వరకు ఒక గంట గంట పాటు సెప్టెంబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు వచ్చే మొత్తం 84 తరగతులను తెలుగు నుండి సాంఘిక శాస్త్రం వరకు గల 6 సబ్జెక్టులకు సమానంగా 12 తరగతులు వచ్చేలా పక్క ప్రణాళికతో నిర్వహిస్తున్నామని దీని వలన విద్యలో వెనుకబడిన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని , ప్రభుత్వ పాఠశాలల పై ప్రజలకు నమ్మకం కలుగుతుందని , దీనిని విజయవంతంగా ముందుకు తీసుకోవడంలో ఉపాధ్యాయులకు కృషి ఎంతో ఉంటుందని కావున విద్యార్థులు , తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడంలో మా ఉపాధ్యాయ బృందానికి సహకరించవలసిందిగా కోరుచున్నాము.

# కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టేందుకే సిబిఐ దర్యాప్తు



మునగాల - ప్రతినిధి, సెప్టెంబర్ 2, (తెలంగాణ పత్రిక)

మాజీ సీఎం కెసిఆర్ ని బద్నాం చేసేందుకే సిబిఐ దర్యాప్తు చేపట్టారని ఇదంతా ఒక బూటకమని మునగాల బిఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై నల్లబ్యాడ్జిలతో నిరసన తెలుపుతూ సిఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్ కుమార్, కందిబండ సత్యనారాయణ లు మాట్లాడుతూ సిబిఐ విచారణ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని, గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్ కు తరలించేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రధాని మోడితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కాళేశ్వరంపై బూటకపు ఆరోపణలు చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. పిసి కమిషన్ అంతా ట్రాష్ అని, సిబిఐ విచారణ తెలంగాణ అస్థిత్వంపై దాడిచేసినట్లేనని అరోపించారు. ఎవరెన్ని కుట్రలు పన్నిన కెసిఆర్ ని ఏమీ చేయలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుపాముల సోసైటీ చైర్మన్ రామిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కోలా ఉపేందర్, ఎల్పి రామయ్య, నర్రా సత్యనారాయణరెడ్డి, ఇంద్రశేఖర్రెడ్డి, బెల్లంకొండ వెంకన్న, షేక్ రంజాన్, జిల్లేపల్లి రమేష్, జగన్నాధం, లంజపల్లి రాజేష్, గట్టు గురుమూర్తి, పాల్గొన్నారు.

# మంచినీళ్ల భావి సెంటర్ గణేష్ ఉత్సవ కమిటీ మహా అన్నదానం



కోదాడ : సెప్టెంబర్ 02 (తెలంగాణ పత్రిక )



కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలోని మంచినీళ్లబావి సెంటర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ. ప్రతి ఏటా గణేష్ నవరాత్రుల ఉత్సవ సంబరాలను ఘనంగా నిర్వహిస్తుంటామని, అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు. విగ్నేశ్వరుని ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత ఇరంకి తిరపయ్య ఈశ్వరి, పూసపాటి చిన్న వెంకన్న,టేరాల బాస్వామి, గూడెపు గోపి, షేక్ లాల్, కొండా లింగయ్య, గూడెపు వీరబాబు, బాల బోయిన వెంకట రాములు, పూసపాటి నరేష్, రుద్రారపు తేజ తదితరులు భక్తులు మరియు మహిళలు యువకులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ఖానాపురం హవేలీ ఎస్ఐ ఔదార్యం దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 2, ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



పాలేరు నియోజకవర్గంలోని 59వ డివిజన్ దానవాయిగూడెం కాలనీలో విషాదం నెలకొంది. స్థానికుడు బొడ్డు కృష్ణ (40) సోమవారం ఉదయం నడుస్తుండగా జారి పడిపోయాడు. తలకు రాయి తగలడంతో గాయాలు తీవ్రంగా ఉండటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ మృతితో గ్రామమంతా దిగ్భ్రాంతికి గురైంది. దినసరి కూలీగా పనిచేసే కృష్ణ కుటుంబ పరిస్థితులు చాలా దయనీయంగా ఉన్నాయని తెలిసిన ఖానాపురం హవేలీ ఎస్ఐ శ్రావణ్, పంచనామా నిర్వహణ అనంతరం మానవత్వం చాటుకున్నారు. దహన సంస్కారాలకు తనవంతుగా రూ.5,000 ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు చల్లా కృష్ణ, కాలనీ పెద్దలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. గ్రామస్థులు మాట్లాడుతూ %-% "పోలీసులు సాధారణంగా చట్టపరమైన చర్యలకే పరిమితం అవుతారని అనుకుంటాం. కానీ శ్రావణ్ గారు చూపిన మానవతా గుణం మాకు స్ఫూర్తి కలిగించింది. ఇలాంటి అధికారులు సమాజానికి ఆదర్శం" అని ప్రశంసించారు. కృష్ణకు భార్యతో పాటు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని, తండ్రి ఆకస్మిక మృతితో వారు భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారని గ్రామస్థులు వెల్లడించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎస్ఐ అందించిన సాయం వారికి కొంత ఆత్మస్థైర్యం కలిగించిందని వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జరిగిన పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు

నేరేడుచర్ల: సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక:



సరికొప్పుల నాగేశ్వరరావు అధ్వర్యం లో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. హుజూర్ నగర్ నియోజక వర్గం నేరేడుచర్ల మున్సిపాలిటీ లోని ప్రధాన కూడలి వద్ద హుజూర్ నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు అధ్వర్యం లో పవన్ కళ్యాణ్ గారి జన్మ దిన వేడుకలు నిర్వహించడం జరిగింది, భారీ కేక్ కట్ చేసి , కేక్ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా సరికొప్పుల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికలలో 100 శాతం విజయం తో దేశం లోనే గొప్ప విజయాన్ని అందేలా వ్యూహం రచించి కూటమి విజయం లో ప్రముఖ పాత్ర వహించింది జనసేన పార్టీ అని తెలియ చేశారు రాబోయే రోజుల్లో కూడా జనసేన పార్టీ తెలంగాణలో కూడా బలమైన శక్తి గా ఎదిగేలా పవన్ కళ్యాణ్ ఆలోచన చేస్తున్నారు అని తెలియ చేశారు..ఈ జన్మదిన కార్య క్రమంలో వాసు నాయడు,కొమ్మరాజు శ్రీను, నాగ చారి, సాయి చరణ్, అంజి, విజయ్,ఆనంద్,యూసుఫ్, మహేష్,ప్రతాప్, వంశీ మరియు జనసైనుకులు తదీ తరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ క్రికెట్ లీగ్‌లో కొడిమ్యాల విద్యార్థి సత్తా

కొడిమ్యాల సెప్టెంబర్ 02. తెలంగాణ పత్రిక.



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న "టూ డేస్ లీగ్ మ్యాచ్"లో కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న విద్యార్థి ఎర్రోజు తక్షిల్ అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు.హైదరాబాద్‌లోని మైనాబాద్‌లోని "వన్ ఛాంపియన్ క్రికెట్ స్టేడియం"లో జరిగిన తొలి రోజు మ్యాచ్‌లో 'గౌడ్స్ తరపున ఆడిన తక్షిల్, కేవలం 125 బంతుల్లోనే 156 పరుగుల భారీ సెంచరీని సాధించి నాటౌట్‌గా నిలిచాడు. అతని అజేయ ఇన్నింగ్స్‌తో కొడిమ్యాల కళాశాల కీర్తిని చాటిచెప్పాడు.?తక్షిల్ సాధించిన ఈ ఘనత పట్ల కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు, ఇన్చార్జి ఫిజికల్ డైరెక్టర్ బి. భాస్కర్, అధ్యాపకులు, తోటి విద్యార్థులు అతడిని అభినందించారు.ఈ ప్రదర్శన భవిష్యత్తులోనూ కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.

## వినాయక పూజ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు పర్వతాలు

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 02, తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ ప్రకాష్ నగర్ కాలనీలో వినాయక పూజా కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రేఖకు గణేష్ గుప్తా రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి మండల కార్యదర్శి నర్రగిరి బి ఓ సి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు పూజలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుట్ర నుండి కాళేశ్వరాన్ని కాపాడుకుందాం

-తెలంగాణకు నీళ్లు అందించిన అపర భగీరథుడు కేసీఆర్ పై నిందలా

-రాష్ట్రమంతా యూరియా సమస్యతో రైతులు అవస్థ పడుతుంటే మరోసారి డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజల దృష్టి మరల్చడం కోసమే ఘోష్ కమిషన్ నివేదిక.

-ఆత్మ కమిటీ మాజీ చైర్మెన్ బత్తుల వీరయ్య - బి ఆర్ ఎస్ పార్టీ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సుజాతనగర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి అక్కడనుండి సజాత్ నగర్ మెయిన్ రోడ్డు వరకు భారీ మోటార్స్ సైకిల్ ర్యాలీ నిర్వహించి నిరసనను తెలియజేశారు రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఘోష్ కమిషన్ నివేదికను రేవంత్ రెడ్డి ప్రభుత్వం హడావిడిగా అసెంబ్లీలో అర్ధరాత్రి రెండు గంటల సమయం లో ప్రవేశపెట్టిందని, కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ఖండిస్తూ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, సూచన మేరకు మాజీ మంత్రివర్యులు కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు సూచనతో ఈరోజు మండల కేంద్రాలలో బి ఆర్ ఎస్ పార్టీ సుజాతనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల ముందు సుజాతనగర్ మండల పార్టీ శ్రేణులతో కలిసి బైఠాయించి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసి డా.బి.ఆర్.అంబేద్కర్, విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం అక్కడనుండి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, పార్టీ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ నాయక్ మాట్లాడుతూ.%శ్రీ%కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చా రాజకీయాలకు పాల్పడుతుందని ఆగ్రహించారు కాళేశ్వరం ప్రాజెక్టులో అన్ని కంపార్ట్మెంట్లు పనిచేస్తున్నాయని, 665 పేజీలున్న నివేదికపై మాట్లాడేందుకు తగిన సమయం ఇవ్వకుండా, రాజకీయ కుట్ర కోణంలో రాష్ట్ర ప్రజలందరూ అసెంబ్లీని చూడకుండా నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి రెండు గంటల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్టును సీబీఐకి అప్పగించడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.సిబిఐ ఈడీలతో దేశ రాజకీయాల్లో అత్యంత ప్రమాదకరమైన స్థితిలో ఉంది అన్నారు రేవంత్ రెడ్డి ఎన్నికలు వస్తున్నాయి అంటేనే ఈ సిబిఐ ఈడీలతో దాడులు చేస్తున్నారు రాజకీయ పొందుతున్నారని చెప్పిన రేవంత్ రెడ్డి అర్ధ రాత్రికి రాత్రి కాళేశ్వరం కేసు ను సీబీఐ కి ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు ఆంధ్ర బనకచర్ల కు ల్యాండ్ క్లియర్ చేసేందుకే మోడీ చంద్రబాబు రేవంత్ చేతులు కలిపి పన్నిన దుష్టపన్నాగమే ఇది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ 10 సంవత్సరాల పరిపాలన కాలంలో మూడున్నర లక్షల కోట్ల అప్పులు చేస్తే కేవలం 18 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండున్నర లక్షల కోట్ల అప్పు చేసిందని కేసీఆర్, తొలి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మూడున్నర లక్షల కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి సంక్షేమం ప్రతి గడపకు చేరింది అని మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, 420 దొంగ హామీలతో గద్దెనెక్కి చేసిన అప్పులతో తెలంగాణ రాష్ట్రంలో చేసింది ఏమిటి అని ప్రశ్నించారు. 20 నెలలుగా మేడిగడ్డను ఎందుకు రిపేరు చేయలేదని ప్రస్తుతానికి కూడా అక్కడ 10 లక్షల క్యూసెక్కుల నీరు ఉన్నా కూడా ఎందుకు కొట్టుకొని పోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏ రకంగా నైనా బురద చల్లాలని కేసీఆర్ గారి ప్రతిష్టాన్ని దెబ్బతీసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ధ్వజమెత్తారు.. తెలంగాణ రాకముందు ధాన్యం ఎన్ని వేల మెట్టుకు తన్నులు పండింది నేడు ఎన్ని లక్షల మెట్రిక్ టన్నులు పండి తెలంగాణ ధాన్య భాండాగారంగా మారడానికి, అలాగే తెలంగాణ హార్దికంగా పురోగతి చెందడానికి కూడా కాళేశ్వరం ఉపయోగపడిందో ఈ యొక్క ఉదాహరణ చాలు కాళేశ్వరం ప్రాజెక్ట రైతాంగానికి ఎలా ఉపయోగపడిందో రైతాంగానికి తెలుసు అలాంటి కాళేశ్వరం ప్రాజెక్టు మీద బురద జిల్లాలని ప్రయత్నిస్తే ఖచ్చితంగా తెలంగాణ రైతాంగ ప్రజలు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య,మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్, మండల మాజీ రైతు సమరయ సమితి అధ్యక్షులు పెద్ద మల్ల నరేంద్ర ప్రసాద్ ,మాజీ మండల అధ్యక్షుడు హుస్సేన్ మాజీ ఎంపీటీసీ సభ్యులు తుం పూరి రాములు ,మాజీ సర్పంచులు గూగులోతు ,నెహ్రు ,బూరుగు ఈశ్వరయ్య,బానోతు లక్ష్మణ్,నిర్మల, కనుకుంట్ల రాములమ్మ, మాచిన శ్రీకాంత్, దొడ్డి రవి, కత్తి బాలకృష్ణ,డాక్టర్ సాంబశివరావు,ఇర్ఫాన్,జక్కుల పాల్గొన,గూగులోతు ప్రసాద్, తమ్మిశెట్టి అశోక్, నున్న వెంకన్న, మాలోత్ కుమార్, గూగులోతు సత్యనారాయణ,మాలోతు భీముడు,సిరివెళ్లి లక్ష్మయ్య,బండి అమృత రావు, మాలోతు. రాందాస్, గాజుల కృష్ణ,బానోత్ బాలాజీ నాయక్,చంద్రగిరి రామారావు,చంద్రగిరి నరేందర్, శేషాద్రి కిషోర్,ఆవాల కార్తిక్,చల్లా నాగేశ్వరరావు, గూని వెంకటేశ్వర్లు, గుగులోత్ భీమా నాయక్, కసనబోయిన నరసింహారావు,చిట్టి బాబు,చింతాల శ్రీరామ్, గూగులోతు కృష్ణ,గూని, వేణు. ఓర్సు విజయ్,,షేక్ జహీర్, కార్యకర్తలు పాల్గొన్నారు,

# కాళేశ్వరం ప్రాజెక్టు పై తప్పుడు ఆరోపణలు చెయ్యొద్దు

-మాజీ ఎంపీ

-సూర్యాపేట బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు

-బడుగుల లింగయ్య యాదవ్

మోతె , సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక



కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సిబిఐ కి ఘోశ్ కమిషన్ కు అప్పజెప్పడం పై మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ రాస్తారోకో కార్యక్రమంలో మాజీ ఎంపీ బి ఆర్ ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో కాళేశ్వరం ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందినదని పంటలు సస్యశ్యామలంగా పండినవని కాంగ్రెస్ వచ్చిన 20 మాసాలలో కాళే శ్వరం నీళ్లు రాకుండా చేసి సాగర్ నీళ్లు రాకుండా చేసి ఇక్కడి రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ యూరియా కూడా దొరకని దుస్థితి నెలకొన్నదని గెలిపించిన తర్వాత మాయమాటలు చెప్పి గెలిచిన తర్వాత ఒక హామిని కూడా నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు కాళే శ్వర ప్రాజెక్టును సిబిఐ కి ఇవ్వడం పై దుర్మార్గమైన చర్యని అప్రజాస్వామిక ఆలోచనలను వెంటనే విరమించుకోవాలని లేని ఎడల మా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వై వెంకటేశ్వర్లు , నిమ్మల శ్రీనివాస్ గౌడ్ , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ , యుగంధర్ రెడ్డి , మద్ది మధుసూదన్ , పగడాల వెంకటరెడ్డి , వెంకటేష్ , బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి యువజన కార్యకర్తలు పాల్గొన్నారు

# నిష్పక్షపాతంగా ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించాలి

-కొండాపురం భూ నిర్వాసితులకు

-ఎకరా కు 50 లక్షలు ఇవ్వాలి.

-రాజుపేట ను నిర్వాసిత గ్రామంగా ప్రకటించాలి.

-పర్యావరణ పరిరక్షణ సింగరేణి దే బాధ్యత.

-మాజీ ఎంపీ మీడియం బాబురావు

పినపాక,, సెప్టెంబర్ 02(తెలంగాణ పత్రిక)



మణుగూరు ఓసి విస్తరణలో భూములు కోల్పోయిన తిర్లాపురం, రామానుజవరం పంచాయతీలలో ఎంజాయ్మెంట్ సర్వే నిష్పక్షపాతంగా నిర్వహించాలని 2013 భూ సేకరణ చట్ట ప్రకారం అర్హులైన భూ నిర్వాసితులందరికీ మెరుగైన ప్యాకేజీ అందించాలని భద్రాచలం మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం స్థానిక శ్రామిక భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడుతూ గత కొండాపురం నుండి ఇప్పటి మణుగూరు ఓసి విస్తరణ వరకు అనేక అవకతవకలు జరిగాయని అన్నారు రెవెన్యూ సిబ్బంది చేతివాటం కారణంగా అర్హులైన నిర్వాసితులకు ఇంకా ప్యాకేజీ రానివారుఎందరో ఉన్నారని అన్నారు పాత కొండాపురం నుండి కొత్త కొండాపురం వరకు మూడుసార్లు భూములు కోల్పోయిన గిరిజన భూనిర్వాసితులకు ఎకరాకు 50 లక్షలు ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు1991లో ఓసి టు విస్తరణలో భాగంగా పాత కొండాపురం గ్రామాన్ని కాలి చేయించారని అప్పుడు ఎలాంటి చట్టాలు ఉపయోగించకుండానే గ్రామాన్ని బలవంతంగా తొలగించారని తెలిపారు మణుగూరు ఓసి కారణంగా రాజుపేట గ్రామం నిత్యం సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని అన్నారు రాజుపేట విషయంలో సింగరేణి యాజమాన్యం మొండిగా ప్రవర్తిస్తుందని అన్నారు సింగరేణి యాజమాన్యానికి సరైన పద్ధతి కాదు అన్నారు అలా అయితే 18 సంవత్సరాల వరకు ఆ గ్రామానికి ఎలాంటి ముప్పు తలపెట్టబోమని ఎలా చెబుతున్నారని అన్నారు నిత్యం బొగ్గు రవాణా కారణంగా ప్రజలు 18 సంవత్సరాలు అనారోగ్యంతో బాధపడాల్సిందేనా అని ప్రశ్నించారు వెంటనే రాజుపేట ను నిర్వాసిత గ్రామంగా ప్రకటించి ప్యాకేజీ అందించాలని డిమాండ్ చేశారు సింగరేణి యాజమాన్యం మణుగూరు ఏరియాలో పర్యావరణ పరిరక్షణ పై పూర్తి బాధ్యత వహించాలన్నారు ఓబి గుట్టలపై జంతువులకు ఉపయోగపడే పండ్ల మొక్కలు, నీడనిచ్చే చెట్లను నాటాలని డిమాండ్ చేశారు పర్యావరణాన్ని దెబ్బతీసే చెట్లను పెంచడం సరైనది కాదన్నారు దాని కారణంగా భవిష్యత్ తరాలకు తీవ్ర ముప్పు పొంచి ఉందన్నారు అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న గద్దల శ్రీనివాసరావు మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు. పినపాక దుబ్బ గోవర్ధన్. కరకగూడెం కొమరం కాంతారావు. అశ్వాపురం కార్యదర్శి పాయం నరసింహారావు. సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు కొడిశాల రాములు బండారు సారిక నాగేశ్వరరావు కొండ్రు గౌరీ. మడివి రమేష్ తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మాజీ సీఎం కేసీఆర్ పై అక్రమ కేసును పెడితే సహించేది లేదు



-కాళేశ్వరంపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్
-నీటిని ఆంధ్రకు పంపేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నం
-యూరియా కొరత తీర్చలేని ప్రభుత్వ అసమర్ధ పాలన
-దేవరుప్పులలో బీఆర్ఎస్ రాస్తారోకో..
-సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం
-రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక):

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు నిర్మించి, సాగునీటి కాలువల ద్వారా తెలంగాణ ప్రాంతానికి సాగునీరు అందించి సస్యశ్యామలం చేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై అక్రమ కేసు బనాయించే కుట్ర జరుగుతుందని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం జనగామ- సూర్యాపేట రహదారిలోని దేవరుప్పుల మండల కేంద్రంలోని చౌరస్తాలో మండల బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం అంటే%జ%3 బ్యారేజ్ లు, 15 రిజర్వాయర్లు, 21పంప్ హౌస్ లు, 203 కిలోమీటర్ల సొరంగం, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్,141 టీఎంసీల స్టోరేజ్ అని ఆయన వివరించారు. ఇంత పెద్ద



ప్రాజెక్టు లో ఒక్క బ్యారేజీలోని 3పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్ట్ పోయినట్టా.? అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో మిషన్ భగీరథ నీళ్ళు ఎక్కడివి.? ఎలా వస్తున్నాయని, ప్రజలకు తాగునీరు ఎలా అందిస్తున్నామనే విషయాన్ని ప్రభుత్వం అర్థం చేసుకోకపోవడం శోచనీయమన్నారు. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డనే కాదు అది అందులో ఒక భాగం అని ఆయన అన్నారు. కాళేశ్వరం పైన కాలయాపన చేసి మొత్తం గోదావరి జలాలను ఆంధ్ర కి తీసుకెళ్లే కుట్ర జరుగుతుందన్నారు. కాళేశ్వరాన్ని సిబిఐ కి అప్పజెప్పడం అంటే ఈ ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమే అని అన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ సీబీఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మాత్రం సిబిఐ కి అప్పజెప్పడం అనేది ఒక పెద్ద నాటక వ్యవహారం జరుగుతుందన్నారు.కాళేశ్వరం మొత్తం 94 వేల కోట్ల ఖర్చు అయితే ఒక లక్ష కోట్లు అవినీతి జరిగిందని అనటం అవేకమన్నారు. మేడిగడ్డకు సుమారుగా 150 నుండి 200 కోట్ల రిపేరు ఖర్చు అవుతుందని, అది కూడా మేడిగడ్డ నిర్మించిన కంపెనీ నే భరిస్తుందని చెప్పినా ఎందుకు రిపేరు చేయటం లేదని ప్రశ్నించారు.అసెంబ్లీలో తమ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అడిగిన ఏ ఒక్క ప్రశ్నకు అయినా సరిగ్గా సమాధానం చెప్పలేక సి.బి.ఐ కి అప్పగిస్తున్నారన్నారు. రిపేర్ చేయాలనే విషయాన్ని ఘోష్ కమిషన్ కూడా వెల్లడించిందన్నారు. ఒక్క



బ్యారేజ్ రిపేరు చేస్తే మిగతా ప్రాజెక్టు అంత బాగానే ఉంది అని కదా అర్థం కదా అని ఆయన అన్నారు. తెలంగాణ తెచ్చుకుందే నీళ్ల కోసం అని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు అదే నీళ్ళు ఆంధ్రాకి తరలిస్తూ మనం గోసపడే రోజులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తున్నది అన్నారు. నాడు కేసిఆర్ రైతులకు యూరియా బస్తాలు ఇస్తే నేడు రేవంత్ రెడ్డి ఢిల్లీకి డబ్బుల బస్తాలు మూసుకుపోతున్నాడని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి, జి సి సి మాజీ చైర్మన్ ధరావత్ గాంధీ నాయక్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తీగల దయాకర్, పార్టీ సీనియర్ నాయకులు బసవ మల్లేశం, కొల్లూరు సోమయ్య, చింత రవి, కోతి ప్రవీణ్, ఇనుముల రంగయ్య, ఎడమ నర్సిరెడ్డి, కొత్త జలంధర్ రెడ్డి, ఇంటి మల్లారెడ్డి, బసవ వెంకన్న, కారు పోతుల బిక్షపతి, కారు పోతుల యాదగిరి, ఆలకుంట్ల యాదగిరి, జోగు సోమ నరసయ్య, రామ్ సింగ్, ఏల సుందర్, మైదం జోగేశ్వర్, మేకపోతుల నరసింహ, గడ్డం రాజు, కత్తుల విజయకుమార్ రెడ్డి, కాడబోయిన యాదగిరి, సుడిగాల హనుమంతు, తాడేపల్లి మహేష్, కాడబోయిన రాజ్ కుమార్, మేకల సంపత్, షీలా తిరుమలేష్, చంద్రభాను, బోజ నాయక్, రాజన్న మహేష్ రామచంద్రు,కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు మున్సిపల్ ఓటర్లకు ఓటు హక్కు కల్పించాలి

-సమాజిక కార్యకర్త ప్రముఖ న్యాయవాది కర్నె రవి.

మణుగూరు సెప్టెంబర్ 2, తెలంగాణ పత్రిక.

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు దాదాపు ఇరవై ఏళ్లుగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు హక్కు కు దూరమవుతున్నారని సామాజిక కార్యకర్త కర్నె రవి మంగళ వారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. 2005లో మణుగూరు గ్రామపంచాయతీని ప్రభుత్వం మున్సిపాలిటీగా మార్చిందని అన్నారు. ఈ నిర్ణయం కోర్టులో సవాలు చేయబడి, తుది తీర్పు వచ్చే వరకు



గ్రామపంచాయతీగానే కొనసాగాలని గౌరవ న్యాయస్థానం ఆదేశించిందని తెలిపారు. అయినప్పటికీ, మణుగూరు ప్రజలకు జడ్పిటిసి/ఎంపీటీసీ ఎన్నికల్లోనూ, పంచాయతీ ఎన్నికల్లోనూ ఓటు హక్కు ఇవ్వకుండా అధికారులు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే దీని ఫలితంగా 2005 నుండి వేలాది మంది ఓటర్లు రాజ్యాంగబద్ధమైన తమ ఓటు హక్కు వినియోగించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగ విరుద్ధమై ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే చర్య. వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకొని ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేసి మణుగూరు ప్రజలకు జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి" అని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత" అని సూచించారు.

# కాళేశ్వరం మీద కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను నిరసిస్తూ

-గొల్లపల్లి మండల కేంద్రంలో ధర్నా, నిరసన తెలిపిన బి ఆర్ఎస్

గొల్లపల్లి సెప్టెంబర్ 02తెలంగాణ పత్రిక :

కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి ఆరోపణలకి కాలేశ్వరం ప్రాజెక్టు యొక్క కేసును సిబిఐ కి అప్పగించడం నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా మరియు ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేసి నిరసన కార్యక్రమం తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గోస్కుల జలందర్, బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, మాట్లాడుతూ తెలంగాణ ఆత్మ గర్వం కాళేశ్వరం ప్రాజెక్టు. కాళేశ్వరం ప్రాజెక్టు పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలలో కేసీఆర్ గురించి విషపు బీజాలు నాటే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని, రైతుల



భవిష్యత్ తరాల ఆశ కాళేశ్వరం కుట్రలతో కుతంత్రాలతో ఈ ప్రాజెక్టును కించపరుస్తూ ప్రయత్నిస్తోంది. ఈ కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం కేవలం ప్రాజెక్టు కాదు, ఇది తెలంగాణ రైతుల రక్తంతో చెమటతో నిండిన గౌరవం కాళేశ్వరం దాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత మన నీళ్లు, మన హక్కు మన భవిష్యత్తు, మన గర్వం కలిసి కాళేశ్వరాన్ని రక్షిద్దాం. కాలేశ్వరం ప్రాజెక్టు మొత్తం విఫలమైందని మాట్లాడడం సరికాదని, కాలేశ్వరం ప్రాజెక్ట్ అంటే మూడు బ్యారేజీలు,15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌస్ లు, 231 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాన్లు, 141 టీఎంసీల స్టోరేజీ, 530 మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240 టీఎంసీల నీటి ఉపయోగం, ఇంత పెద్ద ప్రాజెక్టులో 100 పిల్లర్లలో కేవలం 3 పిల్లర్లు కుంగడాన్ని రాద్ధాంతం చేస్తున్నారని, కమిషన్ల పేరుతో కేసీఆర్ గారిని బద్నాం చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని మాట్లాడినారు, నిరసన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ దిష్టి బొమ్మ కాల్చే క్రమంలో పోలీస్ లు ఆపే ప్రయత్నం లో బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోస్కుల జలందర్, మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, పాక్స్ చైర్మన్ చంధోలి వెంకట మాధవ్ రావ్, ఆవుల సత్యం, కాంపెల్లి హన్మాండ్లు, నేరెళ్ల గంగారెడ్డి, ఎరవేణి రమేష్, అధ్యక్షులు బాలాభక్తుల కిషన్, ఆవారి చందు, సామాల విరస్వామి, లింగారెడ్డి, నాయకులు అలిశెట్టి రవి,మారం రాజశేఖర్, నల్ల శ్యామ్, శోభన్ గౌడ్, కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత సస్పెన్షన్ పై కేసీఆర్ తీసుకున్న నిర్ణయానికి సంపూర్ణ మద్దతు

-నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మా రెడ్డి..

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్, 02(తెలంగాణ పత్రిక):

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కల్వకుంట్ల కవిత ని బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ కేసీఆర్ తీసుకున్న నిర్ణయానికి నేను సంపూర్ణ మద్దతు తెలుపుతున్నానని నర్సాపూర్ ఎమ్మెల్యే సుని తాలక్ష్మారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు కేసీఆర్ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని, చివరకు ప్రజల ఆశయాలను నెరవేర్చారని ఆమె గుర్తు చేశారు. ఇకపై కూడా ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ఆయన ధైర్యంగా ఎదుర్కొని, తెలంగాణ ప్రజల అభీష్టానికి అనుగుణంగా ముందుకు నడిపిస్తారని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. కేసీఆర్ తీసుకునే ప్రతి నిర్ణయం బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే కాకుండా తెలంగాణ ప్రజల శ్రేయస్సుకు దోహదపడుతుందని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఎంత మంది పార్టీకి ద్రోహం చేసినా, తెలంగాణ ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న బీఆర్ఎస్ పార్టీకి ఎటువంటి ముప్పు లేదని ఆమె స్పష్టం చేశారు. పార్టీలో క్రమశిక్షణ విషయంలో ఎటువంటి ఇహ, పర భేదాలు లేవని, కవిత విషయంలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయం మరోసారి దీనికి నిదర్శనమని ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు.. కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం... కొద్దిరోజులుగా కవిత చేసే పనుల వలన పార్టీకి నష్టం జరుగుతుంది బీఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, 60 లక్షల మంది సైనికులు, నాయకులు, కార్యకర్తలు ఉన్న సైన్యం కేసీఆర్ గతంలోనే చెప్పారు తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా సహించమని చెప్పారు కన్నకూతురు కంటే కూడా కష్టం లో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని తీసుకున్న నిర్ణయం



హర్షించదగ్గ విషయం పార్టీ కంటే ఎవరు పెద్ద వారు కాదనే విషయం ఈ నిర్ణయంతో స్పష్టమైంది ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు, ఈరోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్

# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

తుర్కయంజాల్ మున్సిపాలిటీ సెప్టెంబర్ 02 (తెలంగాణ పత్రిక ):-



మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆ మహానేతకు టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివకుమార్,తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు (మాజీ సర్పంచ్) కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ మంగళవారం తమ నివాసంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా చేసినటువంటి మహత్తర కార్యక్రమాలు ఆరోగ్యశ్రీ,ఫీజు రియంబర్స్మెంట్,రైతు రుణమాఫీ వంటి పథకాల ద్వారా ప్రజల గుండెల్లో ఇప్పటికీ ఆయన బ్రతికే ఉన్నారన్నారు. అటువంటి మహానుభావులు ప్రజల మనసులో స్థిరస్థాయిగా నిలిచిపోతారని ఈ సందర్భంగా ఆయన చేసిన మంచి పనులు గుర్తు చేసుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# తుది ఓటర్ జాబితా విడుదల

మునగాల - ప్రతినిధి, సెప్టెంబర్ 2, (తెలంగాణ పత్రిక)



మునగాల మండలం అన్ని గ్రామ పంచాయతీల తుది ఓటర్ జాబితాను మండల ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్ మంగళ వారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీల, వార్డుల వారిగా ముసాయిదా ఓటర్ లిస్ట్ లోని సరిచేసి తుది పబ్లికేషన్ మండల పరిషత్ కార్యాలయంలో, అన్ని గ్రామాలలో నోటీసు బోర్డు నందు పొందుపరిచినట్లు తెలిపారు. మండలంలోని 22 గ్రామపంచాయతీలకు గాను 210 వార్డులు, మొత్తం ఓటర్లు 36394 ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏంపిఓ నరేష్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా

-కట్ల చంద్రశేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గ, సెప్టెంబర్ 02,(తెలంగాణ పత్రిక)



చందానగర్ డివిజన్ పరిధిలోని వేంకుంట, ఇందిరనగర్,చందానగర్ లలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి వినాయక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందానగర్ డివిజన్ శివాజీ నగర్ ఆంజనేయ స్వామి మందిరం లో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో పూజలందుకుంటున్న గణనాథునీ, నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కట్ల చంద్రశేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కట్ల చంద్రశేఖర్ రెడ్డి, వినాయక నవరాత్రి ఉత్సవా నిర్వాహకులను అభినందించారు..

# కొప్పు శ్రీనుకు దక్కిన గణేష్ లడ్డు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 02 : తెలంగాణ పత్రిక :



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు నర్సయ్య గూడెంలో గణేష్ ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన లడ్డు పాటలో గ్రామానికి చెందిన కొప్పు శ్రీను రూ. 27,500ల కు పాట పాడి లడ్డును కైవసం చేసుకున్నారు. లడ్డును కైవసం చేసుకున్న కొప్పు శ్రీనును పలువురు అభినందించారు. ఆయన కుటుంబానికి వినాయకుని ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముదిరాజ్ గణేష్ లడ్డు రూ.31 వేలు

ముధోల్, 02సెప్టెంబర్(తెలంగా ణ పత్రిక)



మండల కేంద్రంలోని కోలి గల్లీ లోని ముదిరాజ్ గణేష్ లడ్డు వే లంపాట లో జీ. నర్సయ్య రూ .31వేలకు దక్కించుకున్నాడు. గత ఏడు రోజుల నుండి వినాయకుడి చేతిలో పూజల ను అందుకున్న వేలం పాట నిర్వ హించగా పోటాపోటీగా లడ్డు వేలం పాట జరగ్గా నర్సయ్య రూ. 31 వేలకు దక్కించు కావడంతో ముది రాజ్ గణేష్ కమిటీ సభ్యులు లడ్డు ను అందజేసి శాలువాతో ఘనం గా సన్మానించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళి



ఇల్లంతకుంట సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక :

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకుని ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి ఆనందరెడ్డి, ఒగ్గు రమేష్, మామిడి సంజీవ్, ఎలుక రామస్వామి, మామిడి రాజు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రోజు సంతోష్ కుమార్, ఎలుక స్వామి, మామిడి రాజేల్లం, దయ్యాల రామకృష్ణ, గుమ్మడి హరీష్ నవీన్, ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆశీస్సులతో ఆలయ నిర్మాణానికి రూ.1,00,116 లక్షల విరాళం అందజేత



సత్తుపల్లి, సెప్టెంబర్ 02 (తెలంగాణ పత్రిక):

కల్లూరు మండలం లోని హనుమా తండా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ నికి ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ ధరావత్ మోహన్ నాయక్ తమ వంతుగా రూ.1,00116 విరాళం అందజేశారు. రాష్ట్ర మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ దివ్య ఆశీస్సులతో విరాళంను ఆలయ కమిటీ చైర్మన్ ధరావత్ రాందాస్ నాయక్, కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ ఆలయ నిర్మాణంలో తమ వంతుగా ఆర్థిక చేయూత నిచ్చేందుకు మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లు కూడా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా భక్తులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు మోహన్ నాయక్ ను అభినందించారు.

# మున్సిపాలిటీ కార్మికులకుపెండింగ్ వేతనాలు వెంటనే అందించాలి. ఏఐటీయూసీ.

కల్లూరు ఆగస్టు 02 (తెలంగాణ పత్రిక):



మున్సిపాలిటీ కార్మికులు సిబ్బందికి వెంటనే వేతనాలు అందించాలని కోరుతూ కల్లూరు లోని మున్సిపాలిటీ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించి కమిషనర్ కు వినతిపత్రం అందించారు. కల్లూరు లోని మునిసిపాలిటీ పరిధిలో పలు విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది, కార్మికులు, కు గత మూడు నెలలుగా వేతనాలు అందక అవస్థలు పడుతున్నామని పెరిగిన వేతనాలు ,పెండింగ్ వేతనాలు, వెంటనే అందించి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కార్మికుల గౌరవ అధ్యక్షులు వేము రాంబాబు సలహాదారులు జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడిన దగ్గర నుంచి వేతనాలు అందడం లేదని పెరిగిన వేతనాలు నూతన జీవో ప్రకారం అందించాలని అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు పారిశుధ్య సామాగ్రి అందించాలని వ్యక్తిగత భీమా రెన్యువల్ చేయాలని ఏకరూప దుస్తులు అందించాలని కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ గౌరవ సలహాదారు దామాల దయాకర్ రావు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వజేర్మియా కోశాధికారి కంభంపాటి ప్రకాష్ కార్యవర్గ సభ్యులు సుధాకర్ మరియు మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు కమిషనర్ సంపత్ కుమార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.

# నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించాలి. తాసిల్దార్ శ్రీనివాస్ రావు

నూతనకల్, సెప్టెంబర్ 2 (తెలంగాణ పత్రిక )



నూతనకల్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవో ఆదేశాల మేరకు తేదీ 5.9.2025 - 6.9.2025 గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా రెవెన్యూ, పంచాయతీరాజ్ మరియు పోలీసు వారితో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా తగు జాగ్రత్తలు వహించి నిమజ్జన శోభాయాత్ర నిర్వహించాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని శాఖల వారీగా టీములను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సునీత, గ్రామ కార్యదర్శిలు,రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ నుండి బెస్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అవార్డు తీసుకున్న వీరవెల్లి శ్రీలత

నేరేడుచర్ల: సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక

ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన క్లాసెస్ నిర్వహిస్తూ ఉంటుంది ఇంపాక్ట్ లో నా రిసెల్ అనేది ఒక విభాగం, మహిళలు శారీరక మానసిక ఆధ్యాత్మిక ఆర్థిక తత్ సంబంధిత కార్యక్రమాలను నిర్వహిస్తారు సమాజంలో ఒక గుర్తింపు రావాలి అన్న ఉద్దేశంతో నా రీసెల్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు, మహిళలు వంటింటికే పరిమితం కాదు ఇంట్లో ఉండి ఆర్థికంగా సంపాదించుకోవచ్చు వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడే ధైర్యాన్ని ఇస్తుంది, నారీ సెల్లో 20 రీజియన్స్ నుంచి 20 మంది నారి సెల్ డైరెక్టర్లు ప్రతినెల అభ్యున్నతికి సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉంటారు. అందులో భాగంగా రీజియన్ 2 నుంచి వీరవెల్లి శ్రీలత నారీసెల్ రీజనల్ డైరెక్టర్ గా, సీడ్ బాల్స్ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటిఅంటే



విత్తనవంతులు దీని ముఖ్య ఉద్దేశం ఎవరు వెళ్లలేని ప్రదేశాలకి సీడ్ బాల్ చేసి విసరడం వల్ల అక్కడ అవి మొలకెత్తి ఒక మహా వృక్షంలో అవుతుంది మన ముందు తరాల వారికి ఆస్తిపాస్తులు ఇవ్వటం ఎంత ముఖ్యమో మంచి ఆరోగ్యం ఆయుష్షుని ఇవ్వటం కూడా అంతే ముఖ్యం ఉంటూ మిషన్ వన్ లాక్ సీడ్ బాల్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్గా ఆగస్టు 31 నాటికి ఒక లక్ష సీడ్ బాల్స్ టార్గెట్ ని కంప్లీట్ చేసినందుకు కాను బెస్ట్ ప్రాజెక్టు డైరెక్టర్ అవార్డును హైదరాబాదులో లకిడికపూల్ లో ఐసిఐ ఆఫీసు నందు మిషన్ 1 లాక్ సీడ్ బాల్స్ సాఫల్య సక్సెస్ మీట్ అన్న పేరుతో ఘనంగా సత్కరించి బెస్ట్ ప్రాజెక్టు డైరెక్టర్ అవార్డును అందజేయడం జరిగింది. ఈ సక్సెస్ అంతా కూడా 20 రీజియన్ నారీ సెల్ డైరెక్టర్స్ అందరూ కూడా ఐకమత్యంగా పనిచేసే 111111 సీడ్ బాల్స్ ని కంప్లీట్ చేశారు. ఈ కార్యక్రమానికి ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ మాధవి మేడం, నారీసెల్ అడ్వైజర్ నళిని టీచర్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వరి వడ్లమాని , యంగ్ అండ్ డైనమిక్ నారీసెల్ డైరెక్టర్ దేవరపల్లి తబిత, సంధ్యారాంకరణం, సునీత , జగదీశ్వరి , నవనీత,విజయలక్ష్మి, కీర్తి,శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియాను అందజేయాలి

-బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరప్ప

-జిల్లా యువత కార్యదర్శి భాస్కర్ డిమాండ్

టేక్మాల్ సెప్టెంబర్ 2: (తెలంగాణ పత్రిక) :

టేక్మాల్ మండలంలో రైతులకు సరిపడా యూరియాను అందచేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టేక్మాల్ జయశంకర్ సార్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప టీఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు లేకుండా పోవడం వల్లే యూరియా కొరత ఏర్పడి రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రతిరోజు రైతులు ఎరువుల దుకాణాల ముందు యూరియా



కోసం పడిగాపులు కాస్తూ చివరికి యూరియా లేకపోవడంతో తిరిగి ఇంటికి వెళ్లి పోతున్నారు ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడడంతో రైతులందరికీ యూరియా అవసరపడుతుంది కావున రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము అదేవిధంగా యూరియాకు అదనంగా పొటాష్ కొంటేనే యూరియాను అందజేస్తామని అనడం సరికాదు, రైతులపై ఇదొక ఆర్థిక భారం పడుతుంది. ఎరువుల దుకాణాల యజమానులు ఇలా చేస్తున్నారు అని అధికారులకు ప్రభుత్వానికి తెలియదా, పోటాష్ తీసుకోవాలని రైతులకు ఒత్తిడి సరికాదు అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కమ్మరి సిద్దయ్య మాజీ సర్పంచులు సాయిలు, సంగయ్య, నారాయణ,దుర్గేష్,భాసంత్ రావు,రమేష్ నాయక్ గోవింద్ చారి, సాయిబాబా, బొబ్బిలి సుధాకర్,సుబేదార్ సురేష్,చిలకమర్రి దుర్గారెడ్డి ,యాదయ్య మహేందర్ రాఘవేందర్, రాజునాయక్ ,సాయిబాబా, ఈశ్వరప్ప, దుర్గయ్య, కిష్టయ్య, యాదయ్య,మల్లేశం,సలావుద్దీన్, సత్యనారాయణ, బాలకృష్ణ రజాక్. రాములు రమేష్, నాగయ్య, సంజీవులు, శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీలను ఇచ్చి రాష్ట్ర ప్రజలను నయావంచనకు గురి చేసి, మోసం చేయడాన్ని

హుస్నాబాద్ .తెలంగాణ పత్రిక.02 :

నిరసిస్తూ ఆరు గ్యారంటీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు శ్రీ బైరి శంకర్ ముదిరాజ్ గారు ఆధ్వర్యంలో సిద్ధిపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి గారు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ ధర్నాకు హుస్నాబాద్ నుంచి బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు



వేల్పుల నాగార్జున్, బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, మండల కార్యదర్శులు బసిరెడ్డి రాకేష్ రెడ్డి, బానోతు అనిల్



నాయక్, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్,ఇల్లందుల తిరుపతి, నారోజు నరేష్, లకవత్ శారద, బీజేపీ నాయకులు కరివేద సంజీవ్ రెడ్డి, బూత్ అధ్యక్షులు బొనగిరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగరవిష్ణువర్ధన్ రెడ్డి

-మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి

-ఆరుట్లలో ఘనంగా వైఎస్ వర్ధంతి కార్యక్రమం

మంచాల సెప్టెంబర్ 02 (తెలంగాణ పత్రిక):-

ప్రజా సంక్షేమం కోసం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి అన్నారు.మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి



సందర్భంగా ఆరుట్ల గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్ ల ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు బాటలు వేసిన ఆయన పేదల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు.తన పాలనాదక్షతతో రాష్ట్రానికి దిశానిర్దేశం చేశారన్నారు.అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి పాటు పడ్డారని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య,మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్,మార సురేష్,బుట్టి కృష్ణ,కంబాలపల్లి బుగ్గరాములు,తలారీ కృష్ణ,ఎండి అశ్రఫ్,ఉడుతల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా సాలూర మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి

తెలంగాణ దినపత్రిక. సెప్టెంబర్ 2:

బోధన్ నియోజకవర్గంలోని సాలుర మండలంలో మంగళవారం రోజున ఖాజాపూర్, హున్సా, మందర్న పలు గ్రామాల్లో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జిల్లా వ్యవసాయ రెవెన్యూ అధికారులతో, పార్టీ నాయకులతో కలిసి వరద ముంపు ప్రభావిత గ్రామాల పంటలను, కూలిన ఇళ్లను పర్యటించి పరిశీలించారు. గ్రామాల్లో ప్రకృతి విపత్తు కారణంగా పంట నష్టం వాటిల్లిన రైతులు, ముంపు బాధితులు అధైర్య పడవద్దని, అన్ని విధాలుగా ఆదుకుంటామని, ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి రైతులకు గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద ముంపు వల్ల రైతుల పంటలు నష్టపోవడం దురదృష్టకరం. కానీ రైతులు భయపడవద్దు. ప్రభుత్వ సహాయం అందించేలా పూర్తి స్థాయిలో కృషి చేస్తాం అని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారులు గంటల వ్యవధిలో ప్రాథమిక అంచనాలు వేసినందుకు ఎమ్మెల్యే ప్రశంసలు తెలిపారు. ఇప్పటికే నష్టం వివరాలను నివేదిక రూపంలో ప్రభుత్వానికి సమర్పించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ ఎమ్మెల్యేకు వివరించారు. పలు గ్రామాల్లోని వరద కారణంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్నాయని, వాటిని తక్షణమే మరమ్మతు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండల వ్యాప్తంగా రోడ్లు, నీటి పారుదల, పరిశుభ్రత సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు .ఈ



కార్యక్రమం పరిశీలనలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాని, జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, పిసిసి డెలిగేట్ గంగా శంకర్, బోధన్ ఏఎంసీ చైర్మన్ చీల శంకర్, వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ అల్లె జనార్ధన్, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# నవరాత్రి ఉత్సవంలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం

**-అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బొక్కల ఆరోగ్యం**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 02. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం కేంద్రం పరిధిలోని, మదనాపురం గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, మహా అన్నదాన కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా, లింగాల రాధా సుధీర్ రెడ్డి లా చేతులు మీదుగా, ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బొక్కల ఆరోగ్యం, ఉపాధ్యక్షుడు ఆకాష్ , యూత్ సభ్యులు మనుబోతుల స్వామి, బొక్కల ప్రతాప్, ముదిగొండ రవి, మొక్కల స్వామి, మనుబోతుల శీను, బొక్క నరసయ్య, మనుబోతుల సంపత్, బొక్కల శ్యామ్, బొక్క కృష్ణ, మట్టి రాజు, భాష, పులిపాక కుమార్, స్వామి, మొక్కల రాజు, ముదిగొండ విష్ణు, బొక్క శ్రీను, బొక్కల మహేందర్, ముదిగొండ వెంకటేష్, రాజు, సాయి, ముదిగొండ వెంకటేష్, బోక్క నరేష్, గ్రామ పెద్దలు లింగాల యాదిరెడ్డి, లింగాల రణధీర్ రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, అల్లాడి స్వామి, మంచోజు చంద్ర చారి, ఎదురవైనా ముత్తయ్య, నారసం రాజు, అల్లాడి వెంకన్న, భూక్య సక్కురు, బాలు, కిషన్, మాలోత్ బాలు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# కనీస మౌలిక వసతులు లేని బిసి, ఎస్సీ సంక్షేమ హాస్టల్లు

హుస్నాబాద్ . తెలంగాణ పత్రిక . 02 :





నేషనల్ హ్యూమన్ రైట్స్ ఎన్జీవో జాతీయ అధ్యక్షులు ఐలేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెందోట భూ శంకరాచారి పర్యవేక్షణలో కోహెడ మండల మండల అధ్యక్షులు అరె కిశోర్ ఆధ్వర్యంలో కోహెడ మండలంలోని శనిగరం గ్రామం లో ఉన్న ప్రభుత్వ బిసి మరియు ఎస్సీ సంక్షేమ హాస్టళ్లను జిల్లా కమిటీ ఈరోజు సందర్శించడం జరిగింది. అక్కడ బీసీ హాస్టల్లో విద్యార్థుల కనీస మౌలిక సదుపాయాలు కూడా సరిగా లేవు అందులో బోర్ పని చేయక కేవలం పూర్తిగా మిషన్ భగీరథ వాటర్ పైనే ఆధార పడవలసిన పరిస్థితి, తాగునోటికి ఊర్లో ఉన్న ఆర్వో ప్లాంట్ ద్వారా క్యాన్లతో తెచ్చుకోవాల్సిన పరిస్థితి, ఇక మరుగుదొడ్ల విషయం అయితే పూర్తిగా శిథిలావస్థలో నిరుపయోగంగా ఉన్నవి వారు ఆరు బయటనే స్నానాలు చేస్తున్నారు మరియు బహిర్భూమి వెళ్ళుటకు వెనకాల ఉన్న గుట్ట వద్దకు చెట్ల కిందికి వెళ్ళవలసిన పరిస్థితి, కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ కింద ప్రతి ఇంటికి మరుగుదొడ్డి కట్టిస్తుంటే ప్రభుత్వ హాస్టల్లో కనీసం ఒక మరుగుదొడ్డి కూడా ఉపయోగంలో లేని దరిద్ర పరిస్థితి ఉంది, విద్యార్థులు బహిర్భూమికి బయటకి వెళ్లడం వలన ఆ గుట్ట చుట్టుపక్కల పాములు తేళ్ల సంచారంతో నానా అవస్థలు పడుతున్నారు, వెనకాల ఉన్న గుట్ట నుండి వచ్చే జాలు నీరు వలన హాస్టల్ పరివారిక ప్రాంతం మొత్తం నాచుతో తయారై అందులో జారిపడి గాయాలయ్యే పరిస్థితి ఉన్నది,అసలు ఈ హాస్టల్ లో ఉండడానికి యోగ్యమైన ఒక్క ఫెసిలిటి లేని పరిస్థితి,విద్యార్థులు సబ్బుల బిల్లులు కూడా 5 నెలలకు ఒకసారి ఇచ్చే పరిస్థితి, పై విషయాలపై అందుబాటులో ఉన్న సిబ్బందిని ఆరా తీయగా గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ బోరు పూర్తిగా పని చేయకుండా ఉండడం వలన విద్యార్థులు మిషన్ భగీరథ వచ్చే గంట టైం లోనే బకెట్లతో నీళ్లు తెచ్చుకుని బయటనే స్నానం చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని, త్రాగునీరు ఊరిలోకి వెళ్లి తెచ్చుకునే పరిస్థితి ఉన్నదని, విద్యార్థులు బహిర్భూమికి వెళ్లాలంటే రాత్రి వాచ్మేన్ వెంబడి ఉండి సెల్ ఫోన్ తో లైట్ పెట్టుకొని ఆ గుట్టకు తీసుకెళ్లవలసిన దరిద్రమైన పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు, ఎన్నోసార్లు ఎంతో అధికారులు,చివరగా జిల్లా కలెక్టర్ గారు వచ్చిన పై విషయాలు తెలియజేయగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు తప్ప ఒక చిన్న పరిష్కారాన్ని కూడా ఎవరు చూడలేకపోయారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు, స్థానిక ఎస్సీ హాస్టల్లో కూడా 9 మరుగుదొడ్లకు గాను రెండు మరుగుదొడ్లే 60 మంది విద్యార్థులకు ఉపయోగంలో ఉన్నాయని, మధ్యలో కొంత భాగం బెడ్డు పోస్తే క్రీడా సమయానికి అనుకూలంగా ఉంటుందని, అలాగే కిచెన్ స్లాబ్ పైనుంచి పెచ్చులు ఊడిపోయే ప్రమాదం ఉన్నందున పునరుద్ధరించాలని అక్కడ ఉన్న సిబ్బంది తెలిపారు. పై విషయాలపై మాట్లాడుటకు వార్డెన్లను సంప్రదించగా వారు స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో ఫోన్ చేయగా పై సమస్యలను ఉన్నాయని వివిధ సందర్భాల్లో అధికార దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు, కావున కలెక్టర్ గారు వెంటనే పై సమస్యలపై స్పందించి నిరుపేద బీసీ,ఎస్సీ విద్యార్థులు చదువుకోవడానికి ఉండే వసతి గృహంలో మౌలిక వసతులను మెరుగుపరిచి విద్యార్థుల ఉన్నత జీవితానికి తోడ్పాటు అందించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో జిల్లా కమిటీ పక్షాన కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు భూ శంకరాచారి, జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు రవీందర్, జిల్లా సహాయ ప్రధాన కార్యదర్శి కట్కోజ్వల భూశంకర్, జిల్లా కన్వీనర్ సొల్లేటి ఆంజనేయులు, జిల్లా మీడియా సెల్ ఇంచార్జ్ జాల శ్రీనివాస్, హుస్నాబాద్ మండల్ ఆర్గనైజర్ సెక్రెటరీ గడిపే సంపత్, కోహెడ మండల అధ్యక్షులు అరె కిశోర్, మరియు మైల తిరుపతి, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై కుట్రలు చేస్తే సహించం, మరోఉద్యమానికైనా సిద్ధం

(తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 2కూసుమంచి :





బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గారి ఆదేశాలతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పై రాష్ట్ర ప్రభుత్వం బిజెపితో చేతులు కలిపి చేస్తున్న కుట్రలకు నిరసనగా కూసుమంచి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన మరియు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, తదనంతరం బస్టాండ్ సర్కిల్లో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో కార్యకర్తలను, రైతులను ఉద్దేశించి బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆసిఫ్ పాషా, పార్టీ జిల్లా నాయకులు మల్లిడి వెంకటేశ్వరరావు, బారి మల్సూర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై వేసిన ఘోష్ కమిషన్ పేరుతో ఉద్యమనేత కేసీఆర్‌పై కాంగ్రెస్, బీజేపీ కుట్రలు చేస్తే తెలంగాణలో మరో ఉద్యమం తప్పదని. హెచ్చరించారు తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఔన్నత్యాన్ని దెబ్బతీయడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధానమంత్రి మోదీ , మరియు చంద్రబాబునాయుడు ముగ్గురు కలిసి కుట్ర పన్నుతున్నారని వారు ఆరోపించారు, కాళేశ్వరం ప్రాజెక్టును మూసి వేయడంతో గోదావరి నీళ్లను ఆంధ్ర ప్రాంతానికి తరలించకపోవడానికి ఈ తతంగమంతా నడుస్తుందన్నారు ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు కాంగ్రెస్ పార్టీ కారేశ్వరం ప్రాజెక్టు పై విష ప్రచారం మానేసుకుని నిజాలు ఒప్పుకోవాలి అని అన్నారు ఏదైతే జస్టిస్ ఘోష్ రిపోర్టు మొత్తం తప్పుల తడక ఉంది నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్ర నికి ఒక వర ప్రదాయిని అని అన్నారు, కేసీఆర్ గారి మీద కావాలని బురద జల్లడానికే అసెంబ్లీ పెట్టారు కానీ ప్రజలకు వరదల పట్ల ఈ ప్రభుత్వం ఏ మాత్రం బరోసా కల్పించలేదు ముఖ్యంగా రైతులకు యూరియా సరఫరా చేయలేక చేతులెత్తేసిన అసమర్థ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా, జిల్లా నాయకులు మల్లేడి వెంకన్న, సోషల్ మీడియా అధ్యక్షులు వద్యా బాలకృష్ణ, యూత్ ప్రెసిడెంట్ తంగిళ్ళ బుచ్చిబాబు, ఎస్సీ సెల్ గోపి రాము,బికయ్య నాయక్, భారీ మల్సూర్,తోట యాదగిరి, మాజీ ఎంపీటీసీ సంతోషి,యంకులు, మండల్ నాయకులు.. బానోత్ శ్రీను, జీవన్ కొలిశెట్టి శీను ,పడిశాల గోపి , బాలకృష్ణ,యాదగిరి, భారీ రమేష్ , నాగయ్య, నాగులు సతీష్,వీరబాబు, ఉదయ్, బక్కతట్ల ఉప్పయ్య, ఆడెపు వీరభద్రం, వెంకటేశ్వర్లు,సన్ మంత్రావవు, ఆత్కూరి వీరబాబు,నవీన్, శ్రీధర్, రంజాన్, రవి,జీవన్,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విజ్ఞాన్ కళాశాల వినాయక లడ్డును కైవసం చేసుకున్న బన్నీ

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 02 తెలంగాణ పత్రిక:

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిది వికాస్ నగర్ కాలనీలో ఉన్న శ్రీ విజ్ఞాన్ కళాశాలలో కొలువైన వినాయకుడి లడ్డూని సోమవారం నాడు కళాశాలలో విద్యనభ్యసిస్తున్న బీకాం మూడవ సంవత్సరం విద్యార్థి కే బన్నీ లడ్డును 18,500 రూపాయలకు వేలంపాటలో పాల్గొని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో వినాయక పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులందరికీ ఆయురారోగ్యాలు వినాయకుడు దయచేయాలని కోరారు. భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని భక్తీశ్రద్ధలతో వినాయక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



## వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు - 51 రోజుల్లో ఆదాయం రూ.16,50,038



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రికద:

బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 51 రోజుల వ్యవధిలో హుండీ ఆదాయం రూ.16,50,038 వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇన్స్పెక్టర్ రంగారావు, కార్యనిర్వహణాధికారి గుప్తా, పాలకమండలి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ధర్మకర్తలు శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్, పూజారి కృష్ణ పొన్నబోయిన రాజు, బాజా భాస్కర్ గౌడ్, వీరస్వామి యాదవ్, బజరంగ్ సింగ్, యాదగిరి గౌడ్, శ్రీమతి ఆశ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు భాస్కర్ రెడ్డి, నాగేందర్ గౌడ్, లక్ష్మీనారాయణ కూడా లెక్కింపు కార్యక్రమంలో భాగమయ్యారు. అలాగే ఆలయంలో అన్నదాన హుండీ ఆదాయం రూ.75,599 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# వ్యక్తి అదృశ్యం

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 02 తెలంగాణ పత్రిక.:



దుకాణానికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్ గూడ గ్రామానికి చెందిన జటావత్ శ్రీనివాస్( 35 ) సోమవారం నాడు మధ్యాహ్నం మాన్సన్ పల్లి చౌరస్తాలో ఉన్న ఆటోమొబైల్ దుకాణానికి వెళ్లి వస్తానని భార్యతో చెప్పగా తాను కూడా వస్తానని అనడంతో రావద్దని భార్యపై శ్రీనివాస్ గొడవకు దిగి ఇంటి నుండి వెళ్లిపోయాడు. వెళ్లిన శ్రీనివాస్ తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు మన్ సన్ పల్లిలోని ఆటోమొబైల్ దుకాణం కి వెళ్లి శ్రీనివాస్ గురించి అడగగా అక్కడికి రాలేదని వారు చెప్పడంతో చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికి బంధువులను సంప్రదించినా ఆచూకీ లభించకపోవడంతో శంషాబాద్ పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. తప్పిపోయిన శ్రీనివాస్ గులాబీ రంగు టీ షర్ట్ నీలం రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని అతడు తెలుగు లంబాడ హిందీ భాషలు మాట్లాడుతాడని తెలిపారు.

# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

పెద్దపల్లి జిల్లా ఆర్సీ, సెప్టెంబర్ 2(తెలంగాణ పత్రిక):

పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు పెద్దపల్లి మజీద్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.10 నిమిషాలు మౌనం పాటించి వైఎస్సార్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మండుటెండలను లెక్కచేయకుండా కొన్ని వేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ గ్రామ గ్రామాన పేద బడుగు బలహీన వర్గాల అవసరాలను గుర్తించి పార్టీని అధికారంలోకి తెచ్చారని గుర్తు చేశారు. హామీ ఇచ్చి ముఖ్యమంత్రి అయిన వెంటనే రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలిచేలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నెత్తెట్ల కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు నదీమ్, నల్లగొండ కుమార్, ఫణీంద్ర, భూపతి, కళ్యాణ్, గంగుల రాకేష్, అడప సంతోష్, కళ్యాణ్, నక్క సంతోష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించిన కార్యకర్తలు

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 2 తెలంగాణ పత్రిక



అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ ఎడమ రాజేష్ ఆధ్వర్యంలో జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారి 54వ జన్మదినాన్ని పటాన్‌చెరు నియోజకవర్గంలో జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు. పవన్ కళ్యాణ్ గారిపై భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాలకే కాకుండా జాతీయ రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో జనసేన నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వై.ఎస్.ఆర్ వర్ధంతి కార్యక్రమం



(తెలంగాణ పత్రిక)సెప్టెంబర్ 2 కూసుమంచి:

కూసుమంచి మండల కేంద్రంలోని మినీ గాంధీ భవన్ లో దివంగత ముఖ్యమంత్రి డాఎఎ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు నిర్వహించారు ఈ సందర్భంగా దివంగత నేత చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్దాంజలి ఘటించారు ఈ కార్యక్రమం లో మొహమ్మద్ హాఫీజుద్దీన్ గణపేశ్వరాలయ కమిటీ చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి బానోత్ పిర్యా నాయక్,బెల్లంకొండ వెంకన్న,చెన్ను వెంకటరణ,బారి వీరభద్రం, గుండా భూపాల్ రెడ్డి,బెల్లంకొండ కిరణ్,కందుల వెంకన్న,అంతోటి వెంకన్న,హలావత్ రెడ్యా నాయక్,గుండా విజయపాల్ రెడ్డి,భస్మంగి మధు, శానం కృష్ణ, వద్య సైదులు, హలావత్ వీర్య, లింగ తదితరులు పాల్గొని దివంగత నేతకు నివాళులు అర్పించారు.

# కాంగ్రెస్ నిరాధార ఆరోపణలకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ ర్యాలీ

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 02 (తెలంగాణ పత్రిక):-



కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నిరాధార ఆరోపణలు చేస్తూ విచారణ పేరుతో సిబిఐ కి అప్పగించి కొత్త కుట్రలకు పాల్పడుతోందని నిరసనగా మంచిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు.రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్,మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) నేతృత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించిన అనంతరం చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో ధర్నా చేసి కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వై ఎస్ ఆర్ 16 వ వర్ధంతి వేడుకలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 2. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, మహా నేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ, వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్లా నారాయణరెడ్డిలు మాట్లాడుతూ.. భారతదేశం లోనే మొట్ట మొదటి సరిగా పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ, 108 పథకాలను పరిచయం చేసి న్యాయం చేసిన గొప్ప మహనీయుడు వైయస్సార్ అని కొనియాడారు. రైతును రాజుగా నిలిపి పేద ప్రజల తలరాతను మార్చిన దేవుడు వైయస్సార్ అని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను సాధించే దిశగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లు రమేష్, మాజీ వైస్ ఎంపీపీ జంపయ్య, మాజీ ఎంపీటీసీ సురేష్, నరేందర్, యూత్ నాయకుడు కిరణ్, మండల నాయకులు వేణు, సతీష్, మహేందర్, అనిల్, బిక్షపతి, వెంకన్న

# రాష్ట్ర ముఖ్య మంత్రి , మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలిపిన మండల నాయకులు

ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 02 :



తెలంగాణ రాష్ట్రంలో బిసి లకు రాజకీయ ఆర్థిక సామజిక వారీగా 42% రిజర్వేషన్ కల్పించి మంత్రి వర్గ తీర్మానం చేసినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి గారికి మంత్రివర్గానికి ఏన్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధన్యవాదములు తెలుపుతు నేడు చంద్రుగొండ మండల ముఖ్య మంత్రి గారి పర్యటనను విజయవంతం చేయ0డి అని కాంగ్రెస్ పార్టీ ఏన్కూర్ అధ్యక్షులు మండల స్వర్ణ నరేందర్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏన్కూర్ సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు, సర్పంచ్ భూక్యా లాలు, కృష్ణ ప్రసాద్, మొగిలి నాగరాజు, ముక్తి వెంకటేశ్వర్లు, పటాన్ మజీద్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం

- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి..
- చిట్యాల ఆదర్శ పాఠశాల, కళాశాల, వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే..
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే..

లిచిట్యాల, తెలంగాణ పత్రిక:





ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం రోజు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాల, వసతి గృహాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదుల్లో కలియ తిరుగుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పాఠశాల గ్రౌండ్లో వర్షపు నీరు నిలుస్తుందని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అట్టి సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థుల వసతి గృహంలో వేడినీళ్ల కొరకు గ్లీజర్, దోబీ ఘాట్ కావాలని అడగ్గా, వెంటనే ఎమ్మెల్యే సంబంధిత శాఖ ఏఈ జీవన్ కుమార్ కు ఫోన్ చేసి అట్టి పనులకు అవసరమైన ఎస్టిమేట్స్ తయారు చేయాలని కోరారు. వీలైనంత త్వరగా అట్టి పనులను ప్రారంభించి, పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు పెడుతున్న భోజనం బాగుందని ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. పప్పు కూర, సొరకాయ కూర, చారు, పెరుగు అన్నీ కూడా బాగున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు.

# ముద్దం నరసిం హయాదవ్ ఆధ్వర్యంలో గణేష్ నిమర్జనం



-తీన్మార్ డ్యాన్స్ తో అదరగొట్టిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ...

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 02 తెలంగాణ పత్రిక :





ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఇంట్లో ఆవరణ నుంచి గణపతి విగ్రహాన్ని నిమర్జనం సోమవారం రాత్రి కుటుంబ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఆర్.కె.యూత్ అసోసియేషన్ సభ్యులతో మహారాష్ట్ర డ్రమ్ములు,పెద్ద తాళాలు,కళాకారులు ప్రదర్శనతో సన్నాయి మేళ, కేరళ డప్పు వాయిద్యాలు,కలర్ ఫుల్ లైటింగ్ తో చూపర్లను ఆకట్టుకునేటట్టుగా ఎంతో అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో హస్మత్ పేటలోని బోయిన్ చెరువులో ఘనంగా నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తో కలిసి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్తీన్మార్ డ్యాన్స్ తో అదరగొట్టారు.

# పరిపాలనను గాలికొదిలేసి కెసిఆర్ పై నిందలా...?

-బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్.

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 02:



రైతుల బాధలు పట్టించుకోకుండా, పరిపాలనను గాలికొదిలేసిన కాంగ్రెస్ సర్కార్ కొట్లాడి తెలంగాణను సాధించి,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ సీఎం కెసిఆర్ పై అసెంబ్లీ సాక్షిగా అబండాలు వేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ మండిపడ్డారు. జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్ తో కలిసి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రమణ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ చీఫ్ కెసిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్పూరితంగా, నీరధారమైన ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీ ఘోష్ కమిషన్ పేరుతో, సిబిఐ ఎంక్వయిరి అంటూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని బట్ట కాల్చి మీద వేసే కుట్రలు చేస్తోందని ఆయన మండిపడ్డారు. తుమ్మిడీ హెట్టి వద్ద ఒక తట్టెడు మట్టెత్తి పోయని కాంగ్రెస్ సర్కార్, సీఎం రేవంత్ రెడ్డి ఇంతవరకు ఒక్క ప్రాజెక్టును సందర్శించింది లేదని ఆయన మండిపడ్డారు. యూరియా కోసం రైతులు ప్రతి రోజు ఇబ్బందులు పడుతుంటే అవేవి పట్టనట్లు మంత్రులు, ముఖ్యమంత్రి వ్యవహరించడం దారుణమని ఆయన అన్నారు. జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్ మాట్లాడుతూ రోజుకు 18 గంటల పాటు అహెూ రాత్రులు ప్రజల కోసం కష్టపడి పనిచేసే మాజీ మంత్రి హరీష్ రావుపై కుట్రపూరీతంగా కాంగ్రెస్ సర్కార్ అసెంబ్లీలో అబద్దాలు చెపుతోందని ఆయన మండిపడ్డారు.ఒక ముఖ్యమంత్రి, 5 గురు మంత్రులు అడిగిన ప్రశ్నలకు హరీష్ రావు ఒక్కడే సమాధానం అందించి, ముగ్గురు మంత్రులకు ముచ్చెమటలు పట్టించడంతో ప్రభుత్వం ఆయనపై కుట్రపూరీతంగా సిబిఐ ఎంక్వాయిరీ అంటూ బురదజల్లే ప్రయత్నమే తప్ప ఘోష్ కమిషన్ రిపోర్ట్ లో ఏమి లేదనే తెలిపోయిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతుందని ఎమ్మెల్యే సునీతారెడ్డిపై అర్ధరహిత విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు,నాయకులు వాకిటి బిక్షపతి రెడ్డి, జిన్నారం మహిపాల్ రెడ్డి,కొండల్, గొల్ల శ్రీశైలం యాదవ్, అశోక్ రెడ్డి, జగజీవన్ రెడ్డి,రంగీల ఆంజనేయులు,కుంట లక్ష్మణ్, గంగిరెడ్డి నర్సింహా రెడ్డి,నగేష్,పంబళ్ల విఠల్, తదితరులు పాల్గొన్నారు.

# పాంబండ భూముల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 02:



అక్రమంగా భూములు గుంజుకొని దళితులపై దాడులకు పాల్పడుతున్న పాంబండ దళితుల భూములపై సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తామని దళిత హక్కుల పోరాట హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షులు కే. ఏసురత్నం అన్నారు.జిల్లా అధ్యక్షులు నందం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, పాంబండ దళితులతో కలిసి మంగళవారం తహసీల్దార్ కమలాద్రికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఏసురత్నం మాట్లాడుతూ గత 30 సంవత్సరాలనుండి పాంబండ గ్రామంలో దొడ్లే సర్వే నెంబర్ 128 లో ఖరీదు కు కొనుగోలు చేసిన కొన్ని దళిత కుటుంబాలు పూరి గుడిసెలు వేసుకుని నివాసం ఉంటుండగా, ఇటీవలే ప్రభుత్వం నుండి ఎర్రుల జానకీకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆమెను ఇంటి నిర్మాణం చేపట్టకుండా ఇతర కులాలకు చెందిన వ్యక్తులు అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.బత్తుల వీరయ్య దగ్గర దళితుడైన ఎర్ర రాజయ్య భూమిని కొనుగోలు చేయగా ఆయన మరణించిన తర్వాత ఆయన కొడుకులు ఎర్ర కుమార్,భాస్కర్, ప్రవీణ్, రఘుపతి అదే భూమిలో గత పది సంవత్సరాల క్రితం చర్చి నిర్మాణం చేపట్టడం జరిగినదని ఆయన తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన కొందరు అక్రమంగా భూమిలోకి ప్రవేశించి, చర్చి తలుపులు, ఎర్రుల జానకీ ప్రస్తుత ఇంటి కిటికీలను గొడ్డళ్ళతో నరికేసి దళితులపై దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడుల విషయాన్ని పోలీసులకు, రెవిన్యూ అధికారులకు పిర్యాదు చేసిన ఇంతవరకు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ఆయన మండిపడ్డారు. పాంబండలో దళితులపై దాడులు, అక్రమంగా భూమిని గుంజుకుంటున్న విషయాన్ని మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పాంబండ దళితులు ఎర్రుల మైసయ్య, భాస్కర్, ఎర్రుల జానకీ, ఎర్ర నాగమ్మ, ఎర్ర కుమార్, భాస్కర్, ప్రవీణ్, రఘుపతి, మంగలి ఆంజనేయులు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com